Registered No. 1118 | విదిపత్రిక రుజా.

ఆంధ్రపత్రిక

Founder K. NAGESWARA RAO | ANDHRA PATRIKA | Editor S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 23-7-41 బుధవారము MADRAS, WEDNESDAY JULY 23, 1941 ★ No. 113

315117
315116

కావలెను

విశాఖపట్నం మునిసిపాలిటీ

విశాఖపట్నం హెడ్ వాటర్ వర్క్సు పంపింగుస్టేషనులో రూ. 40-4/2-60 ల స్కేలుపై, ఒక ఆయిల్ యింజను డ్రైవరుగా పనిచేయుటకు దరఖాస్తులు కావలెను. ఉద్యోగము ఖాయమైనది. 21-9-32 వ తేదీ జి. ఒ. నెం. 3750 లో తెల్పిన యోగ్యతలు గల్గియుండవలెను. ఫిట్టరుపెడ్సు పనిచేయుటలో అనుభవముండి లాగ్ బుక్సు మొదలగు వాటిని ఇంగ్లీషులో నిర్వహింపగలవారికి ప్రాముఖ్య మివ్వబడును. దరఖాస్తులను నిర్ణీత ఫారములపై పంపవలెను. రు 3/- లు చెల్లించినచో ఫారములు సప్లయిచేయబడును. దరఖాస్తులు 15-8-41 తేదీకి ముందుగా కమీషనరునకు చేరునట్లు పంపుకొనవలెను.

కమీషనర్,
విశాఖపట్నం మునిసిపాలిటీ.

వసంతకుసుమాకరము
రసాయనము ప్రమేహరోగములకుమంచిది
తు 1 కి రూ 30.
ఆర్యరసాయనశాల, ముక్త్యాల

ధనమును దాచియుంచినయెడల లాభములేదు. డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్లు కొనినయెడల ప్రతిదినము మీకు కొంత లాభము రాగలదు. రూ 10 లు పెట్టి ఒక డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్టు కొనినయెడల అది పదేండ్లలోపల రూ 8/9 లు ఆర్జించును. స్థిరాస్తివిలువ తగ్గిపోవచ్చును. సేవింగ్సు సర్టిఫికెట్లవిలువ తగ్గదు. నగదు, నాణ్యములు పోవచ్చును. కొనినవారి పేరుమీద రిజిష్టరు చేయబడినందున డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్లు యెప్పటికిని పోవు. ధాన్యము, తినుబండారములు చెడిపోవచ్చును. సేవింగ్సు సర్టిఫికెట్ల పూర్తివిలువ నగదుపూర్వకముగా యెప్పుడైనను తిరిగి ఇచ్చివేయబడును. 10, 50, 100, 500 మరియు 1000 రూపాయలు మొత్తములుగా యివి అమ్మబడును.

వాయిదాలమీద సర్టిఫికెట్లు కొనుపద్ధతి

మీరు చేయవలసినది ఏమనిన, పోస్టాఫీసుకు పోయి డిఫెన్సు సేవింగ్సు కార్డు అడుగుడు. అది ఉచితముగా ఈయబడును. తరువాత మీ యిష్టము వచ్చినప్పుడు, యిష్టముపచ్చినట్లు, మీరు కొనగలిగినన్ని 4 అణాలవిగాని, 8 అణాలవిగాని లేక 1 రూపాయవిగాని డిఫెన్సు సేవింగ్సుస్టాంపులను కొనుడు. మీ కార్డుమీద 10 రూపాయల విలువగల స్టాంపులు అంటించబడినప్పుడు, దానిని సేవింగ్సు బ్యాంకు వ్యాపారముచేయు ఏ పోస్టాఫీసులోనయినను దాఖలుచేసినయెడల మీకు రూ 10 ల డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్టు ఈయబడును. ఈ సర్టిఫికెట్టు మీకు ధనమును సంపాదించిపెట్టును. పదేండ్లలో దీనివిలువ రూ 13/9 లు అగును. దీనికి ఇన్కంటాక్సు లేదు. ఎప్పుడైనను సరే మీరు మీధనమును వాపసు కోరినయెడల, ఆమొత్తము అప్పటి కియవలసినవడ్డీతో సహా ఇచ్చివేయబడును.



ఆలసించిన ఆశాభంగము! అమూల్య అవకాశము!

ఉచితము గొప్ప వైద్య సలహా!

సాధన ఔషధాలయం డక్కా-బెంగాల్

అధ్యక్షు డా॥ జోగీశచంద్రఘోషు; M. A., F. C. S., (లండను). M. C. S., (అమెరికా) ఆయుర్వేదశాస్త్రి. పూర్వము భగల్పూరు కాలేజీ రసాయనశాస్త్రవేత్త. మా అలహాబాదు బ్రాంచియందలి డాక్టరు "కవిరాజ" వ్రజ కిషోర్ చక్రవర్తి, వైద్యశిరోమణి, బి.యె. యం.యస్., Rgd No. 2545 గారు సికిందరాబాదులో ఉన్న మాయొక్క సబ్ ఏజంటు, B.సుబ్బారావుగారు, 3048, కింగ్సువే, గారి ఆఫీసువద్ద 27-7-41 తేదినుండి 10-8-41 తేదీవరకు ప్రతిదినము 8 A.M. to 11 A.M. మరియు 4 P.M to 6 P.M. వరకు, ఉచితముగా రోగులను పరిశీలించి వైద్యసలహా యిచ్చెదరు. కాబట్టి యిట్టి అమూల్యావకాశమును వృథాబుచ్చుకొనరని విశ్వసించుచున్నాము.

Madras branch:— 17-A, Broadway, Madras
ఇట్లు - ఆంధ్ర, వైజాగు జిల్లాలకు సోల్ ఏజెంట్లు:—
శ్రీనివాస మెడికల్ అండ్ ఫార్మసీ మార్టు, రేపల్లె, గుంటూరుజిల్లా.

నెలకు రు 5 లు మొదలు రు 500 ల వరకూ సంపాదించుకొనుడు.



మీరు అసలైన అమెరికను కొత్త బంగారపు ఏజన్సీ తీసుకొని నెలకు రు 500 లు సంపాదించ గలుగుతారు. ఈ బంగారం ఒరపురాతిమీద గీస్తే అసలు బంగారపు రంగుగల గీతే పడుతుంది. అసలు బంగారం లాగు సాగగొట్టి కరిగించవచ్చును. దీనితో చేసిన అన్ని ఆభరణాలూ స్టాకులో వున్నవి. మీరు మీ పట్టణపు ఏజన్సీకోసము నేడే ఒకజాబువ్రాయండి. తయారుగావున్న ఆభరణాల బృహత్ సూచీ, ఆరుతులాల అమెరికన్ బంగారమూ, ఒక ఫాన్సీ గాజులజతా, ఒక బొంబాయి ఫామెను ఉంగరమూ, కొత్త డిజయిను ఒక తమ్మంట్ల జతా, ఒకఫామను సుండీల జతా, సాంపిల్ రూపంగా పంపబడుతాయి. వీటి అసలు ఖరీదు రు 20 లు. ఏజంట్లకు రు 5 లకే పంపబడుతవి సాంపిలుగా. జాబులు ఇంగ్లీషులో వ్రాయాలి.—(2-70)

AMERICAN TRADING CO., (A. 2. P.) JULLUNDUR CITY.

ఏజంట్లు కావలెను

మా బొమ్మల క్యాలెండర్లకు ఆర్డర్లు సంపాదించుటకు ఏజంట్లు కావలెను. ఆధునికమైన పోజులలో సుబ్బులక్ష్మి, అశ్వద్ధమ్మ, సర్దార్ అక్తార్, శాంతా హుబ్లీకర్, పద్మిని దేవి, నసీమ్, దేవికారాణి, శాంతా ఆప్టే మొదలగు సుప్రసిద్ధ సినీమా తారల యొక్కయు నాయకుల యొక్కయు బొమ్మలుగలవు. పౌరాణిక, చారిత్రాత్మకమైన డిజైన్లు గలవు. పెట్టుబడి, నష్టము లేక నెలకు రు. 100 లు సంపాదించుడు. మా ఉచిత శాంపిల్సు పెట్టునకు మరతులకు వ్రాయుడు.

THE FINE CALENDER MFG. CO.,
(Sec. 58) Post Box 11202, Calcutta.

ఉచితసలహా:-

పండిత ఇ. ఎస్. గోపన్

నాడీపరీక్ష నిపుణులు. ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్స చేయుదురు.

విశాఖపట్టణములో 4 రోజులు
జూలై 25 తేది మొదలు 28 తేదివరకు, టర్నర్స్ సత్రములో

కాకినాడలో 3 రోజులు
జూలై 29 తేదీ మొదలు 31 తేదీవరకు, మునిసిపల్ రాంధారిబంగాళాయందు

పండిత. ఇ. శ్రీనివాసాచారి, మానేజింగ్ డైరెక్టరు వైద్యులు

గోపన్ కాయసిద్ధి మకరధ్వజము, బలము, ధాతుపుష్టి, సజీవత్వమునకు వుపయోగించుడు.

టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్.,
ఎగ్మూరు, మద్రాసు.

సిప్రా

వెజిటబుల్ టాయిలెట్ సబ్బు

అందరికి మనోహ్లాదకరముగ నుండును. చలువచేయును. సురుగు, సువాసన, ఆనందకరముగా నుండును. సుకుమారమైనశరీరములకును హానిచేయదు

మద్రాసు యేజంట్లు:—
BENGAL CHEMICAL,
Calcutta :: Bombay.
ఎన్. దేశాయి గౌండర్
అండ్ కంపెనీ, 41, బందరు వీధి.

నమ్మకము,

వ్యాపారనిర్మాణమునకు గొప్ప సాధనము

ది బాంబే లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

న్యాయమైన లావాదేవీలు
క్లెయిముల శీఘ్రపరిష్కారము
సులభమైన షరతులు
బహుకాల అనుభవము
మంచి పెట్టుబడులు

మూలనుగా ప్రజలలో నమ్మకము కల్గించినది.

ఇన్‌స్యూరుచేసుకొనుటకు లేక ప్రాతినిధ్యముగాని పనిచేయుటకు, మాతో సంప్రదించిన లాభకరముగా నుండును:

KOCHIKAR BROTHERS, LTD.,
కోచ్‌కార్ బ్రదర్సు, లిమిటెడ్,

భారతసంస్థానములతో పాటు ఇండియాకు చీఫ్ ఏజంట్లు:

మద్రాసు	మైసూరు	కాలికట్
ఉడిపి	తిరువేంద్రం	బెంగుళూరు సిటీ
	బొంబాయి 4	



ఫోల్డింగు & బాక్సు కెమెరా

శక్తివంతమైన లెన్సు నేర్చుకొనువారు సైతం ఒక్క సెకండులో అందమైన ఫోటోలను తీయగలరు. నిరుద్యోగులు దినమునకు రూ. 5/- సంపాదించగలరు. ఫిలిం స్లయిడ్లు, కెమికల్ కార్డులు, ప్రింటింగు ఫ్రేము, ఇంకా అవసరమగు అన్ని వస్తువులు, వాడువిధములు ఉచితము. నెల బాక్సు కెమెరా నెం. 2 రు. 1/12. నెం. 1 రు. 2/4. ఫోల్డింగు రు. 3/4. పోస్టేజి అ 10
CALCUTTA CLOCK Co., (S. CEH 3966)
P. B. No. 12203 Calcutta.

మలయచందనం

గనేరియా కుఠారం
పథ్యము, పిచికారీ పనిలేదు.
డోస్ 2-4-6 అనుపానం చందనతైలం
బొన్సు 3-0-0, ఖర్చులతో 6-0-0
గంధర్వఫార్మసీ—రాజమండ్రి

ఘనసార చందిని

శరీరోగమునకు వజ్రాయుధము. ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అంటు శరీరోగములను స్త్రీల కుసుమవ్యాధులను ఖండించును. సీసా 1-కి రు. 1-4-0 పోస్టేజి. ప్రత్యేకం. అనుపానమునకు చందిని అత్తరుసీసా రు 0-8-0

పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం పెద్దేపి, నెల్లూరుజిల్లా.
నెం. (3)

WANTED

Wanted 30 Paid Agents on Rs. 30-2½-50. Investment .Rs. 50 in Shares. Mr. P. R. Madhava Rao, No. 1, Solaiappa Naick St., Puraswakkam, Vepery, Madras, is appointed as our Branch Manager for Madanapalli, Kalahasti and Chittoor Taluk. Apply to The Indian Investment Trust Limited, Ottapalam.

అమ్మకము

ఆయిల్ స్టోరేజి టాంకులనుండి విడదీయబడిన మైల్డు స్టీల్ ప్లేట్లు 3/8", ¼", 3/16", ⅛" మందముగల 15' + 4' సైజున్ను అంతకు లోపున్నూ 'L' మరియు 'T' యినుప ట్రసెస్సు, ట్రసెస్ ప్లేట్లు, బోల్టులు, నట్లు మొదలైనవి అమ్మకమునకు సిద్ధముగా నున్నవి. ప్రత్యేకముగా ఆయిల్ టాంకులు తిరిగి నిర్మించుటకు నుపయోగపడును. త్వరగా వ్రాసికొనుడు.

యస్. సి. హెచ్. మల్లపరాజు,

ప్రకటన

కరుణానిధి అండు కంపెని
88, సైడన్ హోమ్సు రోడు, చూలై పేపరిపోస్టు, మద్రాసు.

ఎస్. ఏ. దొరస్వామిపిళ్ల అనువారు మా కంపెని ఉద్యోగములో లేరనియు, ఎవరైనను వారితో మాకంపెనీ తరపున లావాదేవీలు జరినయెడల అవి తమ స్వంతబాధ్యతపై జరిపిన వారగుదురనియు వారికి పైచెప్పిన కంపెనివారు జవాబుదారులుకారనియు యిందు మూలముగా తెలియపరచడమైనది.

జి. సుందరం మొదలియార్,
మానేజింగు ఏజంటు.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

(స్థాపితము : 1907)

చందావేసిన మూలధనము రు. 47,92,800
చెల్లించిన మూలధనము రు. 12,79,280
రిజర్వు యితర ఫండ్సు రు. 18,94,418

విదేశముల మారకముతో సహా అన్ని నిధములయిన బ్యాంకింగు వ్యాపారము చేయబడును.

షరతులు బ్యాంకి తాలూకు యే ఆఫీసు నుండి యైనను తెలిసికొనుడు.

శ్రీ సోమనాథ రేఖాశాస్త్రము.

పు 84-నెల ఖర్చులతో రూపాయి పంపుమీరు పుట్టినతేది లేక ఇష్టమగు 9 అక్షరములు వ్రాసి పంపినచో ఉచితముగ 3 ప్రశ్నలకుసమాధానము లేక 1 సం॥కు ఫలితములు వ్రాసి పంపుదుము.

వి. సోమనాథశర్మ, ఇనీస్పేట, రాజమండ్రి.

ఎన్నికగన్న 8-వ వారము

శ్రీదుర్గాకళామందిరము

బెజవాడ.

18-7-41 శుక్రవారం మొదలు

శ్రీ రాజరాజేశ్వరీ వారి క్రొత్త మొదటి తెలుగు టాకీ

తల్లి ప్రేమ

మిస్ పి. కన్నాంబ, సి. యస్. ఆర్. ఆంజనేయులు, ఎ. హేమలత, వగైరా.

బ్రిటిషు మూవీటోను వారి తెలుగు వార్తాఫిల్ము చూపబడును.

ఉల్లాసముగల పిల్లలు కుటుంబమున కానందము.
లివర్ & స్లీను వ్యాధి నుండి లివరైట్సుతో కాపాడుడు.
లివరైట్సుకంపెనీ
తణుకు పశ్చిమగోదావరి. బ్రిడ్జికేన్ మద్రాసు. తెప్పాకులం తిరుచునాపల్లి.

శ్రీమంధ్రవాల్మీకిరామాయణము
మందరము.
రచయిత
ఆంధ్రవాల్మీకి శ్రీ వావిలికొలను సుబ్బారావుగారు

బాల కాండ	క్యాలికోబైండు	6-8-0
అయోధ్యకాండ	,,	7-8-0
అరణ్యకాండ	,,	4-0-0
కిష్కింధకాండ	,,	3-8-0
సుందరకాండ	,,	4-0-0
యుద్ధ కాండ	,,	5-0-0
ఉత్తర కాండ	,,	4-0-0

వేంకట్రామ అండ్ కో.,
బుక్‌సెల్లర్సు & పబ్లిషర్సు కొత్తపేట-బెజవాడ.

కావలెను

లండను న్యూగోల్డు నాణ్యమైన ఆభరణము అమ్మగా సెలకు రు 85/-లనుండి రు 270/-ల వరకు సంపాదించుకొనుటకు చురుకుదనంకల వారు కావలెను. క్యాటలాగుఏజన్సీమరతులకు London C. Co., P.B 27 Amritsar.

ప్రదర్శనము

జనరల్ ఇండస్ట్రియల్ యెక్జిబిషన్, ఏలూరు.

జూలై 21 మొదలు సెప్టెంబరు 7 వరకు ఇపుడే మీ స్టాల్సు బుక్ చేసికొనుడు. వివరములకు ఆర్గనైజరు వీర వ్రాసి తెలిసికొనుడు.

రు 150 లు బహుమతి

సిద్ధవశీకరణయంత్రము:—ఎంతే పాషాణ హృదయులైనా ఈ యంత్రంశక్తివల్ల మీకు వశ్యులగుదురు. వెలరాగియంత్రం రు. 1-15-0 పండిది రు 2-12-0 బంగారపుది రు. 6-8-0.

లక్ష్మీయంత్రము:— దీనిని ధరించుటవల్ల వ్యవసాయంలో ఉన్నతి, వ్యాజ్యము, కుస్తీ, లాటరీ, పరీక్షలలో జయము, గ్రహశాంతి, నౌకరీలో అభివృద్ధి కలిగి సౌభాగ్యవంతుడౌతాడు. వెల రాగియంత్రం రు. 1-15-0 పండిది రు. 2-12-0 బంగారపుది రు. 6-8-0 లాభం కలుగకపోతే ఖరీదువాపసు. ఇది ఆస్థిమని రుజువుచేస్తే 150 రూపాయల ఇనాం.

Shri Satnarayan Jeotish Ashram,
(2-44) (A. P. D,) Jullundur City.

ఆంధ్ర బ్యాంకు, లిమిటెడ్.

ఫిక్సెడ్ డిపాజిట్లు

సం॥కు 3½%

వడ్డీ చొప్పున తీసుకొనబడును.

ఇతరవివరములు, హెడ్ ఆఫీసుకుగాని, బ్రాంచీలకుగాని వ్రాసి తెలుసుకొనగలరు.

శ్రేష్టమైన
కాఫీ, కాఫీపొడరు, టీ & నువ్వులనూనె.
వివరములకు వ్రాయుడు:—
పతి కాఫీవర్క్సు, గుంతకల్

న్యూస్ ఏజంటు కావలెను

గుంటూరుజిల్లాలోని పిడుగురాళ్ల మరియు పరిసర గ్రామములలో మా ఆంధ్రదిన, సచిత్రవార, భారతీ మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు న్యూస్ ఏజంటు కావలెను. రూ. 100/-ధరావతు చెల్లించగల్గి పత్రికావ్యాపారంలో అనుభవజ్ఞులగు వారే దరఖాస్తులు పంపగోరదగును.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

మా బరంపురం లేఖ

కీ॥ శే॥ రావికంటి రమణమూర్తి

బరంపురంలో కలరా

బరంపురం, జూలై 19.— గత 20 సంవత్సరములై న్యాయ వాది వృత్తిలో పేరు ప్రఖ్యాతులు గడించిన శ్రీ రావికంటి రమణమూర్తిపంతులుగారు నిన్నటి దినమురాత్రి అకాలమరణము నొందిరి. చనిపోయేసరికి సుమారు 50 సంవత్సరముల వయసు. గంజాంజిల్లాలో ప్రీవీకౌన్సిళ్లు నర్సకు వెళ్లి ఒకజమీందారుకేసు నిర్వహించి గెలుపొందినవారిలో వీరే ప్రథములు. వీరి అకాలమరణమునకు బార్ ఎసోసియేషన్ మెంబర్లు అంతా తమ అపారసంతాపమును వెలిబుచ్చుచూ నిన్నటిదినము ఒక తీర్మానము గావించిరి.

పై సందర్భములో పాట్నా రూల్సుప్రకారము పూర్తిగాకోర్టులు బూయకూడదు గాన కొలదికాలము కోర్టు వ్యవహారములు నిలుపబడెను.

బరంపురములో కలరా

ఇన్ఫ్లుయెంజా కలరా తగ్గిన సూచనలు కన్పించుటలేదు. తాలూకా పరిసరగ్రామములలో యిది ప్రారంభించి పట్టణములో కెగబాకినట్లు తెలియుచున్నది. ఇనాక్యులేషను జరుగుచున్నదిగాని యింకాత్వరగా యీపని సాగించవలసిన అవసరము గాన్పించుచున్నది.

వైశ్యయువజనసంఘం

శ్రీ వైశ్యయువజనసంఘం కార్యవర్గ సమావేశం యావత్సభ్య వార్షిక సమావేశము 18 వ తేది జరిగినది. న్యాయవాది శ్రీపతి రఘునాథంగారు అధ్యక్షతవహించిరి. నూతన కార్యవర్గపు ఎన్నికలు జరిగినవి. వైశ్య విద్యార్థులకు విద్యార్థివేతనముల నిచ్చుటకు తీర్మానింపబడెను. సంఘానికి ఆర్థికంగ ఎంతో సహాయపడుచున్న శ్రీ కొంచాడ లక్ష్మీనారాయణ సుబుద్ధిగారికి వందనము లర్పింపబడెను. (స్వ. వి.)

మైలవరము ఫిర్కాలో కృష్ణాజిల్లా మహిళాసంఘము వారి ప్రచారము

మైలవరం, జూలై 21:— కృష్ణాజిల్లా మహిళాసంఘ కార్యదర్శిని నూనెకొండ సూర్యావతమ్మగారు, కార్యనిర్వాహకవర్గ సభ్యురాలగు నాగళ్ల రాజేశ్వరమ్మగార్లు యీ ఫిర్కాలో పర్యటన మొనర్చి 19 వ తేదిన మైలవరంలోను, 20 తేది కుంటముక్కలలోను ఆ రాత్రి చెముటూరు నందును మహిళా సంఘ సభలు జరిపి సంఘముల నేర్పరచిరి. సభలకు 300 మహిళలకు పైగా హాజరైరి. అందు స్త్రీస్వాతంత్ర్యమును గూర్చియు, స్త్రీల హక్కులను గూర్చియు ఉపన్యసించిరి. (బ. వి.)

మీ దేహము తిరిగి బలపరచుకొనుడు

ఖనిజ లవణములు విటమిన్లు చేర్చబడిన ఈ ఔషధమును వాడుడు

మీరు చిక్కిపోయి బలహీనముగానుండి కృశించిపోయిన, యెక్కువ పనివల్లను ఆందోళనచేతను బాధపడుచున్నారని అర్థము. సత్తువను పొందుటకు మీకు ప్రతిదినము ముఖ్యమైన ఖనిజ లవణములు విటమిన్లు అత్యావశ్యకము.

వైకల్పులో మీ కవసరమగు యీ అమూల్యమైన ఖనిజములు గలవు. ప్రతిదినము అవి మీ శరీరమునకు 9 ముఖ్యమగు ఖనిజములు, పుష్కలమగు "బి" విటమిన్లు చేకూర్చును.

వైకల్పు ఓర్లలయందు సైతమూ అమోఘమైన అమూల్యమైన ఆహారముగలదు. ఒక్కవారం వాడిన 7½ పౌ॥ల ఓట్ల ఆహారములో నుండునంత కాల్షియం, 28 పౌ॥ వెన్నయందుండునంత భాస్వరం, 126 పౌ॥ల టొమాటోలలో నుండునంత లోహము, 486 పౌ॥ల, స్పినాక్ నందుండు నన్ని "బి" విటమిన్లు మీకు చేకూర్చును.

ఈ ఖనిజములు, విటమిన్లు అన్నియూ మీ దేహమునందు చొచ్చుకొని క్రమముగా దానిని బలపర్చును. నరములు నిశ్చలముగా నుండును. అలసట బలముగా మారును. నీరసము గుడ్డ జారినట్లు జారిపోవును. మీరు తిరిగి ఆరోగ్యమునకు, బలమునకు మార్గము కనుగొందురు. నేడే మీ వర్తకునివద్దనుండి వైకల్పు మార్కు ఓర్లను తెచ్చుకొనుడు, లేదా దగువ అడ్రెసుకు ఒక కార్డు వ్రాసి "ముఖ్యమైన ఖనిజ లవణములు విటమిన్లు" అను పుస్తకమును ఉచితముగా తెప్పించుకొనుడు. ముల్లర్ అండ్ ఫిప్సు (ఇండియా) లిమిటెడ్, Dept. 5874, L., 15 నుంకు రామచెట్టివీధి, మద్రాసు. (Vikelp)

తెలుగును మించిన మధురమగు భాష మరొకటిలేదు

ఏలూరుసభలో శ్రీ కాశీ కృష్ణాచార్యులుగారి ప్రసంగము

శతకములలోని వాఙ్మయము - సారస్వత ప్రపంచమునకు శ్రీ దేశోద్ధారకు డొనర్చిననేవ ప్రశంసింపబడుట

ఆంధ్రసారస్వత పరిషత్సభ కడపటిదిన కార్యక్రమ వివరాలు

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, జూలయి 22:— ఏలూరులో కడచిన నాలుగు దినముల నుండి కౌన్సిలాలిటను క్లబ్బునందు జరుగుచున్న 24 వ ఆంధ్రసారస్వతపరిషత్తుకార్యక్రమము నేటితో ముగిసెను.

ఉమ్రా అలీషాగారి ప్రసంగము

నిన్నటిదినం జరిగిన సభలో శ్రీ ఉమ్రాలీషాకవిగా రుపన్యశిస్తు రాజకీయనగారా మోతలు మ్రోగే ఈరోజులలో ఈసారస్వత గోష్ఠివైపు దృష్టికలవారున్నారని తెలిసికోవడానికి చాలా సంతసమైనదన్నారు.

అనువాదములు అవసరము

కవిగారిట్లు చెప్పిరి:— తెలుగులో తగినంత వాఙ్మయంలేదు. తెలుగులో స్వతంత్ర కావ్యాలు బహుకొలది ఎవరువ్రాసినా ప్రాచీనులలోగాని, ఆధునికులలోగాని యితర భాషాకవుల కవిత్వాను వాదమే హెచ్చుగా కన్పడుతోంది. ప్రాచీనులందరు, ఆ భారతభాగవత రామాయణాదులనో, లేక కాళిదాసు మొదలగు మహాకవులు వ్రాసిన గ్రంథాలనో అనువదించుటం తప్ప స్వతంత్రంగా రచించిన గ్రంథాలు బహుస్వల్పం. యికఆధునికుల్లో ఎంతోమంది ఆంగ్ల, హిందీ, బంగాలి, గ్రంథాల కనువాదాలు, లేకపోతే మరల తామొక రామాయణం, భారతం మొదలైనవి వ్రాయడం చేస్తున్నారు గాని స్వతంత్ర గ్రంథరచనం చేయడం లేదు. కవిత్వంకూడా ఆధునిక కాలంలో పొట్టకూటి కవిత్వమో, తిట్టు కవిత్వమో అనుచున్నదిగాని, సరియగు కవిత్వం రావడలేదు. కవిత్వానికి రాజాదరణ లేదు, ప్రజాదరణాలేదు. దీనికితోడు ప్రాచీన పద్ధతుల నవలంబించేవారికి నవీనులపై క్రోధ మాత్సర్యములు మరింత కృంగదీయుచున్నవి ఏ పండితుడైనా, ఉదాహరణ కావలసినప్పుడు ప్రాచీన గ్రంథములనుండి పేర్కొనునే గాని నవీనగ్రంథములనుండి పేర్కొననే పేర్కొనడు. "ఈ సంకుచిత స్వభావం పోవలెను కవులకాదారము కలుగవలెను. అపుడు గాని సారస్వత మభివృద్ధి కెందజాలదు.

ఆంధ్ర మహాభారతము— అవతరణకాలము

శ్రీ మారేమండ రామారావుగారి ఉపన్యాసము

అనంతరము శ్రీ మారేమండ రామారావుగారు మహాభారతపు అవతరణ కాలమును గురించి, యుపన్యసించుచూ, ఆంధ్ర మహాభారత మొక విలక్షణకావ్యమనిరి. ఈ యుద్గ్రంథము ముప్పురు కవులచే, నాల్గు శతాబ్దుల కాలములో పూర్తిచేయు బడినదని ప్రతీతి, గాని, తమ యభిప్రాయాను సారము అంతకు తక్కువ కాలములోనే పూర్తియై యుండవచ్చుననిరి.

నన్నయ్య ప్రారంభించి, 2½ పర్వములు మాత్రమే పూర్తిచేసి, ముగించుటకు కారణము బహుధా తుల భావింపబడుచున్నది అసలు నన్నయభట్టు కాలమేదియో నిర్ణయముకాలేదు. ఇపుడు దొరకిన శాసనాలను, ఆధారాలనుబట్టి నన్నయ్య ఆంధ్రీకరణము క్రీ. శ. 1025-40 లో జరిగియుండాలి. రెండున్నర పర్వములుమాత్రమే ఆంధ్రీకరించి మానివేయుటకు కారణము పరిశోధింపగా రాజకీయమైనట్లు గన్పట్టుచున్నది. కృతిభర్తయైన రాజరాజనరేంద్ర నృపతి, భారతాంధ్రీకరణ ప్రారంభానంతరము రాజ్యచ్యుతుడైనట్లును, కొంతకాలమా రాజు ప్రవాసక్లేశము లనుభవించి, తిరిగి రాజ్యప్రాప్తి పొందునప్పటికి, నన్నయభట్టు పరమపదించుటచే, దలపెట్టిన కార్యము ముగింప లేకపోయి నట్లునూ తేలుచున్నది.

తిక్కన కాలము

తరువాత ప్రశ్న తిక్కన రచనా కాలమెపుడు అనునది. సుమారు 200 శాసనములు పరిశీలించిన తేలునది, మనుమసిద్ధినృపాలుని కొలువున పండితుడుగా యుండిన తిక్కన సోమయాజి తన భారతాంధ్రీకరణము 13 వ శతాబ్దము ఉత్తరార్థము 1260-70 ల మధ్య గానింపనట్లు తేలుచున్నది.

భారత కవిత్రయములో మూడవ వాడైన ఎఱ్ఱాప్రెగ్గడ పోలయవేమారెడ్డి కాలమందు, ముందుగా, హరివంశము, రామాయణము, అహోబలమహాత్మ్యములను కావ్యములరచించి, అనంతరము, ఆసంపూర్ణముగాబడియున్న ఆంధ్రమహాభారతమునుపూర్తి యొనర్చినాడనియూ చెప్పిరి.

అంతటితో 8 వ దిన కార్యక్రమము ముగింపబడెను.

రాత్రి శ్రీ గ్రేటిండియన్ థియేటరువారిచే "సంసార నటన"యను నాటక ప్రదర్శన మొసంగబడెను.

నాల్గవదినచర్య

ఏలూరు, జూలయి 22:— నేటిదినం కార్యక్రమం ఉదయంకిళ్ళగంటలకు శ్రీ జనమంచి శేషాద్రి శర్మగారి అధ్యక్షతను ప్రారంభమయ్యెను.

శతకకవులు

అనకాపల్లి మునిసిపలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జనమంచి శీతారామశాస్త్రిగారు ఆంధ్ర శతకకవుల నుగురించి ఉపన్యసించిరి. శతకములలోని వాఙ్మయము అన్నివిధముల ఉత్కృష్టమైనదనిరి. ఇట్టి గొప్ప వాఙ్మయమును సేకరించి ఆంధ్ర శతకములను గ్రంథరూపమున ప్రకటించి అసమానమగు ఆంధ్ర సారస్వత సేవ చేసిన కీ॥ శే॥ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారికి ఉపన్యాసకులు కృతజ్ఞత తెలిపిరి. (వీరి ఉపన్యాసము మరొకచోట పూర్తిగ ప్రకటింపబడును)

పిమ్మట 'సాహిత్యము - మానసిక వికాసము'ను గురించి శ్రీ జమ్ములమడక మాధవ రామశర్మగారుపన్యసించిరి.

ఇంతటితో ఉదయపు కార్యక్రమము ముగిసెను.

మధ్యాహ్నము 3 గంటలకు పరిషత్సభ శ్రీ కాశీ కృష్ణాచార్యులుగారి అధ్యక్షతన సమావేశమయ్యెను.

అధ్యక్షుని అంత్యోపన్యాసము

అధ్యక్షులు సమావేశమును ముగించుచు ఇట్లు చెప్పిరి.

తెలుగుకన్న మధురమైనభాష లేదు

నేను అసలు కర్ణాటకుడను. మా పూర్వులు మైసూరునుండి ఆంధ్రదేశమునకు వచ్చియుండిరి. అంతకుపూర్వులు ఔత్తరాహులు. నేనో సంస్కృతమునే పఠించితిని గాని తెలుగున అంతకృషి జేయలేదు. నేను ప్రస్తుతము చేయు ప్రచారముగూడ సంస్కృతభాషా ప్రచారమే గాని ఆనేతు హిమాచలము అనేకపర్యాయములు సంచారము జేసిన పిమ్మట నా యనుభవమునలన, దేశభాషలలో, తెలుగును మించిన మధురమగుగల భాష మరొకటి లేదని గట్టిగా జెప్పగలను.

"జాజిన్ రాజులు మార్దవంబు మరి రో-జాపువ్వుటందంబు, జవ్వాజిన్ గ్రమ్మెడు కమ్మతావి, మధురం భాశర్కరా పూపికా భ్రాజన్మాధురి తేటతెల్గునకు సం-ప్రాప్తించునేగాని, రాదే జన్మానికి నిష్ఠురంబైన బ-ర్హిర్వాక్కి వాగ్వైఖరిన్.

అట్టి తెలుగు సారస్వతాభివృద్ధికొరకేర్పాటు చేయబడిన ఈ సభ కధ్యక్షతవహింపగల్గుట నా భాగ్యమని తలంచుచున్నాను.

ఆంధ్రశబ్దనిర్వచనము

ఇదివరకు సభలో నుపన్యసించినవారు, ఆంధ్రశబ్దార్థనిర్వచనంలో, తొట్టెల్లయీ పదమైతేయ బ్రాహ్మణుందు నిందాస్పదముగా వాడిరని చెప్పిరి. వారేగాక నా ఎరికలో, మరికొందరుగూడ, మనపూర్వులు "కిరాతహూణాంధ్ర పుళింద పుల్కశః" అను జాతులతో సమానులుగా పరిగణింపబడిరని విచారమన్నలసువారునూ గలరు. గాని పరిశీలించిన బ్రహ్మవైవర్తపురాణమం దొకచో "ఆకారరూపం మాంవిష్ణుం గృణుతే- ఇత్యాంధ్రిం" అని వివరింపబడినది. అనగా, ప్రళయమునందు సర్వలోకములు లయమైనతరి ఆభగవానుడు మరల ఈ ప్రదేశమందు పుట్టుటచే దీని కాంధ్రదేశమని పేరువచ్చెనని గలదు. అంతేకాని, ఐతరేయములోని 'ఆంధ్ర' పదమునకు, మన ఆంధ్రత్వమునకు శబ్దపాదాత్మ్యముకన్న వేరొండు లేదని భావించవచ్చును. గాని పరిశోధన పలన వచ్చు యిక్కట్టు లివియే. పరిశోధన ఐక్యతను చేకూర్చునని యొక యుపన్యాసకుడు నుడివెనుగాని, పరిశోధనవలన విషయము నిర్ణయము కాకపోవుట యటుంచి, అనేక భిన్నాభిప్రాయములు మనస్పర్థలు గూడ జనించుచున్నవి.

కాళిదాసు లెంతమంది!

పరిశోధన జేయుటలో, సుగమమైన విషయముగూడ యొకప్పుడు దుర్గమముగావచ్చును. ఒకసారి జర్మనీలో, కాళిదాస మహాకవు లిద్దరా, యొకరా యని, అచటి సంస్కృత పండితులు తర్కించుకొనుచూ, వాదోపవాదములు పెంచుకొని, తుదకొకసభగా వించిరి. ఆసభకొక ప్రఖ్యాత భారతీయుడు,- పండితుడు కానివాడు,-వెళ్లుట తటస్థించగా, నాపండితులీ భారతదేశీయుడు, స్వీయదేశీయుడైన కాళిదాసుల యుదంతముసమగ్రముగా నెరిగియుండకపోడని, ఈతడు తమ వాదనలనెల్ల తుదముట్టించి, నిర్ణయము దెల్పునని భావించి ఈతనినిగోరగా, నీమహానీయుడు, కాళిదాసు లెందరను విషయము భారతదేశమున అనేక సంవత్సరముల క్రింద నిరాక్షేపణగా నిర్ణయింపబడినదనియూ, "క్వాళిదాసత్రయము" అనుమాట సర్వజనాదరణీయత పొందెననియూ చెప్పెనట (కాళిదాసత్రయ మనగా, కాళిదాస కవికృత కావ్యత్రయమైన "రఘువంశం, కుమారసంభవం, మేఘసందేశం" అనునవిగాని, ఈ మహానీయుడనుకొనినట్లు కాళిదాసులు ముప్వురని గారు. దీనితో మరింతకలవరము వాదోపవాదములు హెచ్చినవని కథయొకటివున్నది.

శబ్దసాజాత్యమునుబట్టి జేయు పరిశోధన యందిట్టి ప్రమాదము లనేకముగల్గుచుండును.

లలితకళలు

లలితకళలవిషయములో ఎక్కువగ జెప్పజాలను. అవన్నియూ ముఖ్యముగా ప్రాపంచిక వ్యవహారమునకు జెందినవేగాని, ఎక్కువగా ఆముష్మికఫలహేతువులు గావేమో. యైననూ, పరమాత్మానుసంధానమే పరమావధియనుయు దేశముతో లలిత కళారాధాన జేయువారు వారట్లు జేయవలసినదే.

పదేండ్లవాడనైన నన్ను (10—7=79) ఈ మహాసభ కగ్రాసనాధిపతిగ ఆహ్వానించి నాపై మీకుగల ప్రేమాతిశయము గన్పరచినందుల కనేకవందనము లనిరి.

ముగింపు

తరువాత పరిషత్కార్యదర్శియగు సాహిత్యవిశారద, శ్రీ కోనం వేంకటరామశర్మగారు. అధ్యక్షునకు, పరిషత్తునకు, ఆహ్వానము లంగీకరించి, దయచేసి, యుపన్యాసములనొసంగియు, నాటకముల ప్రదర్శించియు, గానసభలగావించియూ, పరిషత్తు జయప్రదముగా కొనసాగుటకెల్ల విధముల సహాయమొనర్చిన పండితప్రకాండులకు, గానకళాకోవిదులకు, నటమహాశయులకు, పరిషత్తీ సంవత్సర మేలూరునం దేర్పాటుచేసి అన్ని భారములువహించిన ఆహ్వానసంఘమువారికి తమవందనముల దెల్పిరి.

ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీ కలగర నాగభూషణంచౌదరిగారు పరిషత్తు నీ సంవత్సరమిచట జరుపు నవకాశమొసంగిన పరిషత్కార్యనిర్వాహకులకు, మహాసభ ఏర్పాట్లలో అత్యధికసహకారమొనర్చి, శ్రమించి, జయప్రదముగా జరుగుటకు సహాయపడిన శ్రీయుతులు వల్లూరి సుబ్బారావు, వల్లూరి నరసింహారావు, దుగ్గిరాల రాజశేఖరరావు, తాళ్లూరి సుబ్బారావు, ఏలూరి జయరామస్వామి, వారణాసి పద్మనాభం, వల్లూరి జగన్నాథరావు, మున్నగువారికి వందనశతంబు లర్పించుటతో పరిషత్కార్యక్రమము సంపూర్తియైనది.

బిరుదము లివ్వబడుట

ఏలూరు, జూలై 22:— ఆంధ్ర సారస్వత పరిషత్కార్యనిర్వాహకవర్గ సమావేశ మొకటి నిన్నను శ్రీ కాశీ కృష్ణాచార్యులవారి అధ్యక్షతను సమావేశమయ్యెను. ఈదిగువవారికి ఈక్రింద బిరుదము లివ్వబడెను.

1. శ్రీ శ్రీ జయపురాధీశ్వరులైన విక్రమదేవవర్మగారికి "విద్యాసాగర" బిరుదమును, శ్రీ రాజా వెంకటాద్రి అప్పారావు బహుద్దర్ (ఉయ్యూరు జమీందారు)గారికి "సాహిత్యవల్లభ" బిరుదమునూ, బ్రహ్మశ్రీ మూల్పూరు సుబ్రహ్మణ్యశాస్త్రిగారికి "పౌరాణికరత్న" బిరుదమును, శ్రీ దాలిపర్తి పిచ్చిహరి పోదరులకు "నాగస్వర కోవిద" బిరుదము నూ యిచ్చుటకు తీర్మానింపబడెను.

సూతన కార్యవర్గము

ఈ క్రిందివారు రాబోవు సంవత్సరమునకు కార్యదర్శులుగా నియమింపబడిరి.

పరిషదధ్యక్షులు:— శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావు బహుద్దర్ జమీందారుగారు.

పరిషత్కార్యదర్శి సభాధ్యక్షులు:— విమర్శకాగ్రేసర నాగపూడి కుప్పస్వామయ్య, బి. ఏ గారు.

పరిషద్గౌర వాధ్యక్షులు:—మధ్వశ్రీ అవధాన శిరోమణి మహోపాధ్యాయ శ్రీ కాశీ కృష్ణాచార్యులుగారు.

పరిషత్కార్యదర్శి:—సాహిత్య విశారద విమర్శకశిరోమణి శ్రీ కోన వెంకటరాయశర్మగారు.



నెం. 3. బయటపూరి డిపో.

ఇండియా దేశమంతటనూ సక్రమముగా కిరసనాయిలు సప్లయిచేయుటకు బాధ్యత వహించడమంటే, ఎంతోకష్టసాధ్యమైన విషయము. సక్రమమైన సప్లయి విధానమును నిర్వహించుటలో ప్రధానబాధ్యత యీ బయటపూరి డిపోలదే అయియున్నది. ప్రతిడిపోయున్ను తన పరిసరప్రాంతములకు అవసరమైనంత కిరసనాయిలును ఎల్లప్పుడూ నిలువచేసుకొని యుండును.

అవసరమైన అన్ని ముఖ్యస్థానములయందును డిపోలను పెట్టియున్న కారణముచేతనే, బర్మాషెల్ వారు నేడు, యిండియా అంతటాకూడా ప్రజలకు అడిగినవెంటనే కిరసనాయిలును సక్రమముగా సప్లయి చేయగలుగుచున్నారు.

ఇండియాలోని ఆరు లక్షల గ్రామములకుగూడా అవిచ్ఛిన్నముగా కిరసనాయిలు సప్లయి అగుటకు కారణభూతములైన యీ డిపోలను స్థాపించుటకు బర్మాషెల్ వారు ఎంతో ధనమును వెచ్చించియున్నారు.



బర్మాషెల్ ఆయిల్ స్టోరేజ్ అండు డిస్ట్రిబ్యూటింగు కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్,
(ఇన్‌కార్పొరేటెడ్ ఇన్ ఇంగ్లండు.)
ఏజెంట్లు:
కలకత్తా, బొంబాయి, మదరాసు, కరాచి, న్యూఢిల్లి.

కొలినాస్ రక్షణకు వయోభేదములేదు

దంతవైద్యులు వేలకొలదిమంది కొలినాస్ Kolynos, పెద్దలకే కాకుండా పెరిగే పిల్లల దంతముల రక్షణకు గూడ సిఫార్సుచేయుచున్నారు. కొలినాస్ Kolynos దంతములను సునాయాసముగా, సున్నితముగా పరిశుభ్రపరచును. దంతముల క్షీణదశకు కారణమైన అపాయకరమగు క్రిముల బారినుండి రక్షించును.

మీ పిల్లల దంతములను, నోటిని సునాయాసముగా కొలినాస్ Kolynos తో పరిశుభ్రపరచుకొనుడు. ప్రతిదినము ఉదయమున రాత్రి రెండుసార్లు దంతములను పరిశుభ్రము చేసుకొనవలెనని పిల్లలకు నచ్చచెప్పుడు. కొలినాస్ వల్లని అనుకూలమైన రుచి పిల్లలకు ఎక్కువ ఇష్టము.

కొలినాస్ Kolynos లో జంతు క్రొవ్వు లేదు. మానవహస్తముతో స్పృశింపబడదు.

పోడిమికి పెద్ద ట్యూబు కొనుడు.

321



KOLYNOS
the economical
DENTAL CREAM

గౌ॥ యం. ఆర్. జయకరు రాజీనామా

ప్రభుత్వ ప్రకటన

సిమ్లా, జూలై 21:— జుడిషియలు కమిటీ సభ్యుడుగా నుండిన రైట్ ఆనరబిల్ యం. ఆర్. జయకరుగారు తమపదవికి రాజీనామానిచ్చినట్లు ప్రభుత్వ ప్రకటన దేలుపుచున్నది. (అ. ప్రె.)

కడప జిల్లా దేశీయ వైద్య సమావేశము

కడప, జూలయి 20:— ఆంధ్రఆయుర్వేదమండలి కడపజిల్లా శాఖవారు డా॥ యం. బి. సుబ్బరాయశర్మగారిట్లు ప్రకటిస్తున్నారు.

జైజవానులో జరిగిన ఆంధ్ర వైద్యమండలి సమ్మేళనమతియొక్క సమావేశమునందు జిల్లా వైద్యసంఘములను ప్రతిజిల్లాయందును యేర్పాటుచేయుటకు 1.8-41 తేని ఆఖరు తేదీగాను, ఆంధ్రవైద్య సమ్మేళన అధ్యక్షుని యెన్నికకు 15-9-41 తేదీ ఆఖరు తేదీగాను నిర్ణయింపబడియున్నది.

పై నిర్ణయము ననుసరించి ఆంధ్రవైద్య మండలి ప్రెసిడెంటుగారను భిషగ్రత్న డాక్టరు ఆచంట లక్ష్మీపతి బి. ఎ. యం. బి. అండ్ సి. యం. గారు కడపజిల్లాలో జిల్లావైద్య సమావేశమును 1-8-41 తేదీలో పల జనపుటకును సంఘసభ్యులయొక్క పట్టిని తయారుచేసి పంపుటకున్న నన్ను కార్యకర్తగ నియమించియున్నారు. వారి నిమ్మాసుసారము 28-7-1941 తేదీన జిల్లావైద్య సమావేశమును ప్రొద్దుటూరు పురమునందు జరుపనిశ్చయించితిని. కావున మన జిల్లాయందలి దేశీయవైద్యులందరు వ్యయప్రయాసలకు వెనుదీయక పైసమావేశమునందు సభ్యులుగచేరి కడపజిల్లా వైద్యసంఘస్థాపనకును తన్మూలమున ఆయుర్వేదాభివృద్ధికిని తోడ్పడుదురని ప్రార్థించుచున్నాను.

పై వైద్యసమావేశ సభ్యులందు సభ్యులుగ చేరని వారికి ఆంధ్రవైద్య మండలి యెన్నికలలో పాల్గొనుటకు యేమాత్రము అర్హతయుండదు.

సొగసై ఆరోగ్యమైన

వెంట్రుకలను పొందుటకు సులభసాధనము

1 తలదువ్వుకొనుటకు ముందు కొంచెము "వాస్‌లైన్" పూసేడు రాచుకొని, మీ వెంట్రుకలను సొగసుగా నుంచుకొనుడు.
2 "వాస్‌లైన్" వెంట్రుకలకు హాని కలిగించదు. తలపై తడిలేకుండ నెరిసిపోవు పదార్థములేవి ఇందులేవు.
ఇది రెండువిధములుగా తోడ్పడును. లేపటి ఉదయమునుండియే మీ వెంట్రుక లేవిధముగా అభివృద్ధిగాంచునో గమనింపుడు.
నేడే "వాస్‌లైన్" పూసేడుజాడీకొనుడు.

త్రాగి ఆనందింపుడు

టోష్ టీ

ఇండియాలో శ్రేష్ఠమైన టీ

ఎ. టోష్ అండ్ సన్సు,

కలకత్తా అండ్ రంగూన్.

హిందూదేశపు యువకులారా . . .



మీరు డబ్బు సంపాదించుచు, పని నేర్చుకొనండి

నేర్పరులైన పనివారలగుటకు

ఇదియే మీకు మంచితరుణము!

● గవర్నమెంటువారికి చాలమంది టెక్నీషియనులు కావలసియున్నారు. వారిలో మీరొకరుగా యుండవచ్చును. గవర్నమెంటు టెక్నికల్ ట్రెయినింగు స్కీమును బట్టి ఒక సంవత్సరము మించకుండా మీకు తీవ్రమైన ట్రెయినింగు ఇచ్చెదరు. ఈ ట్రెయినింగు ఇచ్చుకాలములో మీకు నెలకు 20 రూ॥నుండి 25 రూ॥లు వరకు ఇచ్చెదరు. ఈ ట్రెయినింగు అయిన పిమ్మట ఒక వర్తకపరీక్ష నివ్వవలెను. ఆ పరీక్షలో మీరు ప్యాసయినపిమ్మట టెక్నికల్ పరిశ్రమశాఖలు అనగా డిఫెన్సు సర్వీసులు, ఆర్డినాన్సు, మందుగుండు సామానులను తయారుచేయు ఫ్యాక్టరీలు లేక సివిల్ ఇండస్ట్రీస్ మొదలగువాటియందు ఏదో ఒకదానిలో పనిచేయుటకు అర్హులగుదురు.

హిందూదేశపు పరిశ్రమల భవిష్యత్తుకు తోడ్పడుడు

మీరు ప్రత్యేకమైన టెక్నికల్ జ్ఞానము పొందుటవలన మీ సొంతమునకు లాభించుటయేగాక, మీ మాతృదేశమునకు మీరు మిక్కిలి గొప్ప సేవచేయుటయు, త్వరలో జయప్రదమైన శాంతిని చేకూర్చి హిందూదేశపు పరిశ్రమాభివృద్ధికి తోడ్పడుటయు జరుగును.

గవర్నమెంటు ఖర్చుపైన పనిని నేర్చుకొనండి

సాధారణముగా ఒక వృత్తిని నేర్చుకొనుటకు మీరు డబ్బు ఖర్చుపెట్టవలెను. కాని ఈ స్కీముక్రింద గవర్నమెంటువారు మీకు ఉచితముగా పనిని నేర్పడమే గాకుండా పనిని నేర్చుకాలములో నెలకు 20 రూ॥ నుండి 25 రూ॥లు వరకు జీతముకూడా ఇస్తారు. మీరు చేయవలసిన దేమనగా మీ పేరును, మీ విలాసమును ఒక పోస్టుకార్డుమీద వ్రాసి దానిని మీ చెంతనున్న నేషనల్ సర్వీసు లేబరు ట్రిబ్యునల్‌వారి చిరునామాకు పంపినయెడల, మీకు పూర్తి వివరములు పంపబడును. (ఈసంస్థయొక్క ఆఫీసులు కలకత్తా, మదరాసు, బొంబాయి, నాగపూర్, పాట్నా, కాన్పూరు, షిల్లాంగ్, లాహోరు, కరాచీలయందు గలవు.)



T. T. S. No. 2.

కామాగ్నిరసాయనం

మూత్రముతో పోయెడి శుక్లమును నిలిపి, పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తపుష్టి, వీర్యవృద్ధి, కండపుష్టి, నరములబిగి, రతి చాతుర్యమును గలిగించును. సీసా 1-కి రు. 2-8-0 పోస్టేజితో.

పి. ఆర్. మెడికల్‌హాల్, రామచంద్రపురం, తూర్పుగోదావరి.

ఆంధ్రదేశంలో సభలు సంస్థలు

ఆంధ్రరాష్ట్ర జమీన్రైతు మహాసభ

తునిలో ఈనెల 26 వ తేది జరుగును

ఆంధ్రరాష్ట్ర జమీనురైతు మహాసభ రవ సమావేశము ఈనెల 26 వ తేది మధ్యాహ్నం తూర్పుగోదావరిజిల్లా తునిలో కారనేమను సత్రమున జరుగును. జమీనురైతు పత్రికా సంపాదకులు శ్రీ నెల్లూరు వెంకట్రామనాయుడు గారు అధ్యక్షత వహించెదరు.

ఆంధ్రశ్రామిక ధర్మసాధక సంఘము

ఆంధ్రదేశంలోని కార్మిక కర్షక కూలికొండ, ఏనాది మొదలగు శ్రామిక జన సామాన్య ఉద్యమాలకై పనిచేయుసంఘాలు ప్రచారకులు అనోన్యానుభవాలు తెలుసుకొనుటకు ఈ సంఘం ప్రారంభింపబడినది. ప్రారంభోత్సవం తునిలో జూలై 26 వ తేది ఉదయం 8 గంటలకు కారనేమను సత్రంలో శ్రీ గొట్టిముక్కల వెంకన్నగారి అధ్యక్షతను జరుగును. శ్రీ బుచ్చి రామలింగం పంతులు గారు ప్రారంభోత్సవం జరిపెదరు.

ఆంధ్రకాంగ్రెసు ప్రచారక సమితిసభ

పై సభ తునిలో జూలై 26 వ తేది సాయంకాలము పర్లాకిమిడి వాస్తవ్యులు శ్రీ దుక్కా రాజన్నరెడ్డిగారి అధ్యక్షతను జరుగును.

రామయోగిగారి జన్మదినోత్సవము

శ్రీరామయోగిగారి 47 వ జన్మదినోత్సవం. నెల్లూరుజిల్లా అన్నారెడ్డి పాలెములోని శ్రీరామాశ్రమములో ఈ నెల 31 వ తేదిన జరుపబడును.

కడపజిల్లా అయుర్వేద వైద్యసభ

ఆయుర్వేద సభ్యులలిస్టును తయారుచేయుటకై కడప జిల్లా ఆయుర్వేద వైద్యులసభ 28 వ తేదిన ప్రొద్దుటూరులో జరుగును.

ఆంధ్రరాష్ట్ర ఫాసిస్టు వ్యతిరేక మహాసభ

పై మహాసభ అనంతపురంజిల్లా ధర్మవరంలో ఈనెల 29 తేదిన శ్రీ లావు అంకమ్మగారి అధ్యక్షతను జరుగును. శ్రీమతి భారతిదేవి రంగాగారు సభను ప్రారంభించెదరు. శ్రీ గుత్తికొండ నరహరిగారు పతాకోత్సవం జరిపెదరు.

అనంతపురంజిల్లా ఫాసిస్టు వ్యతిరేక మహాసభ

పైసభ ఈనెల 30 వదీన ధర్మవరంలో శ్రీమతి మణిబెక్కిశెట్టిగారి అధ్యక్షతను జరుగును. శ్రీరాటకొండ నరసింహంగారు సభను ప్రారంభించెదరు. పళాస వాస్తవ్యులు అబ్దులు రహిమానుఖానుగారు పతాకోత్సవం జరిపెదరు.

ఉపాధ్యాయ పండితపరిషత్తు ఆంధ్రవిజ్ఞానపరీక్షలు

ఆంధ్రవిజ్ఞాన ప్రథమపరీక్షా ఫలనీయము లిదివఱకే ప్రకటింపబడినవి. ఈసంవత్సరము డిసెంబరునెలలో జరుగు ప్రథమ పరీక్షకుదర ఖాస్తులు ఆగస్టు 30 వ తేదీలోగా పరిమళార్కార్య దర్శి కందువట్లు పంపవలెను. దరఖాస్తు ఫారములు సిద్ధముగ నున్నవి. వలయువారు క్రింది విలాసమునకు వ్రాయవలెను.

1942 డిసెంబరులో జరుగుప్రథమ-మధ్యమ పరీక్షల ఫలనీయములు. ఆగస్టునెలలో ప్రకటింపబడును—అని పరిమళార్కార్యదర్శి శ్రీ పల్లికొండ రంగయ్యగారు కావలినుండి వ్రాయుచున్నారు.

తాడేపల్లిగూడెం తాలూకా ఉపాధ్యాయుల సభ

తాడేపల్లిగూడెం తాలూకా ఎలిమెంటరీ స్కూళ్ల ఉపాధ్యాయుల సభ 25-7-41 తేదీ మధ్యాహ్నము 2 గంటల నుండి శ్రీ వి. విశ్వనాథశర్మ యమ్. ఎ. యల్. టి. జిల్లా విద్యాశాఖాధికారిగారి అధ్యక్షతనున్, పెంటపాడు, యస్. టి. వి. యన్. హైస్కూలు భవనములో జరుగనున్నది.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశము

పై సమావేశము బెజవాడలో జూలై 27 వ తేదీన జరుగును.

పంచాయితీబోర్డు సమావేశము

భీమవరం, జూలయి 21:—

భీమవరం పంచాయతీబోర్డు అధ్యక్షులైన శ్రీ సుంకర కనకం (బి. ఎ.బి ఎల్.) గారి అధ్యక్షతను జరిగిన బోర్డు సమావేశంలో కపాయిదు కొరకుగాను ప్రత్యేకముగా ఒక శాలను బుధవారపు సంత మార్కెట్టునకు సామాన్యములో నిర్మించడానికిగాను రు 1500 శాంక్షనుచేసినారు. రైల్వేస్టేషన్ షెడ్డు పోయే రోడ్డును మరమ్మతుచేయుటకు, భీమవరం నివాసులు చినరంగనిసాలెం పోయే మార్గమునకుకంకర వేయుటకు తీర్మానించి (స్వ. వి.)

సత్యాగ్రహుల విడుదల

(౫)

ఆకాశవాణి కేసులో నేరారోపణ

ఆంధ్రజిల్లాలలో సత్యాగ్రహము

రాజమహేంద్రవరము జులయి 20:—

సత్యాగ్రహులు శ్రీ పొత్తూరి వెంకటనరసింహరాజుగారు, సంపర్రాత్రి వెంకటసుబ్బారావుగారు, ఆకెళ్ల సూర్యనారాయణగారు తోకటి వెంకట కైలాసరావుగారు రాజమహేంద్రవరము జెయిలులో తమ శిక్షకాలము గడిపి నిన్న విడుదలయైరి. (స్వ. వి)

పాలకొండ, జులయి 19:—

శ్రీకాకుళం తాలూకా ఆముదాలవలస వాస్తవ్యులు సత్యాగ్రహి శ్రీ గంగి సత్యనారాయణగారు తమ శిక్షాకాలము ముగించుకొని 16 వ తేదిన విడుదలయై నిన్న తమ గ్రామము చేరుకొనిరి. (స్వ. వి.)

కొణకంచి, జులయి 19:—

సత్యాగ్రహి శ్రీ అనుమల రామగోవింద శర్మగారు తమ శిక్షకాలమును గడపి విడుదలయై నేడినటికి వచ్చిచేరిరి. (ఒ. వి)

తాడేపల్లిగూడెం, జులయి 20:—

తాడేపల్లిగూడెం తాలూకా కాంగ్రెసు సంఘ ప్రధానకార్యదర్శి యాతం పురుషోత్తమరావుగారు ఆలిపురం జెయిలులో తమ శిక్షాకాలము గడిపి విడుదలయై నిన్న ఇచ్చటికి వచ్చిచేరి, వీరు 20 పౌనులు బరువు తగ్గియున్నారు. (స్వ. వి.)

నంద్యాల, జులయి 18:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు డాక్టరు కైపా సుబ్రహ్మణ్యశర్మగారు అఖిలభారత కాంగ్రెసు సంఘ సభ్యులు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్యగారు ఆలిపురం జెయిలులో తమ శిక్షాకాలముగడిపి విడుదలయై నిన్న ఇచ్చటికి వచ్చిచేరిరి. (స్వ. వి.)

హింమూపురము, జూలై 18:—

అనంతపురంజిల్లా కాంగ్రెసు ఏజెంటు శ్రీ హరేసముద్రనరసింగరావుగారు బళ్లారిజెయిలులో శిక్షాకాలము గడిపి విడుదలయై నిన్న ఇచ్చటికి వచ్చిచేరిరి. ఈగ్రామవాసి యగు శ్రీ పాలసముద్రం శంకరనారాయణ గుప్తగారు కూడ శిక్షాకాలము ముగించుకొని నిన్న ఇచ్చటికివచ్చి చేరిరి. (స్వ. వి.)

తాడిపత్రి, జులయి 18:—

ఈ నగరపు మునిసిపలు ఛేర్మెనుగనుండిన సత్యాగ్రహి హీలా వెంకటరత్నం శ్రేష్ఠిగారు ఆలిపురం జెయిలులో శిక్షాకాలము గడిపి విడుదలయై ఇచ్చటికి వచ్చిచేరిరి. (జె. వి.)

తిరుపతిలో ఇండ్లసోదాలు

తిరుపతి, జూలయి 20:—

తిరుపతిలో సోషియలిస్టులు శ్రీ బెల్లంకొండ గోవిందయ్యగారి ఇల్లును పోలీసువారుసోదా చేసి స్వతంత్ర భారతి పత్రికా ప్రతులనుమరికొన్ని కాగితములను తీసికొనిపోయిరి. వీరిని అరెస్టుచేసిరి. ఈ సందర్భమున జాతకిరమణ ప్రెస్సులో కంపాజిటరు నీతారాము డిసను మ్మగరబత్తెయ్యను పోలీసువారు పోలీసు స్టేషనుకు తీసికొనిపోయి నిర్బంధమువందుంచిరి.

తిరుపతికి సమీపమున నున్న పిల్లపాలెం గ్రామంలో శ్రీ వాసుదేవరెడ్డిగారి ఇల్లు సోదాచేసి కొన్ని కాగితములను పోలీసువారు పట్టుకొనిరి. (స్వ. వి.)

వేలూరు సత్యాగ్రహి చిత్తూరులో అరెస్టుకాబడుట

చిత్తూరు, జూలై 21:—

వేలూరు జిల్లా వాస్తవ్యులును, ఒకదఫా సత్యాగ్రహముచేసి శిక్షనుపభవించినవారును నైన చంగాడు వీరవల్లి రాజగోపాలాచార్యులుగారు 25-6-41 తేది నాడు వేలూరుకు సమీపమునందు షెంబాకంగ్రామములో సత్యాగ్రహమొనర్చి యదిమొదలు ఆంధ్రదిల్లాలలో కాంగ్రెసుప్రచారముచేసి నిన్నటి దినమున చిత్తూరుకు వచ్చిరి. వీరిని వేలూరు టవున్ పోలీసువా రప్పుడు అరెస్టుచేయక నిన్నటిరాత్రి చిత్తూరులోఅరెస్టుచేసి యీదినముప్రొద్దున వేలూరుకు గొనిపోయిరి. (స్వ. వి.)

సత్యాగ్రహి ఆసుపత్రిలో చేర్చబడుట

హిందూపురము, జూలై 21:—

మలబారుజిల్లా తిరోక్కడి వాస్తవ్యులైన శ్రీ కె. కృష్ణనాయరుగారు మలబారులో సత్యాగ్రహంచేసి, అరెస్టుచేయనందున డిల్లీకి ప్రయాణమగుచు బెంగుళూరినుండి కాలినడకతో పెద్దబళ్లాపురమునద్ద వచ్చుచుండ అధికమైన జ్వరముతగిలి రైలులో నిన్నటిరోజున ఇచ్చటికివచ్చిరి. స్థానికకాంగ్రెసువాదులు పై సత్యాగ్రహిని గవర్నమెంటు ఆసుపత్రిలో చేర్చినారు. జ్వరము (మలేరియా) ఇంకను వచ్చుచున్నది. (స్వ. వి.)

కాంగ్రెసు పర్కర్లు తీసుకొనబడ యిచ్చుటకు

కర్నూలు, జూలై 20:—

నంటికొల్లూరు [illegible] తాలూకా, గుంట్యాల గ్రామ [illegible] కే [illegible] కే సోమ [illegible] గారు [illegible] గా [illegible] ధ్రి [illegible] ప్రజ [illegible] పోర్న [illegible] (స్వ. వి.)

చిత్తూరులో బస్సుయజమానులపై పనివారి దావా

ఎక్కువకాలం పనిచేయించుకొనుచున్నారను ఆరోపణ

చిత్తూరు, జూలై 20:—

చిత్తూరు మోటారు ట్రాన్స్‌పోర్టు కంపెని యజమానులు తమకంపెనిలో పనిచేయు డ్రైవర్లు కండక్టర్లు మున్నగువారి వద్దనుంచి యధికకాలము పనుల చేయించుకొను చున్నారనియు, నట్లుచేయించుకొనుట మోటారు వెహికల్సు ఆక్టుక్రింద నేరమనిన్ని జూపుచు పైకంపెనివారిపై కంపెనిపనివాండ్ల యూనియన్ తరపున యూనియన్ ప్రెసిడెంటు శ్రీ ఎల్. సుందర రాజయ్యంగారు 12-7-41 తేదీన చిత్తూరు సబ్ మేజిస్ట్రేటుగారి కోర్టులో దావానిచ్చిరి. ఈ దావా యీ దినము విచారణకు వాయిదా వేయబడియుండి కంపెనిపక్షపున నెవ్వరు హాజరు కానందున 29-7-41 తేదీకి మరల వాయిదా వేయబడినది.

యూనియన్ పక్షమున శ్రీ డి. శ్రీనివాస అయ్యంగార్, అడ్వొకేటుగారు కోర్టులో వాదించుటకు హాజరైరి. (స్వ. వి.)

హింసచున్నారని సదరు గ్రామ మేజిస్ట్రేటు అధికారులకు రిపోర్టుచేసినందువల్ల ఆత్మకూరు పోలీసువారు మొన్నటిదినం సాయంత్రం దేశరక్షణ నిబంధనల 38 (ర) సెక్షన క్రింద అరెస్టుచేసి నందికొట్కూరులో నుకౌంచేయుచుండిన కర్నూలు డివిజనల్ మేజిస్ట్రేటుగారగు నవాబ్‌జన్ హుసేనుగారి యెదుట హాజరుపెట్టిరి. యిరువురు ముద్దాయీలు కూడ కోర్టువారికి క్షమాపణయిచ్చుచు, ఇకమీద సర్కారువారి యుద్ధప్రయత్నములకు అడ్డము కలిగించమని తెలుపగానిరి. (స్వ. వి.)

"ఆకాశవాణి కేసులో నేరము మోపబడెను

అనంతపురము, జూలై 19:—

పైపేరుతో, యుద్ధ ప్రచారమున కడ్డుదగులు అక్ర ఆధర్మజ్ఞపత్రిక ప్రకటించినారని శ్రీయుతులు ఐ. సదాశివన్, జి. రామకృష్ణ, ఆర్. వి. నాయుడు పై తేబడిన కేసును అనంతపురం సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుగారు నిన్నటిదినం విచారణ మొనర్చి డిఫెన్సు ఆర్డినెన్సు చట్టము 18 (1) చట్టము క్రిందను, డిఫెన్సు ఆర్డినెన్సు 38 (ర) క్రిందను వారిపై నేరము మోపిరి. నిందితులు నేరము నొప్పుకొనలేదు. కేసు 21వ తేదీకి వాయిదా పడెను. (స్వ. వి.)

8 అణాలు జరిమాన

బెజవాడ, జూలయి 20:—

ఇదివరలో సత్యాగ్రహము చేయుగా అరెస్టుచేయబడిన బై. వీరరాఘవ గుప్తాగారు సర్ కె. వి. రెడ్డినాయుడుగారు బెజవాడలో నుపన్యాస మిచ్చుచోజున యుద్ధవ్యతిరేకపు కేకలు వేసినందులకుగాను బెజవాడ పోలీసువారు బెంచికోర్టులో లౌను నూనెన్సు ఆక్టుక్రింద కేసుపెట్టగా ఎనిమిది అణాల జరిమానా వేయబడెను. (స్వ. వి.)

కాంగ్రెసు నాయకుని వార్ధా ప్రయాణము

కర్నూలు, జూలై 21:—

కడప కాంగ్రెసు వారులును, అఖిల భారత ఫార్వర్డుబ్లాకు కార్యవర్గ సభ్యులగు కే. సుబ్రహ్మణ్యంగారు మొన్నటిదినం కాంగ్రెసువారితో మాట్లాడుటకుగాను యిచ్చటికి వచ్చియుండి, మహాత్మ గాంధీగారితో మాట్లాడుటకుగాను నిన్నటిదినం హైదరాబాదు ద్వారా వార్ధాకు వెళ్లిరి. (స్వ. వి.)

ఒరిస్సాలో సత్యాగ్రహము

బరంపురం, జూలై 20:—

ప్రథమదఫా ఎరెస్టుఅయి విడుదలకాబడిన 260 మంది ఒరిస్సా కాంగ్రెస్ సత్యాగ్రహులలోను 98 మంది మాత్రమే రెండవ దఫా సత్యాగ్రహంచేసిరని రాష్ట్రీయ కాంగ్రెస్ ఆఫీసువారి ప్రకటనవల్ల తెలియుచున్నది. గత జూన్ ఆఖరుకు 580 మంది తాలూకు పేర్లు సత్యాగ్రహ మొనరించుటకు అంగీకరించబడెను. ఇందులో 471 మంది సత్యాగ్రహంచేసిరి. వీరిలో 386 మంది మాత్రమే ఎరెస్టుఅయి శిక్షించబడిరి సకాలములో సత్యాగ్రహ మొనరించనందున చాలామంది పేర్లు లిస్టులోనుండి తీసివేసిరి. జూన్ నెలాఖరున 169 మంది కాంగ్రెసు పక్షీయులు సత్యాగ్రహులు తూలంగా ఎరెస్టుఅయి జైలు పంపబడిరి. దేశరాష్ట్రములో సత్యాగ్రహులకు లిస్టు ప్రకారం యింకా 220 మంది [illegible] (స్వ. వి.)

నెలకు రు 550/- లు సంపాదించుడు

అదృష్ట దేవత మిమ్ము పిలచుచున్నది

నెలకు రు 550/- లు సంపాదింపవలెనని మీకు కోరికయున్నచో మా కుద్ధమైన అమెరికన్ న్యూగోల్డు యోజన్సీ తీసికొనుడు. ఈ బంగారము నీటురాయి మీద అసలు బంగారువలె నుండును. అసలుబంగారువలె బిళ్లలుగాను తీగలుగాను సాగకొట్టవచ్చును. రంగుమారదు. దీనితోచేసిన ఆభరణములు మాపద్దగలవు. ఏజన్సీకి ఆభరణముల క్యాటలాగునకు వ్రాయుడు. 4 తులాలు అమెరికన్ న్యూగోల్డు, ఒకజత గాజులు, ఒకజత చెవుల పోగులు, ఒక బొంబాయి ఫ్యాషను ఉంగరము నమూనాగా పంపబడును. చురుకుదనము వలుకుబడిగల యేజంట్లకు అన్ని సౌకర్యములు పంగబడును. వెంటనే యోజన్సీ వరతులకు వ్రాయుడు. (2-106)

AMERICAN NEW GOLD COMPANY,
Post. Box. 61 (A. P. D.) LAHORE

పిల్లలు పిల్లలే!

వివేకియైన మోటారు నడుపువాడు చిరునవ్వు నవ్వును. అతడు కుప్పిగంతులు వేయుటకు ఈడుదాటిపోయినది. అట్టి అత్యవసర సందర్భములకు, తన కారును సిద్ధము చేసినాడు. త్వరగాను, నిశ్చయముగాను ఆపుటకు, బ్రేకులు తమ కర్తవ్యమును నెరవేర్చునట్లు తోడ్పడుటకు టైరు చరిత్రలో గొప్ప విశేషమైన రక్షణను కూర్చు పల్లుగల టైర్లు దానికి అమర్చబడినవి.

SAVE FOR VICTORY BRITISH WAR SAVINGS MOVEMENT ASK YOUR BANK

DUNLOP

డన్‌లప్
ఇవే పండ్లుగల టైర్లు

DK 226

ప్రేమ మూర్తులు — మూతిముడుపులు

ఒండొరులలో అన్యోన్యతకు భంగము కలిగి - అయిష్టత అంకురించినప్పుడు ఆటో ఇటో మూతిముడుపులు సాధారణము.
అత్యంత ఆనందదాయకముగా గడుపవలసిన సుదినములు
స్వల్పకారణము మూలమున దుఃఖమయమైపోవును.
ఈ విపత్సమయమున ఇరువురకు పొత్తుకూర్పగల అపూర్వ రహస్యసాధనము
యే కొలదిమందికో గాని తెలియదు
కఠిన హృదయముల సహితము కరగించి - కరుణామయముగ మార్చుజేసి
ప్రేమమూర్తులుగ తయారుజేయగల మృదుమధుర
సువాసన శోభితమైన "జాస్మిన్" సబ్బు వాడుకమూలమున
— అది సుసాధ్యము —
ఎంతదూరము తొలగిపోవలెనని జంఝాటన పడినను అది సంఘటనమేగాని
ఆ మృదుమధుర సువాసనను విడిచిపెట్ట తరముకాదు.
అదే జాస్మిన్ సబ్బులోని గొప్పతనము.

"జాస్మిన్" చరఖామార్కు సబ్బులలో మేటి

నిర్మాతలు: సౌత్ ఇండియన్ సోప్ వర్క్సు, మదరాసు.

సోల్ ఏజంట్లు: ఆంధ్ర దత్తమండలాలకు, తటవర్తి నారాయణమూర్తి అండ్ సన్సు, భీమవరం.

గంటల పంచాంగం

శ్రీవృష సం॥ ఆషాఢ బ॥ అమావాస్య
1941 సం॥ జూలై 24 గురువారం
సు॥ అ ప 11-46 పువ్వ తె 5-32 శ్వస్తం
ప 1-5 మొ 2-44 కు.

శ్రావణమాసం
శు॥ ప్రథమ జూలై 25 శుక్రవారం
సు॥ ప్ర ప 12-40 ఆశ్రేషపూర్తి వర్జ్య
సా 6-29 మొ 8-6 కు.

ఆంధ్రపత్రిక
1941 సం॥ జూలై 23-వ తేది
బుధవారము

ఆంధ్రసారస్వత పరిషత్తు

ఆంధ్ర సారస్వత పరిషత్సభలు యేటేటను యిప్పటికి 24 యేండ్ల నుండియు జరుగుచున్నను యింత వరకు యీ పరిషదాశయము లోక కార్యరూపమును దాల్పకుండుట మాత్రము విచారకరము. ఏటేటను ఆంధ్రదేశమునందలి పండితులను, కవిసత్తములను, విమర్శకులను, గాయకులను, చరిత్రపరిశోధకులను అర్హరీతి నాదరించి గౌరవించి బిరుదముల నొసంగినంత మాత్రమున జాలదు ఆహ్వాన సంఘాధ్యక్షుల శ్రీ కలగర నాగభూషణం చౌదరి గారు దమ యుపన్యాసమున వివరించిన పరిషదాశయము లేనాడు సఫల మగునో అప్పుడు యీ పరిషత్తుయొక్క ప్రయోజనము నాంధ్ర దేశము గ్రహించగలదు.

ప్రతిభావంతులగునాంధ్రమహాకవులు గ్రంథము లెన్నియో కాలగర్భమున లీనమైయున్నమాట నిజము. వానిని వెలి కుద్దమింపజేయవలె నను పరిషదుద్దేశము సఫల మగుటకు వారేమిచేసిరో తెలియదు. నన్నయ్య భట్టారకుని నుండి యీనాటివరకు గల సారస్వతమును బరిశీలించి శబ్ద నిష్పత్తి యొనర్చి తెలుగు భాషకు సమగ్రమైన వ్యాకరణము లేని కొరతను దీసివేయు నుద్దేశమును ప్రశంసనీయమైనదే. ఆంధ్రదేశ చరిత్రను లభ్యమైన ఆధారములతో రచయింపబూనుటయు అత్యుత్తమమైన యాదర్శము. కాని యీ ఆదర్శము లాచరణలోనికి వచ్చునటుల ఉపసంఘములను స్థాపించియు, అందుకు వలయు ధనమును సేకరించుటకు ప్రయత్నముల జేసియు నేమైన తీర్మానములను జేసిరేమో తెలియదు. ఆంధ్ర పండితలోకమంతయును యీ ఆశయములను ప్రశంసించు ననుటకు సందియము లేదు కాని, యీ పనులు పండితులసహాయముతోను, చారిత్రకవేత్తల సహాయముతోను, ధనసహాయముతోను నెరవేరవలసి యున్నవి. ఆ సహాయము నపేక్షించి కార్యాచరణకు గడంగుట కీ పరిషత్తు పూనుకొనుట కెంతవరకు సాధ్యమో యోచింపదగును.

ఆంధ్ర దేశ చరిత్ర, ఆంధ్ర సారస్వత నిఘంటువు ఆంధ్రవ్యాకరణము సమగ్రముగ సిద్ధము గావలెనన్న ఆంధ్ర విశ్వవిద్యాలయమువంటి పరిషత్తు పూనిన మంచిది. ఆ సంస్థ యేవో కొన్ని గ్రంథములను బ్రచురించుచుండెను గాని యీ కార్యములకు దిగలేదు. మద్రాసు విశ్వవిద్యాలయము క్రింద పని చేయుచున్న ప్రాచ్యభాషా పరిశోధకసంస్థ తెలుగుశాఖయైనను ముందులకు బూని యుండవచ్చును. వారును యేవో కొన్ని అముద్రిత గ్రంథములనే ప్రచురించుచుండిరి. ఆంధ్రసారస్వత పరిషత్తు నకు ముందే యుద్భవించిన ఆంధ్రసాహిత్య పరిషత్తు నిఘంటువు విషయమున కొంత పనిజేసెను. ఇంకను అది పూర్తియగుట కెంత కాలము పట్టునో తెలియదు. అందుచేత ఆంధ్రసారస్వతపరిషత్తు ఆశయములు గంభీరములైనను వాని నాచరణలో బెట్టుట కష్టము. అయినను అందు కొక కార్యవిధానమును ప్రకటించి ప్రారంభించిన మొదలు క్రమేణ అది పూర్తి కావచ్చును.

ఇక నీ సంవత్సరము సభలో నుండితు లొసంగిన యుపన్యాసములందు ఆంధ్ర సంస్కృత భాషల పరస్పరాశ్రయత్వమును గురించియు, సంస్కృతశిక్షణావశ్యకతను గురించియు గొంతవరకు చర్చకు వచ్చెను. తెలుగుపద విచారణయు వచ్చెను. ఇట్టిచర్చ లెప్పుడును జరుగుచుండ వలసినవే. ఇందుఇదమిత్థమని ఒకనిర్ణయమునకు వచ్చుటయు గష్టము. పరిశోధనజేయుకొలదియు నూతనాధారములు గాన్పించుటయు, వానిపై క్రొత్తఊహ లేర్పడుటయుసహజము. పరిశోధకుడు ఆధారములతోను చర్చలతోను ఆనందము నొందుచుండ పండితుడు భాషాప్రాశస్త్యమును గాంచి పొంగుచుండును. విమర్శకుడు వివిధభావనల సమన్వయముకై ప్రయత్నించుచుండును. ఎటులైనను సంస్కృతముయొక్క ప్రాశస్త్యము నందరును అంగీకరించక తప్పదు. పండిత శ్రీ కాశీకృష్ణాచార్యులవారు ఆంధ్రభాషకంతకును సంస్కృతము మూలాధారమని చెప్పిరి. శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు శ్రీ నందిరాజు చలపతిరావుగారు పరిశోధనలకును సంస్కృతభాషా సేవావసరమును స్పష్టముజేసిరి. ఈ యంశమున వివాద ముండనక్కర లేదు. ఇకను మన మాంధ్రులమా, లేక తెలుగువారమా మనభాష తెలుగా ఆంధ్రమా అను నంశమున పెరుగుచున్న చర్చలు పరిశోధన ధర్మము నతిక్రమించి వివాదములకును స్పర్ధలకును కారణములగుచున్నవి. కాని ఆంధ్ర తెలుగుశబ్దముల గురించి చర్చించిన మీదట రెండును ఒకటియైనను గాకున్నను యీ విషయమైన చారిత్రక పరిశోధనతో డా॥ శ్రీనివాసాచార్యులుగారు చెప్పినట్లు ఐక్యము సమకూరవలయును. భాషయొక్కయు, పరిశోధనయొక్కయు పరమార్థము జాత్యున్నతిగాని పతనము గాదు. కవికావ్యప్రయోజనమును అట్టిదే. చిత్రకారుడును, గాయకుడును దానినే పరమార్థముగ నెంచి తనధర్మమును నెరవేర్చును. ఈ పరిషత్తు, పైదెల్పినవా రందరును సమావేశమై చర్చలయందు బాల్గొని ఆంధ్రోన్నతిని ప్రకటించుట కవకాశము గలుగజేసినందులకు అభినందనీయ మగుచున్నది. కాని ఆదిలో దెల్పిన ఆశయములసాధనకు బూనినపుడే యియ్యది ఆంధ్రసారస్వతమునకు నిజమైన సేవ జేయగలదు.

బ్రిటనుకు అమెరికా ఋణము

ఆంగ్లదేశమునకు ఋణసౌకర్యముల నొసగుటకు అంగీకరించుట గూర్చెల్టు అధ్యక్షుడు బ్రిటనుకుకు సంపూర్ణసహాయ మొనర్చుట అమెరికాకుగలవరియొక్క ప్రతిబంధమును తొలగించెను. గత మహాసంగ్రామమున, మిత్రమండలి ప్రభుత్వములు సంయుక్తరాష్ట్రములకు కొన్నివేల కోట్ల సొమ్మును ఋణపడెను. జర్మనీనుండి పొందిన నష్టపరిహారములతో నీ ఋణములను తీర్చవచ్చు నని మిత్రమండలి దేశములు సంగ్రామానంతర మేర్పరుచుకొనెను. కాని జర్మనీ నష్టపరిహారములను చెల్లింపలేదు. దానితో, మిత్రమండలి దేశములుగూడ సంయుక్తరాష్ట్రములకు ఋణములదీర్చుటకు నిరాకరించవలసి వచ్చెను. అపుడు ఇతర దేశములతో బాటు ఆంగ్లదేశముగూడ బాకీ వాయిదాల చెల్లింపజాలమని ప్రకటించెను. అందుచే జాన్సనుగారి ప్రతిపాదనపైసంయుక్తరాష్ట్ర శాసనసభవా రపుడు, ఋణము తీర్చకుండ నూరకొనిన ప్రభుత్వముల కిక మీద, సంయుక్తరాష్ట్రములలో ఋణసౌకర్యముల నొసగ రాదని నిషేధించుచు శాసనమును గావించియుండిరి. ఆశాసనము, ఆంగ్లదేశము ఇంతవరకును సంయుక్తరాష్ట్రములలో ఋణముచేయుటకు, ప్రతిబంధకముగ నుండెను.

కాని, గతమాసమున సంయుక్తరాష్ట్ర శాసనసభలయం దామోదింపబడిన మరియొకచట్టమువలన —జాన్సన్ శాసనమును రద్దుచేయకయే, అందలి నిషేధము బ్రిటనునకిపుడు వర్తింపకుండ జేయబడెను. ఈక్రొత్తశాసనము ప్రకారము, ఆంగ్లేయులకు సం. రా. లోగల ఆస్తులను, తక్కువధరలకు విక్రయింపనవసరములేకుండ, డాలరుచలామణిని సప్లయి చేయుటకు ఫెడరలు ఆర్థిక సంఘమునకు అధికార మొసగిరి. ఆ యధికారమును పురస్కరించుకొని, ఆంగ్లదేశమున కిపుడు 42.5 కోట్ల డాలరులవరకు ఋణమొసగుటకు అంగీకరించిరి. ఈ ఋణమునకు హామీగా, ఆంగ్లేయులకు సంయుక్తరాష్ట్రములలోనున్న 50 కోట్లడాలర్ల విలువగల వాటాలను ఋణపత్రములను హామీయొసగిరి. సం॥ రా॥ ప్రభుత్వమువారీ ఋణసౌకర్యములనొసగనియెడల, బ్రిటిషు ప్రభుత్వమువారీపత్రములను విక్రయింపవలసివచ్చెడిది. అరువుకవులు చట్టము అమలులోనికి వచ్చువరకును ఆంగ్లప్రభుత్వము, సంయుక్తరాష్ట్రములలో కొనిన ప్రతిసరకునకును రొక్కము చెల్లింపవలసియుండెను. అందుకొరకుగాను, ఆంగ్లేయులు కచటగల పెట్టుబడి పత్రములలో చాలభాగము గల కొలదిమాసములలోనే విక్రయించవలసివచ్చెను. ఇపుడు తిరిగి, ఇంతమొత్తపు పత్రము లొకేమారు విక్రయమునకు పెట్టబడుచో, ఆ పత్రముల ధరలు పడిపోయెడివి. వానితో అమెరికాయందలి ఇతర పెట్టుబడి పత్రముల ధరలుకూడ ఆకస్మికముగ తగ్గిపోయెడివి. ఇపుడీ పత్రములకుదువపెట్టుకొని ఋణసౌకర్యము లొనగుటవలనే నా ప్రమాదము తప్పినది. ఈ పత్రములవలన వడ్డీపోను సాలీనా 150 లక్షల డాలర్ల లాభము వచ్చును. దీనిని గూడ ఋణము తీర్చుటకు వినియోగించుచో, 15 వత్సరములలో నీ ఋణము చాలభాగము తీరిపోవును.

ఇపుడు చెలిసినంతవరకు, బ్రిటను అమెరికాయందు క్రొత్తఋణముల గావింపవలసిన అవసర మెద్దియు గనుపింపదు. ఇకమీద అమెరికాయందు కొనువస్తువులలో చాలభాగము, అరువుకవులు చట్టముక్రింద సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారే సప్లయి చేసెదరు. మిగిలినవానికి ఆంగ్లదేశము తన సరకుల నెగుమతి చేసి రొక్కము చెల్లించుకొనగలదు కనుక, ఈ సంగ్రామానంతరము కూడ, పెనుంటివలె యుద్ధఋణములనుస్య యేప్పుడి, అంతర్జాతీయ వాణిజ్యమును స్తంభింపజేయు నని భయమున కవకాశముండదు.

కాంగ్రెసువైఖరిలో మార్పేమియు నుండదు

అ. భా. కాం. సంఘము పునరాలోచనచేసుకోటానికి నా అభ్యంతర మేమీలేదు

వైస్రాయి కౌన్సిలు విస్తరణపై గాంధిమహాత్ముని అభిప్రాయము

ఇతరనాయకుల లభిప్రాయములు- పత్రికల విమర్శలు

వార్ధా, జూలై 22:—

వైస్రాయి కార్యనిర్వాహకవర్గ విస్తరణమును గురించియు, నేషనలు డిఫెన్సు కౌన్సిల్దు నిర్మాణమును గురించియు అసోసియేటెడుప్రెసు ప్రతినిధి గాంధిమహాత్ముని గలుసుకొని సంభాషింపగా "ఆ ప్రకటనతో కాంగ్రెసు అనుసరించే పద్ధతిలో నేమిన్నీ మార్పుండదనిన్ని, కాంగ్రెసు వాంఛితమును నెరవేరదనిన్నీ చెప్పిరి."

ఈ ప్రకటనవల్ల యేర్పడ్డపరిస్థితినిగురించి చర్చించుటకు అఖిల భారత కాంగ్రెసు సంఘసభ్యులను జెయిల్లనుండి వదలి స్వాతంత్ర్యమునీయవలదాయని ప్రశ్నింపగా గాంధి మహాత్ము డిటుల జెప్పెను:—

"అ. భా. కాం. సంఘసభ్యులు వారి యిష్టమువచ్చినటుల జేయకుండ ఆపులకు నా కెట్టి అధికారమును లేదు. నాకు అ. భా. కాంగ్రెసు సంఘ మిచ్చిన అధికారముతో ఆ సభ్యుల స్వాతంత్ర్యమును నేను అరికట్టజాలను. అయినప్పటికి నాకు అధికారము నిచ్చిన సంస్థలు యెప్పుడు పట్టిన నప్పుడు దానిని తిరస్కరించవచ్చును, లేదా దానిని రద్దుజేయవచ్చును.

ఆర్. ఎస్. రూయికరుగారు

నాగపూరు, జూలై 22:—

"రాజప్రతినిధి కార్యసంఘంలో కొత్త సభ్యులను నియమించడం కొంతవరకు లాభకరమేగాని యిందువల్ల సెంటరులో ప్రజాపరిపాలనం యేర్పడదు" అని మధ్యరాష్ట్రాల ఫార్వర్డుబ్లాకు అధ్యక్షుడు ఆర్. ఎస్. రూయికరుగారు చెప్పారు.

ఆర్. డబ్ల్యు. పులేగారు

"మధ్యరాష్ట్రాల నాయకులిద్దరు రాజప్రతినిధి కార్యసంఘ సభ్యులుగా నియమించబడడంవల్ల మధ్యరాష్ట్రం వారికందరికి చాలా సంతృప్తి కలిగింది. ఈ నాయకులిద్దరు మధ్యరాష్ట్రాలలో యిదివరకు తమ పలుకుబడిని బాగా వుపయోగించారు. వీరిటుపైని సెంటరులో తమ పలుకుబడిని బాగా వుపయోగిస్తారు." అని కార్మిక నాయకుడు ఆర్. డబ్ల్యు. పులేగారన్నారు.

డా॥ యన్. బి. ఖేరుగారు

"దీనివల్ల సెంటరులో ప్రజాపరిపాలనం యేర్పడదుగాని దేశంలోకలిగిన అవష్టంభనం తొలగుతుంది. మధ్యరాష్ట్రం నాయకులిద్దరు యీ సంఘంలో నియమించబడ్డారు" అని మధ్యరాష్ట్రం మాజీకాంగ్రెసుప్రధానమంత్రి డా॥ యన్. బి. ఖేరుగారన్నారు.

దేశపాండేగారు

"జాతీయ దేశరక్షణ సలహాసంఘంలో మూంజీ కలిశరుగార్లను సభ్యులనుగా నియమించకపోవుట మిక్కిలి అసంతృప్తికరము. ప్రజల విశ్వాసమును బడయడానికి కలిగిన గొప్ప అవకాశమును దొరతనమువారు మళ్లీ వదులుకున్నారు" అని హిందూమహాసభ సభ్యుడు దేశపాండేగారన్నారు.

(యు. ప్రె.)

అబ్దులు హమీదుఖానుగారు

మదరాసు, జూలై 22:—

దీనివల్ల భారత ముస్లిములకుసంతృప్తి కలగదు. జిన్నాగారి సూచనలను దొరతనం వారాలోచించి యుండినట్లయితే ముస్లిం లీగువారు కాంగ్రెసువారుకూడా కార్య సంఘంలో చేరి వుందురు. కాంగ్రెసువారందరు జయిల్లనుంచి విడుదల చేయబడి వుందురు. అని మదరాసు అసెంబీ సభ్యుడు అబ్దులు హమీదుఖానుగారన్నాడు.

వి. ఆర్. కాలప్పగారు

నాగపూరు, జూలై 22:—

"దీనివల్ల దేశంలో రాజకీయ పరిస్థితులు మారవు." భారతీయులకు స్వపరిపాలనం లభించవలెనుగాని యెవరికో కొంతమందికి పదవులు లభించినంత మాత్రంవల్ల దేశీయులకు సంతృప్తికలగదు. మొత్తం రాష్ట్రాలలోను యేడు రాష్ట్రాలలో యేర్పడ్డ రాజకీయ అవష్టంభనం దీనివల్ల తొలగదు. 50 యేళ్లక్రింద వుండిన నిరంకుశ పరిపాలనం యిప్పుడు యీ రాష్ట్రాలలో అమలులో వుంది. ఈ నిరంకుశ పరిపాలనంకూడా యీ మార్పువల్ల తొలగదు. దీనివల్ల సెంటరులో కూడా జాతీయప్రభుత్వం యేర్పడదు. వక సంవత్సరం క్రితమే యీ సూచనను దేశంలో అన్ని ప్రధాన రాజకీయపక్షాలవారున్నూ తిరస్కరించారు. దానినిప్పుడు అమలులో పెట్టడం గొప్ప పొరబాటు." అని భారత శ్రేడుయూనియను కాంగ్రెసు అధ్యక్షుడు కే. ఆర్. కాలప్పగారన్నారు. (అ. ప్రె.)

సర్ సోలోమి మెహతాగారు

బొంబాయి, జూలై 22:—

బొంబాయి నగరంలోని పత్రికలవారి గౌరవార్థం యీవాళ సేనలు డెమోక్రటికు యూనియను కార్యసంఘంవారు విందుచేశారు. ఆ విందుసభలో పాలామంది రాజప్రతినిధి కొత్త కార్యసంఘమును గురించి మాట్లాడారు.

"కాంగ్రెసువారీ కొత్త సంఘంలో చేరడానికి గాంధిమహాత్ముడున్నూ, ముస్లిలీగువారు కొత్తసంఘంలో చేరడానికి జిన్నాగారున్నూ అనుమతి నియ్యలేదు. కొంతకాలం పోయినతరువాత యీ రెండు పార్టీలవారిలోను మిక్కిలి హెచ్చుమంది భారత ప్రభుత్వ సంఘంలో సభ్యులుగా వుండనేవుంటారు. భారతస్వపరిపాలనానికిది మొదటిమెట్టు. మా యూనియనువారు నాజీలను ఫాసిస్టులను పూర్తిగా నిరసిస్తున్నారు. నాజీ ఫాసిస్టు సిద్ధాంతాలు పూర్తిగా అంతరించిపోవలెను. దేశీయులందరు సేనలో చేరవలెను. దేశంలో పరిశ్రమలు చాలా అధికం కావలెను. దేశమందంతటా ప్రజాప్రభుత్వ సంఘాలేర్పడవలెను. దేశీయులందరు యుద్ధంలో సహాయం చెయ్యవలెను. ఈజిప్టు, ఆబిసీనియా, ఇరాకు, సిరియా దేశాలలో భారత సైనికులు అత్యద్భుతంగా యుద్ధంచేశారని అన్ని దేశాలవారు వారిని చాలా ప్రశంసిస్తూ వున్నందుకు నేను చాలా గర్వపడుతున్నాను అని సర్ సోలోమీ మెహతాగారన్నారు.

జమునాదాసు మెహతాగారు

"నాజీ ఫాసిస్టుసిద్ధాంతాలను నాశనంచేయగోరేవారందరు మా యూనియనులలో సభ్యులుగాచేరవచ్చును. నాజీ ఫాసిస్టు సంఘాలను సిద్ధాంతాలను రూపుమాపుటకు భారతీయులందరు యుద్ధంలో అత్యధికంగా సహాయం చెయ్యవలెను." అని జమునాదాసు మెహతాగారన్నారు.

కాంగ్రెసువారుకూడా యుద్ధంలో సహాయంచెయ్యవలెనని యస్. సి. భారుచాగారన్నారు.

అహింసాసిద్ధాంతమును పాకిస్థానును మన యూనియనువారు నిరసించకూడదు. విమర్శలను చేయడానికి కిది తగిన సమయం కాదు. ప్రజలందరు కలసి దీక్షగా యుద్ధకార్యాలను నెరవేర్చవలెను అని హెచ్. ఆర్. స్టీమ్సను గారన్నారు. (అ. ప్రె.)

నిమ్నజాతులవారి నాయకుని అభిప్రాయం

బొంబాయి, జూలై 22:—

ఇండియాలో 8 కోట్లమంది నిమ్నజాతులున్నప్పటికీ రాజప్రతినిధి కార్యసంఘంలో నిమ్నజాతుల నాయకులలో వక్కనికైనా సభ్యునిగా నియమించలేదు. త్వరలోనే నిమ్నజాతుల నాయకులలో వకరినికూడా భారతప్రభుత్వసంఘంలో సభ్యునిగా నియమించవలెను" అని భారత అసెంబ్లీ సభ్యుడున్నూ నిమ్నజాతులనాయకుడున్నూ అయిన యస్. శివరాజుగారన్నారు. (అ. ప్రె.)

బ్రిటనుదొరతనంవారు మళ్లీ పప్పులో కాలేశారు

డాక్టరు పి. వరదరాజులునాయుడు రాజప్రతినిధిప్రకటనను నిరసించుట

మదరాసు, జూలై 22:—

రాజప్రతినిధి కార్యసంఘంలో కొత్త సభ్యులను నియమించడమును గురించి రాజప్రతినిధిచేసిన ప్రకటనను నిరసిస్తూ భారత హిందూ మహాసభ ప్రధాన కార్యదర్శి డా॥ పి. వరదరాజులు నాయుడుగారీ లాసు చెప్పారు.

"బ్రిటను దొరతనమువారు మళ్లీ పప్పులో కాలేశారు. వారిసారికూడా భారతీయ ప్రజాభిప్రాయమును లెక్కచెయ్యలేదు. సెంటరులను రాష్ట్రాలలోనుకూడా యుద్ధం ముగిసేవరకు ప్రజాప్రభుత్వాలు యేర్పడవలెనని దేశీయులు కోరుతున్నారేగాని యిప్పటి నిరంకుశ పరిపాలనమును విస్తరింపజేయవలెనని కోరడంలేదు. ఇప్పుడు నియమించబడినవారిలో ముఖ్యమైన రాజకీయ పక్షాల విశ్వాసమునకు పాత్రులైనవా రొక్కరూ లేరు. ఇటువంటి గొప్ప విపత్కాలంలోకూడా ఇండియానుగురించి బ్రిటను దొరతనంవారి దృక్పథం మారలేదు.

ముస్లిములందరు అయికమత్యమును కలిగి వుండడం వల్ల రాజప్రతినిధి కార్యసంఘంలో వారికి హెచ్చుస్థానాలు లిప్పుడు లభించాయి. ఇదివరకు యీ సంఘంలో ముస్లిములకు మూడవవంతు స్థానాలుమాత్రమే వుండేది. ఇప్పుడు చెరిసగం స్థానాలు వారికి లభించాయి. గనక వారికి పాకిస్థాను యిదివరకేలభించింది. ముస్లిలీగు నాయకులు హిందూమహాసభ నాయకులపైని సాడ్డనేయగలిగారు. హిందువులలో అయికమత్యం లేకపోవడమే దీని కంతటికి ముఖ్యకారణం. అంతర్జాతీయ పరిస్థితులలో అతిశీఘ్రకాలంలోనే యింకా చాలా అధికమైన విమర్శస్థితి కలుగుతుంది. తమపద్ధతివల్ల కలగగల పుష్పద్రవాలను అక్కడ దొరతనంవారు తెలుసుకోగలుగుతారు. అప్పుడు వారికి పశ్చాత్తాపం కలిగితీరుతుంది.

(యు. ప్రె.)

భారతపత్రికల అభిప్రాయాలు

నేషనలు హెరల్డు (లక్నో)

సిమ్లా, జూలై 22:—

"రాజప్రతినిధి కార్యసంఘసభ్యులు పట్టురంగులబొమ్మలే. వీరికేవిధమైన అధికారమూ లేదు. ప్రభుత్వోద్యోగులు వీరి ఆజ్ఞలకు బద్ధులుకారు. కార్యసంఘంపైన శాసనసభకు అధికారంలేదు. ముఖ్యమైన శాఖలు యూరోపియను అధికారసభ్యుల వశంలోనే వున్నాయి. కార్యసంఘసభ్యులకు సమష్టి బాధ్యతలేదు. చట్టంప్రకారం ప్రభుత్వసంఘంలో సంస్థానాధిపతులు సభ్యులుగావుండరూదు గనక వారికి సభ్యతలనుకలిగించుటకే దేశరక్షణ సలహాసంఘం యేర్పరచబడెను. దీనినేర్పరచడానికి ముఖ్యోద్దేశం యిదే. బ్రిటను దొరతనంవారున్ను ఇండియాలో వారి సలహాదారులున్నూ పదునైన దారిని వదలిపెట్టి ముళ్లదారివెంట పోతున్నారు.

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

రాజప్రతినిధి కార్యనిర్వాహక వర్గంలో యెనమండుగురు భారతీయులను చేర్చినంత మాత్రాన భారత జాతీయాశయాలు ఈమణ్ణాత్రమైనా సఫలం కాలేదని నిన్నప్రధాన సంపాదకీయంలో వెల్లడించేవున్నాం. ఇదివరకు ఆరున్నొక్కరుగ వుంటూన్న కార్యనిర్వాహక సభ్యుల నిప్పుడు ద్వాదశమూర్తులుగ మార్చేశారు. ఈ పన్నిద్దరభ్యర్థులూ రాజప్రతినిధిగా రిటుపైన రాజ్యం యేలబోతున్నారు.

* * *

కాంగ్రెసుమాట అటుంచినా, ఈ విస్తరణవల్ల దేశంలోవుండే తక్కిన రాచకీయ కక్షులకుగాని, మైనారిటీ సంఘాలకు గాని తృప్తిపరచారా అంటే అదీ కనిపించడంలేదు. ముస్లిలీగు, హిందూ మహాసభలవారూ, మితవాదులూ, సిక్కులూ, హరిజనులూ యాన్మందీ అసంతృప్తిని ప్రకటించారే గాని ప్రభుత్వచర్యను ప్రశంసించేవారు కంచుకాగడాలతో వెతికినా కనిపించడంలేదు. నవమాసాలూనిండి (రాజప్రతినిధి ప్రకటనగత ఆగస్టులో) ప్రభుత్వం అతి ప్రయాసతో కన్నబిడ్డగతి ఎవరిబిడ్డరా ఎక్కెక్కి యేడుస్తున్నదీ! అన్నసామెతైంది.

* * *

దేశంమొత్తంమీద ముస్లింజనాభా నాలుగోవంతుకుపైగా లేకున్నా, మూడువంతులు హిందువులే ఐనా, హిందువులతో బాటు సమానంగా ముస్లిములకు కూడా కార్యనిర్వాహక వర్గంలో మూడుస్థానాలు లభించాయి. ముస్లిములకు మూడుస్థానాలు లిచ్చి ప్రభుత్వంవారు పంజాబు ప్రధాని సర్ సికందర్ గారికిని తృప్తిపరిచామని సంతోషించవచ్చునేమోగాని, హిందూ సంఘం యొక్క సానుభూతిని కోల్పోయినవారైనారు. ఇదివరకుఅంతా ముస్లిములకు రెండే స్థానాలని చెప్తూ ఇప్పుడు హిందువులతో బాటు మూడుస్థానాలివ్వటం పాకిస్థాన వాదంలో ఇమిడివుండే రెండు జాతుల సూత్రాన్ని పరోక్షంగా ఆమోదించటమే నని హిందూ మహాసభవారు అనుకోటంలో కూడ ఆశ్చర్యంలేదు.

* * *

పోనీ, ఏడు కోట్ల మహమ్మదీయులకు ప్రతినిధిగా ప్రభుత్వంవారు నెనకవేసుకొస్తున్న జిన్నా సాహేబుగారిని ఈ ప్రకటన తృప్తిపరిచిందా అంటే అదీ కనిపించలేదు. కార్యనిర్వాహకవర్గంలో చేరిన ముస్లిం ముస్లిం సభ్యులుకూడా ముస్లిలీగు నాయకుడైన జిన్నా సాహేబుగారి అనుమతి లేకుండానే నియమింపబడ్డారు. జిన్నా సాహేబుగారిండుకు పండ్లు పటపటా కొరుకుతున్నారు. బెంగాలు, పంజాబు ప్రధాన మంత్రులిద్దరికీ జిన్నాగారికి పెదిమ మించిన పండ్లుగా తేలారు. ఇప్పుడీ అవిభేదతప్పనా జిన్నాసాహేబుగారు వారికేం శిక్ష విధించబోతారో తమాషా చూడవలిసిందే.

* * *

వివిధ రాష్ట్రసభల్లోనూ, కేంద్ర శాసనసభలోనూ ప్రజాప్రతినిధులుగా చెప్పుకోదగిన కాంగ్రెసు, ముస్లింలీగు పక్షాలను సమాధాన పరచలేకపోయినా, మితవాద నాయకులనైనా ప్రభుత్వంవారు తృప్తిపరచ కలిగారా అంటే అదీలేదాయె! బొంబాయిలో జరిగిన నాయకుల మహాసభలో రాజప్రతినిధి సభ సంపూర్ణంగా అధికారితరులైన భారతీయులవశంచేయవలెననీ, దేశరక్షణ, ఆర్థికవిషయాలుకూడా భారతీయుల పరం కావలెననీ, సంయుక్తబాధ్యత వుండాలనీ కోరినకోరిక లొక్కటికూడా ప్రభుత్వంవా రామోదించలేదు. కాబట్టి పూనాలో రేపు సమావేశం కాబోయ్యే మితవాదనాయకులు ఈ కొత్తసంఘాన్ని ఆశీర్వదిస్తారని అనుకోటానికి వీలులేదు.

* * *

రాచకీయపక్షాలకు, నాయకులనూ తృప్తిపరచలేకపోయినా అల్పసంఖ్యాక సంఘాలనైనా ఆకట్టుకున్నారా అంటే అదీలేదు. యుద్ధరంగంలో సిక్కుయోధుల శౌర్యప్రతాపాలను, ప్రభుభక్తిపరాయణతను ప్రస్తుతించని దినంలేదు. కార్యవర్గ సభలోమాత్రం సిక్కు సంఘానికి ప్రాతినిధ్యం లేనందుకు సిక్కు నాయకులు చింతనుప్రకటించారు. అలాగే హరిజనులకు కూడా స్థానం లేనందుకు శివరాజ్ గారు ఆశాభంగాన్ని వెల్లడించారు.

* * *

ప్రజలచేత ఎన్నుకొనబడిన ప్రతినిధి సంస్థల ద్వారా కార్యవర్గ సభకు ఈ నియామకం జరిగివుంటే సభ్యులు ఎవరే సంఘానికి చెందినవారనే విచారణకు అవకాశం వుండేదేకాదు. ప్రజాప్రాతినిధ్యసూత్రాన్ని కాలరాచి—వ్యక్తిగతంగా ఎంతటిగొప్పవారైనా — సత్రకాయల్లాంటి ప్రజాబేధంలేని సభ్యులను మంత్రులుగా ప్రదర్శించడంచాత, ఈ మంత్రివర్గం సాంఘిక సూత్రాన్ని అనుసరించి ఏర్పరిచింది. కాదని ప్రభుత్వంవా రెంతచెప్పినా నమ్మేవాళ్లుండవద్దూ?

* * *

ఇంతకూ ప్రస్తుతయుద్ధంలో భారతప్రజాబాహుళ్యం అధికమైనఉత్సాహం ప్రదర్శించవలె నని కదా ఈ నూతన కార్యనిర్వాహక సభను సృష్టించింది? పువ్వుపుట్టంగానే పరిమళించుతుందన్నట్టుగా ప్రకటన జరిగిన 24 గంటలలోనే దేశం ఆకొసరుంచి ఈ కొసరరుకూ ప్రముఖులూ, పత్రికలూ వెల్లడించిన అభిప్రాయాలనుబట్టి, ఆటువంటి చిన్నలెక్కలుకూడా కలికానికైనా కనిపించడంలేదు. మహాపర్వతం ప్రసవించింది! మూషికం బయటపడింది!!

* * *

'హిందూమహాసభ ముస్లింప్రతికూలసంస్థ కాదు. క్రైస్తవ ప్రతికూల సంస్థకాదు. మరేసంఘంయొక్క ప్రతికూలసంస్థ కాని కాదు. హిందూ సంఘం యొక్క ఐకమత్యమూ, హిందూ సంఘంయొక్క హక్కులను సంరక్షించటమే హిందూమహాసభ లక్ష్యం. హిందూదేశవిభజనను హిందూమహాసభ తన యావచ్ఛక్తితో నిరోధిస్తుంది.' అన్నారు డా॥ శ్యామ్‌ప్రసాదుముఖర్జీగారు నిన్న గోఖలేహాలులో.

* * *

డా. ముఖర్జీగారి అభిప్రాయాలు సర్వత్రా ఆమోదింపదగినవే. భారతస్వాతంత్ర్య సంపాదనవిషయంలో కాంగ్రెసువారవలంబిస్తూన్న వైఖరిని డా. ముఖర్జీగారు తీవ్రంగా విమర్శించారు. హిందూమహాసభకూడా కాంగ్రెసుతో బాటు దేశస్వాతంత్ర్యం కాంక్షిస్తున్నదని నెప్పుడూ దేశంఅంతటా ప్రజాభిప్రాయాన్ని రెచ్చగొట్టి స్వాతంత్ర్యాశయాన్ని నిర్లక్ష్యంగా చేస్తామన్నారు. కాని, యుద్ధప్రయత్నంలో తోడ్పడటం తప్పితే, స్వాతంత్ర్య సంపాదనకు హిందూ మహాసభ అవలంబించే కార్యక్రమం ఏమిటో తెలియచెప్పితే బాగుండేది గదూ!

వైస్రాయి కౌన్సిలుపునర్నిర్మాణము - శ్వేత పత్ర ప్రకటన

కౌన్సిలు నిర్ణయము నుత్రోసివేయుటకు వైస్రాయి కధికారమున్నది

కాంగ్రెసు సన్నిహితులు, ముస్లింలీగుసభ్యులు కౌన్సిలులో చేరిరని అమెరీగారి ప్రగల్భము

దేశరక్షణసంఘము నిర్వర్తించవలసిన విధులు

లండను, జూలయి 22:—

"యుద్ధము-ఇండియా" అను విషయమై ఒక శ్వేతపత్రమును అమెరీగారు బ్రిటిషు పార్లమెంటులో ప్రవేశపెట్టిరి. వైస్రాయి కార్యనిర్వాహక కౌన్సిలు పునర్నిర్మింపబడినట్లును, దేశరక్షణసంఘము (నేషనల్ డిఫెన్సుకౌన్సిలు) నియమింపబడినట్లును ఆ ప్రకటనలో కలదు.

వైస్రాయి కౌన్సిలుకు సమష్టిబాధ్యత యుండుననియు, అదిగాక ఒక్కొక్క సభ్యునికి అతనికి ఒప్పగింపబడిన శాఖకు సంబంధించిన ప్రత్యేకబాధ్యతయు నుండుననియు కౌన్సిలుయొక్క నిర్ణయములను త్రోసిపుచ్చుటకు వైస్రాయి కింతవరకున్న అధికారము పునర్నిర్మితమైన కౌన్సిలు విషయమునను ఉండుననియు రాజ్యాంగ చట్టముప్రకారము వారికున్న అధికారములను తగ్గించుటలేదనియు అమెరీగారు చెప్పిరి.

దేశరక్షణసంఘము సలహాసంఘమని వీరు చెప్పిరి. రాష్ట్రప్రభుత్వములు చేయు యుద్ధప్రయత్నములను కేంద్రప్రభుత్వము చేయు యుద్ధప్రయత్నములను సమన్వయ మొనర్చు సలహాలిచ్చుట ఈ సంఘము చేయవలసినపని.

వైస్రాయి కౌన్సిలులో కొందరు ముస్లింలీగుసభ్యులు, కాంగ్రెసుకు అత్యంత సన్నిహితు లగువారును చేరిరని అమెరీగారుచెప్పిరి.

శ్వేతపత్రము

లండను, జూలై 22:—

"భారత రాజప్రతినిధి కార్యవర్గమునను, కేంద్రప్రభుత్వ శాఖలందును మరి కొంతమంది భారతీయులకు స్థానము లీయవలెను. భారతదేశములో యుద్ధప్రయత్నములను వృద్ధిచేయుటకును, కట్టుదిట్టమొనరించుటకును ఈ చర్య గైకొనవలెను." అని భాషతకార్యదర్శి అమెరీగారు "భారతదేశము-యుద్ధము" అను శ్వేతపత్రమును పార్లమెంటువారి ఎదుట నుంచుచు చెప్పిరి. దీని ప్రకారము కార్యవర్గము విస్తరింపబడును. లా అండ్ సప్లయిశాఖలు కామర్సు అండ్ లేబరుశాఖలు వేరుచేయబడును. విద్య, ఆరోగ్యము, భూములు మూడును విడివిడి శాఖలుగ విభజింపబడును. సముద్రాంతర భారతీయులు అను శాఖ ఒకటియు, సమాచారము పౌరరక్షణ అను శాఖ లుండును. బ్రిటిషిండియాలోనూ, సంస్థాన పాలకులందును ప్రతిభావంతు లైనట్టియు, ప్రతినిధులైనట్టియు, భారతీయుల సహకారమును దేశరక్షణ సలహాసంఘమునందు రాజప్రతినిధి సమకూర్చుకొనగలిగెను. దీని ప్రకారము రాజ్యాంగవిధాన మేమియు మారకపోయినను విస్తరింపబడిన కార్యవర్గము శాసనసభకు బాధ్యురాలు గాకపోయినను ఇదివరకున్నట్టి ఐరోపియ అధికారవర్గ సమ్మేళనాధిక సంఖ్యాపాలనకు బదులు భారత ప్రజాప్రతినిధుల యుద్ధమంత్రివర్గము కలిగియుండును. కాంగ్రెసు, ముస్లింలీగు నిరాకరించినసందర్భమున ప్రస్తుతము ఈ సభ్యత్వముల నెంతవరకు ప్రజాప్రాతినిధ్యము గల విగ చేయగలమో అంతవరకు చేయబడును.

శ్వేతపత్రమునందలి మార్పులు

శ్వేతపత్రమునందలి మార్పులు ఒకవిధముగ యుద్ధయత్నములకు ప్రధానమైనవైనను రాజ్యాంగమార్పుల కెంతమాత్రము సంబంధించి లేవు. బ్రిటిషుప్రభుత్వము తన బ్రతుకుకే క్లిష్టమైన పోరాటములో నుండగ భారతదేశమునందు రాజ్యాంగసంస్కరణలు దుస్సాధ్యములని యుద్ధారంభమునుండి తెలుపుచునేయుండెను. పైగా అట్టి సంస్కరణకు దేనికైననూ భారతదేశమందలి ప్రధాన రాజకీయకక్షలకు ఐకమత్యము, సామరస్యము ఉండుట అవసరమని నొక్కివక్కాణించుటిమి. యుద్ధసలహా సంఘ నిర్మాణమునకు తన కార్యవర్గమును విస్తరించుటకు కేంద్రప్రభుత్వపాలనయందు ప్రజాభిప్రాయమును మన్నించుటకు గత వేసవియందు రాజప్రతినిధి వివిధ రాజకీయవర్గములతో సంప్రదింపులు జరిపియుండెను. ఆయన దెలిపిన సూచనలు అనంగీకారము లయ్యెను. ప్రజాప్రతినిధుల సహకారము తగినంతగ వర్గప్రాతినిధ్యముతో సహకన్పట్టినపుడు రాజకీ తాను సంసిద్ధుడనే అనియు, ద్వారము మూసియుండెననియు ఆతడు తెలిపియుండెను. యుద్ధయత్నముల సందర్భమున ప్రజాభిప్రాయమును మన్నించుటకు వైస్రాయి మధ్యమాసమున సర్వయత్నములు చేసెను. ప్రస్తుత భారతదేశములోని భిన్నాభిప్రాయములకు రాజీకు రుగునట్లు లేదు. ఈ వ్యక్తిగత ప్రతినిధులనా హ్వానించుటకు వారికి స్థానముల నిచ్చుటకుముందు రాజప్రతినిధి ఇతర కక్షులవారు ఎప్పటికైన దారికి వస్తురేమోయని 11 మాసములు వేచియుండెను. సహకారమునకు సంసిద్ధముగ నున్న కులములన్నిటికి తెగలకు సరియైన ప్రాతినిధ్యము దేశరక్షణ సలహాసంఘమునం దొసంగబడెను.

బ్రిటిషిండియా ప్రతినిధులు 22 మంది ఈ కౌన్సిలునందు గలరు. ఒక్క హైద్రాబాదు మినహా మిగిలిన సంస్థాన ప్రతినిధులు గలరు. యుద్ధవిషయములను పరిష్కరించుటకు ఆప్పుడప్పుడు సమావేశమై నపుడు పూర్తి అయినట్టియు, రహస్యమైనట్టియు యుద్ధవార్తలు వారి కెరిగింపబడును. కేంద్రరాష్ట్ర యుద్ధయత్నములకు సంధాన సంవాహక సంస్థగ పై సలహాసంఘము వ్యవహరించును. ఇట్టి సలహా సంఘ నిర్మాణము లప్పటి నుండియే కోరబడుచుండెను. దీనికి తోడు, సేనాధిపతి గూడా కేంద్ర శాసనసభల సభ్య సంఘమును ఏర్పాటుచేసి వారికి ఎప్పటికప్పుడు పరిస్థితుల దెలుపుటకు చర్య గైకొనుచున్నారు.

దేశరక్షణశాఖకు అదనపు కార్యదర్శిగా ఒక భారతీయుడు నియమించబడెను.

పైన తెలిపిన చర్యలవల్ల ఇండియాచేయుచున్న యుద్ధ ప్రయత్నములు ద్విగుణీకృతము కాగలదు. భారతీయులలో ఉత్సాహము పెరుగును."

శ్వేతపత్రము ప్రవేశపెట్టిన తర్వాత సర్ హూసాన్ గారు కౌన్సిలు పునర్నిర్మాణములో వైస్రాయిగారు చూపిన ఓపికకు వారిని ప్రశంసించవలెననిరి.

దేశరక్షణ సంఘము చేయవలసినపని

వైస్రాయిగారిన్ని నెలలనుండి ఇంత ఓపికగా ప్రవర్తించకపోయినచో కౌన్సిలు పునర్నిర్మాణము కొనసాగెడిది కాదని అమెరీగారంగీకరించిరి. "భారతదేశ ప్రజలలో అత్యధికసంఖ్యాకులకు ప్రాతినిధ్యము వహించగలిగిన దేశరక్షణ సంఘమును గూడ వారు నిర్మించిరి. రాష్ట్రప్రభుత్వములు సంస్థాన ప్రభుత్వములు చేయుచున్న యుద్ధప్రయత్నములను కేంద్రప్రభుత్వమున కెరిగించుట ఈ సంఘము చేయవలసిన ముఖ్యమైనపని" అని అమెరీగారు స్పష్టపరచిరి.

"భారతదేశము స్వపరిపాలనాధికారము పొందవలెనని ఆశించుచున్నవారికి ఈ స్వల్పమగు మార్పులవల్ల సంతృప్తి కలుగక పోవుటయు ఆశాభంగము కలుగుటయు సహజము కదా" అని కార్మికసభ్యులకు గార్డన్ మాక్డొనాల్డుగారడిగిరి.

అమెరీగారు:—సద్భావముగల భారతీయ ప్రముఖులకు వైస్రాయికి సన్నిహిత సంబంధము కల్పించుట మాత్రమే ఈ మార్పుల యొక్క ఉద్దేశ్యము. భారతదేశ భవిష్యత్తునందు పొందగల రాజకీయహోదాను ఇదివరకే స్పష్టముగా నిర్వచించితిమి."

లిబరల్ సభ్యులకు గ్రాహంవైటుగారు ఇట్లడిగిరి:— "ఇండియావిషయమున సభ్యుల అభిప్రాయములు బాగా తేటపడుటకై ఇండియా వ్యవహారములనుగురించి సభలో నీటికి మాటికిచర్చలు జరుగుచుండునట్లు చేసెదరా? అధినివేశదేశముల నాయకులు వచ్చినట్లుగానే భారతీయనాయకులుగూడ బ్రిటేనకు వచ్చి యుద్ధప్రయత్నములకు తోడ్పడునట్టి ప్రయత్నము గావింతురా?

అమెరీగారు:— మొదటిప్రశ్నలో తెలిపినట్లుచేయుట నాఅధికారములో లేదు. రెండవ ప్రశ్నలో తెలిపినట్లు చేయుమాటను గురించి ప్రస్తుతము యోచించుటలేదు.

కాంగ్రెసుముస్లింలీగు ప్రతినిధులు ఉన్నారా?

కార్మికసభ్యులగు పోలెన్సనుగారిట్లడిగిరి: "కాంగ్రెసు ముస్లింలీగులతో సంప్రతింపులు జరిగినవా? ఈ సంస్థల ప్రతినిధులు వైస్రాయి కార్యనిర్వాహక కౌన్సిలులో చేరినారా?"

అమెరీగారు:—కాంగ్రెసు ముస్లింలీగుల సహకారముకొరకు వైస్రాయిగా రాసంస్థలతో కొన్నిసెలలుతరబడి రాయబారములు సాగించిరి. ముస్లింలీగు సభ్యులను, కాంగ్రెసుకు సన్నిహితులగువారును వైస్రాయి కౌన్సిలులో ఇప్పుడు వున్నారు.

కౌన్సిలు సభ్యులకు సమష్టి ప్రత్యేకబాధ్యత

కౌన్సిలు సభ్యులకు సమష్టి బాధ్యతతో పాటు తమ కొప్పగింపబడిన శాఖలను నిర్వహించవలసిన ప్రత్యేక బాధ్యతగూడ ఉండునని స్టాన్లీరీడ్ గారికి అమెరీగారు జవాబు చెప్పిరి.

రషియా-జర్మనీ యుద్ధ ఫలితము గాను రషియా-బ్రిటేను మైత్రిఫలితముగాను కాంగ్రెసు వైఖరిలో మార్పులేగినదా అని రత్బోనుకన్య అడిగిన ప్రశ్న చర్చకు సంబంధించినది కాదని త్రోసివేయబడెను.

వైస్రాయిగారి వీటో అధికారము

పునర్నిర్మితమైన కౌన్సిలుయొక్క నిర్ణయములను త్రోసివేయుటకు వైస్రాయిగారికిప్పటివలె అధికారముండునా అని అడుగగా రాజ్యాంగ చట్టము ప్రకారము వైస్రాయికి గల అధికారములను ఇప్పుడు తగ్గించుటలేదని అమెరీగారు చెప్పిరి.

అమెరీగారి వివరణము

లండను, జూలై 22:—

అమెరీగారిట్లు వివరించిరి:—

"ఇప్పుడు వైస్రాయి కౌన్సిలులో చేరిన భారతీయ ప్రముఖులు గొప్ప సమర్థులు అనుభవజ్ఞులు. వీరి సాటివారు భారత దేశములోనే గాక ఇతర దేశములలోను చాలా కొద్దిమంది మాత్రమే ఉన్నారు. ఇంతవరకు వలె గాక దేశభక్తి గల భారతీయుల సహాయ సంపద నెక్కువగా వుపయోగించి భారత దేశ కేంద్ర ప్రభుత్వమును బలపరచుటకు పూనుకొంటిమి.

ఇప్పటిమార్పుల గొప్ప ప్రాముఖ్యం

తత్ఫలితముగా జరిగిన మార్పులమూలంగా భారతరాజ్యాంగము యొక్క స్వరూపము మారకపోయినను ఆచరణలో మాత్రము భారతీయ ప్రముఖులకు యెక్కువ అధికారములు లభించగలవు. భారతదేశ పరిపాలనను సంపూర్ణముగా భారతీయుల చేతులలో నుంచుటకు సిద్ధముగా నున్నట్లు తాను చేసిన ప్రకటనను సఫలపరచు సత్సంకల్పము బ్రిటేనకు ఉన్నదనుటకు ఈ మార్పులు తగిన నిదర్శనము.

దేశరక్షణసంఘము

వైస్రాయికోరిన అంశములను చర్చించి సలహాయిచ్చును. సమావేశానంతరము సంఘసభ్యులు తమ రాష్ట్రములకుపోయి అచ్చటి ప్రభుత్వాధికారులతో సంప్రతింపులు సలిపెదరు. రాష్ట్రప్రభుత్వములతోను, రాష్ట్రసంస్థాన వర్గకు పారిశ్రామిక ప్రముఖులతోను కేంద్రప్రభుత్వము తరపున ఈ సంఘ సభ్యులు సంబంధము కలిగియుందురు. యుద్ధప్రయత్నము ద్విగుణీకృతముగా కొనసాగుటకును ఒక క్రమమార్గమున నడచుటకును ఇంతకన్న మంచిఏర్పాటు అసంభవము.

వైస్రాయి కౌన్సిలులోను (కార్యనిర్వాహకకౌన్సిలు) దేశరక్షణసంఘములోను మనలభారతీయ ప్రతినిధులు దేశమును రక్షించవలెనను, దేశభద్రతకు పాటుపడవలెను, అను ఆదుర్దాతో వ్యవహారములు సాగించుట కలవాటుపడి, తమలోతమకుగల సంఘవిభేదములను పార్టీ విభేదములను విస్మరింతురు. ఇండియాకు అతి విషమమును సమస్యగా పరిణమించిన సాంఘిక మనస్పర్థలు ఈవిధముగా తొలగిపోయి అన్ని సంఘములవారు ఏకమై పనిచేయుటకు వలసిన మనస్తత్వ మేర్పడును."

ప్రధాని తనిఖీ

చర్చిలుగారు స్కాట్లండులో విమానదాడిరక్షణ ఏర్పాటులను తనిఖీచేయుట. వీరిలో గ్లాస్గో లార్డు ప్రావోస్టుగా రన్నారు.

ఇంగ్లాండుకు అమెరికా ఋణము

42½ కోట్ల డాలర్లు

పత్రముమీద నిన్న సంతకము చేయబడెను

కామన్సు సభలో ప్రకటన

లండను, జూలై 22:—

అమెరికాప్రభుత్వము ఇంగ్లాండుప్రభుత్వానికి 42½ కోట్ల డాలరులను నూటికి సాలుకు 8 చొప్పు వడ్డీరేటుతో అప్పుగా యిచ్చుటకు ఒప్పుకొన్నది. నిన్న సోమవారంనాడు పత్రముమీద సంతకములు చేయబడెను.

అమెరికాప్రెసిడెంటుయొక్క అనుమతితో యీ మొత్తము అమెరికాలోని నీకన్ ట్రక్షను కార్పొరేషనువారు ఇచ్చుచున్నారు.

అమెరికాప్రభుత్వం ఇప్పుయిచేయుచున్న యుద్ధసామగ్రికి అనగా, ఆయుధములు చట్టము రాక పూర్వము ఏ యుద్ధసామగ్రికోరకై ఇంగ్లండు ప్రభుత్వం అమెరికాకు ఆర్డర్లు యిచ్చెనో ఆ సరకులకై అమెరికాను పైకం చెల్లింపగల్గు నిమిత్తం ఇంగ్లండుకు యీ మొత్తం అప్పుగా యివ్వబడునదైనది.

అమెరికాలో కొన్ని బ్రిటిష్ భీమాకంపెనీలు కలవు. ఈబ్రిటిష్ భీమాకంపెనీలతాలూకు హామీపత్రములు వాటాపత్రములు, కొన్నిపై జెప్పిన ఋణదాతలకు హామీగా యివ్వబడినవి. ఈ పత్రములకు సంబంధించిన శ్వసహారములను కంట్రోలుచేయుటకై సదరు ఋణదాత కంపెనీయొక్క కార్యనిర్వహణాధికారవర్గంలో మార్పులు చేయబడలేదు.

పై జెప్పిన ఋణము 15 సం॥లలో తీర్చినము చేయబడవలెను. కాని 15 సం॥ లగడచినతోడనే మొత్తములో మూడింట రెండువంతులభాగమును బ్రిటిష్‌వారు చెల్లించితే ఆఋణమును పూర్తిగా తీర్చుటకు వారికి 5 సంవత్సరములగడువు కోరితే యివ్వబడును.

ఈ విషయము నేడు కామన్సుసభలో బ్రిటిషు ప్రధానమంత్రియగు సర్ క్విన్సులీ వుడ్డుగారు చెప్పిరి.

ఈ ఋణపత్రములోని షరతులను చదివి చూస్తే ఇంగ్లాండుకు అమెరికా ఎంతమేరకు సాయం చేయబూనుకొన్నదో విదితము కాగలదు. ఈ ఋణము తీర్చునమయమున ఖజానాశాఖవారికి కొన్ని ప్రత్యేకావసరాధికారములు ఉండవలెను. ప్రస్తుతం కొన్ని యుద్ధావసరాధికారములు ఇవ్వబడియున్నవి గాని యుద్ధానంతరం అధికారములుండవు. అప్పుడు వేరేప్రత్యేక శాసనాధికారములు కావలసియుండును. అందువల్ల ఇప్పుడొక చట్టమును యీ ఋణ తీర్మాన విషయమై శాసింపవలసియున్నది. రాబోవు వారంలో జరిగే 4వ పార్లమెంటు సమావేశదినమునాటికి యీచట్టము శాసింపబడవలెను. ఈ ఋణమును రీకన్‌స్ట్రక్షను ఫైనాన్స కార్పొరేషను యిచ్చుటకు ప్రెసిడెంటు రూజువెల్టుగారు 10-6-41 తేదీని ఆమోదించిరి.

బ్రిటిషువారు తమవద్దనున్న అమెరికను డాలరులపత్రములను అమ్ముకొని అమెరికాకు పైకం చెల్లింపనక్కరలేకుండా, యీపైకం బ్రిటిషువారికి అప్పుగా యివ్వబడుచున్నది అని అమెరికాప్రభుత్వం ప్రకటించినది.

ఈ ఋణమును యిచ్చుటకై ఈ క్రింద చెప్పబడిన నాటాపత్రములు హామీపత్రముల ఋణదాతలవద్ద ధరావతుగా ఉంచబడినవి:—

న్యూయార్కు స్టాకుఎక్స�ేంజ్ వ్యాపారంలో భాగస్వామ్యం కలిగిన అమెరికా సంయుక్తరాష్ట్రముల వ్యాపార సంఘముల తాలూకు 2050 లక్షలడాలరులకిమ్మతుగల హామీపత్రములున్ను యునైటెడ్ స్టేట్సు కార్పొరేషన్సు తాలూకు 1150 లక్షల డాలర్లు కిమ్మతుగల పత్రములున్ను, అమెరికాలోనున్న బ్రిటిషు 41 భీమాకంపెనీల తాలూకు 1800 లక్షల డాలర్లు కిమ్మతుగల వాటాపత్రములున్ను ధరావతుగా ఉంచుటని యీ ఋణము యివ్వబడినది. ఈ హామీపత్రముల విషయమై ప్రత్యేకంగా వ్యవహారయోగ్యతను వహించుటకై అధికారవర్గంలో మార్పులు లేవు.

అమెరికాలోని పై జెప్పిన బ్రిటిషు భీమాకంపెనీల తాలూకు ఆదాయములు కూడా ఋణదాతలైన సదరు కరస్పాండెంట్సు స్టేట్సు కార్పొరేషనువారికే యిచ్చివేయబడు మంటివలెను. ఈ 41 బ్రిటిషు భీమా కంపెనీల తాలూకు ద్రవ్యము అమెరికా సంయుక్త రాష్ట్రములలోనే కమరగలదు 20 కోట్ల డాలర్లగరకు అమెరికను బ్యాంకులలో పెట్టుబడి పెట్టబడి యున్నది. పైకితిగా ధరావతుగా యివ్వబడిన మొత్తములు అమెరికాలోని మేజరులు రిజర్వు బ్యాంకులలో నిలువయుంచబడును. సదరు 41 బ్రిటిషు భీమా కంపెనీలకు సాలీనా ఆదాయము సరాసరి 360 లక్షల డాలరుల కరకు కలదు. గత 5 సం॥ల నుండి యిదే ప్రమాణంలోనే ఆదాయం ఉంటూ ఉన్నది. ఈ మొత్తమంతయును ఇకముందు ఋణదాతలకు యిచ్చివేయబడుచుండును వడ్డీకిందను, అసలుకిందను జమకట్టుకొనబడుచుండును. వాగ్దానం చేయబడిన ఋణ మొత్తము మాసం 1 కి 10 కోట్ల డాలరుల చొప్పున యివ్వబడును.

సదరు 41 బ్రిటిషు భీమాకంపెనీల ఆదాయమును ఏటేట జమకట్టు చుండేయెడల ఋణమును 15 సం॥లలో తీర్చివేయుటకు సాధ్యమగును.

మాస్కో విమానదాడి వివరములు

కీవునగరము జర్మనులవశము కాలేదు

నవాగ్రాడు వాలింస్కువద్దను, స్మాలెంస్కువద్దను ఇంకను పోరాటం జరుగుచునేయున్నది

87 జర్మనువిమానాలు జూలై 22 తేదీని పడగొట్టబడెను

స్కోపువద్దను, పోలోస్కు నెవెలువద్దను స్మాలెంస్కువద్దను, నవాగ్రాడు వాలెంస్కువద్దను ఇంకను పోరాటం జరుగుచున్నదని రష్యనులు ప్రకటించిరి.

మంగళవారంరాత్రి మాస్కోనగరంమీద తిరిగి రెండవమారు జరిగినది. రాత్రి 10-10 గంటలు మొదలు 3-20 గంటలవరకు 5 గంటల 10 నిమిషములకాలము జరిగెను. రష్యను విమానములు, రష్యను ఫిరంగులు జర్మనువిమానములను రాకుండా అరికట్టినవి. ఒకఆస్పత్రి మీద బాంబులుపడి రోగులశాలయొకటి ధ్వంసమైనది అని రష్యనులు ప్రకటించిరి.

రష్యనుప్రభుత్వ మంత్రివర్గ సమావేశమందిర మైన క్రెమ్లిను మందిర సమీపములో బాంబులు వేయబడెనని జర్మనులు ప్రకటించిరి.

నవాగ్రాడు వాలింస్కునుండి రష్యనుసేనలు వెనుకకుమరలెను

లండను, జూలై 23:—

జర్మనుసేనలు లెనిన్‌గ్రాడువైపుకు, మాస్కోవైపుకు, కీవునగరంవైపుకు పోవుచుండుటవల్ల వారిని అడ్డగించుటకు రష్యనులు అతిశీఘ్రకరంగా పోరాడుచున్నారు. నీపరు నదివద్ద (వైటురష్యావద్ద) ఉన్న రష్యనుసేనలను చుట్టుముట్టి బంధించవలెనని జర్మనులు ప్రయత్నించుచున్నారు. క్రొత్తగావచ్చిన రష్యను ప్రకటనబట్టి యూక్రేనులోనిరష్యనులు నవాగ్రాడు వాలింస్కువద్దనుండి వెనుకకు మరలిరి. 1938 సంవత్సరమునాటి రష్యా సరిహద్దులోనున్న జిటా అమిరువద్దకు చేరినవి. ఇది యూక్రేను ముఖ్యపట్టణమైన కీవునగరానికి 85 మైళ్లలో నున్నది.

మాస్కో, జూలై 23:—

రష్యనుప్రకటన:-మాస్కోనగరంమీదకు మంగళవారంరాత్రి 10-10 గంటలకు జర్మను విమానములుదాడిపెడలెను. తెల్లవారుజామున తిరిగి 3-20 గంటలకు తిరిగి భీభత్సనాదములు చేయబడెను. 15 జర్మనువిమానములు పడగొట్టబడెను. జనులు నివసించు కొన్నియిండ్లపై బాంబులుపడి మంటలుపుట్టెను. కాని ఆర్పివేయబడెను. పైకిస్థావరములకు వేనికిని దెబ్బతగులలేదు.

ఒక ఆస్పత్రిలోని రోగులశాలపై బాంబులుపడి మంటలేచి నష్టము చాలా కలిగెను.

ఈ విమానదాడిలో 150 జర్మను విమానములు పాల్గొనెను. రెండవ విమానదాడికూడా మొదటివిమానదాడివలెనే విఫలమయ్యెను. క్రిందనున్న రష్యను ఫిరంగులున్ను రష్యను విమానములున్ను జర్మను విమానములను మాస్కోమీదకు రానీయలేదు.

జర్మనువిమాన నష్టం

మాస్కో, జూలై 22:—

జూలై 22 తేదీని 87 జర్మను విమానములు పడగొట్టబడెను. రష్యను విమానములు 14 నష్టమైనవి.

ఫిన్లండువద్ద యుద్ధం

ఉత్తరమున ఫిన్లండువద్ద లడోగాసరస్సు ప్రాంతమున పెట్రోజావోస్కువద్ద యుద్ధము జరుగుచున్నది. ఈ ఊరిపేరు ఇదే మొదటిసారిగా యిప్పుడు పేర్కొనబడినవి.

మాస్కోపై గతరాత్రి జరిగిన రెండవ విమానదాడిలో 15 జర్మను విమానములు పడగొట్టబడెను.

జూలై 21 తేదిని విమానయుద్ధములో 32 జర్మనువిమానాలు రష్యను విమానాలచే పడగొట్టబడెను. 8 రష్యనువిమానాలు నష్టమైనవి.

మాస్కో విమానదాడి

మాస్కో, జూలై 22:—

మాస్కోనగరంమీద జరిగిన మొదటి విమానదాడిలో మాస్కోనగరమునకు కలిగిన నష్టము అత్యల్పము. క్రిందనున్న విమానశత్రుఫిరంగులు రాత్రి ప్రయోగచుసేయుండెను. ఈ ఫిరంగిగుండ్లు ఆకాశంలో పేలుచు ఆకాశమంతయును అగ్నిగోళకాంతులతో ప్రకాశించెను. చాలా విచ్చుబాంబులు వేయబడెను కాని చాలా మేడలమీద కాపలాభటులను ఉంచుటవల్ల మంటలు వెంటనే ఆర్పివేయబడెను. కొందరు ఆంగ్లేయులు నివసించు చుండిన భవనములోనివారు మంటలను ఆర్పివేయుటకు తోడ్పడిరి.

క్రెమ్లిను మందిరసమీపములో బాంబులు పడుట

బర్లిను, జూలై 22:—

జర్మను ప్రకటన:—

రష్యనులు రుమేనియా ముఖ్యపట్టణమైన దుఖారెస్టుమీదను ఫిన్లండు ముఖ్యపట్టణమైన హెల్సింకిమీదను బాంబులను వేయుటవల్ల అందుకు ప్రతీకారంగా మాస్కోనగరంమీదను క్రెమ్లిను మందిర సమీపంలోను జర్మను విమానములు బాంబులువేసెను. అందువల్ల పెద్దమంటలు పుట్టెను. అచటి ప్రభుత్వవర్గ కార్యాలయములను ప్రజలకు నీటిసప్లయి విద్యుచ్ఛక్తి వగైరా సప్లయిలుచేయు యంత్రప్రతిష్ఠాపనలు గల భవనములు నాశనము చేయబడెను. లేదా ఎక్కువగా దెబ్బతీయబడెను.

రష్యనుసేనలను ఛేదించుకొని జర్మను సేనలు ముందుకు పోగల్గినవి. చెల్లాచెదరైన రష్యనుసేనలు చిన్నచిన్న ముఠాలుగా అక్కడక్కడ నాయకత్వం లేకుండా ఉన్నవి. ఈ విధంగా చెదరిన రష్యను సేనలను జర్మనులు తూపుమాపుచున్నారు.

స్మాలెంస్కు-కీవు నగరాలు

లండను, జూలై 22:—

స్మాలెంస్కు నగరమింకను రష్యనులకే మందే యున్నదని అమెరికను అసోసియేటెడు ప్రెసుయొక్క మాస్కో విలేఖరి తెలియజేయుచున్నాడు. దక్షిణమున యూక్రేను సరగణాలోని ముఖ్యపట్టణమను కీవు నగరం జర్మనులచే ఆక్రమింపబడెననుటకు తగిన ఆధారము అవకాశము లేదు.

రష్యను ప్రకటన

మాస్కో, జూలై 22:—

రష్యను ప్రకటన స్మాలెంస్కువద్దను, యూక్రేనులోని నవాగ్రాడు వాలెంస్కువద్దను ఉత్తరమున పోలోస్కు నెవెలువద్దను తీవ్రయుద్ధం ఇంకా జరుగుచునే యున్నది.

జర్మను ప్రకటన

బర్లిను, జూలయి 23:—

జర్మను ప్రకటన:—

మంగళవారంరాత్రి పెద్ద జర్మను విమానదళములు మాస్కోనగరంలోని ముఖ్యమైన సైనిక స్థావరములమీద బాంబులువేసెను. మొదటి విమానతరంగము బాంబులవేయగా చాలా పెద్దమంటలు పైకి లేచెను.

రష్యను ప్రకటన

కొలది జర్మనువిమానాలు నగరంమీదికి రాగల్గెను. బాంబులనువేయగా కొన్ని ఇండ్లనుండి జనులు మరణించిరి. గాయపడిన వారుకూడా కొన్ని వేలజనులు కలరు. నగరంలోని పహరాదళములు, అగ్ని నిర్వాపణదళములు చాలా చురుకుగా పనిచేసి మంటలను ఆర్పివేసెను. వారిని స్థానికులు అభినందించెను

జపానులో బ్రహ్మాండమగు సైనిక సమీకరణము

వారమురోజులలోగా ఇండో-చైనాపై విజృంభించవచ్చును

బ్రిటనుకు చేసిన వాగ్దానములు చెల్లవు

బ్రిటెను అమెరికాలు సంపూర్ణమగు ఐకమత్యముతో చర్యతీసికొనును

రేడియో తంతివార్తలను జపాను నిషేధించుట - రూజ్వెల్టుగారి ప్రకటన

విదేశాంగ విధానం మారదు!

టోకియో, జూలయి 23:—

పూర్వ విదేశాంగమంత్రి యగు మట్సుడోకా గారనుసరించుచున్న విదేశాంగవిధానమునకును, తా మనుసరించుచున్న విదేశాంగవిధానమునకును భేదముండదని క్రొత్త జపాను విదేశాంగమంత్రి యగు టాయోడో గారు చెప్పిరి.

బ్రిటనుకు చేసిన వాగ్దానము చెల్లదు

ఇండో-చైనాపై విజృంభించు ఉద్దేశ్యము లేదని బ్రిటిషు రాయబారియగు క్రెయిగారికి అసందిగ్ధముగా మాట యిచ్చిన జపాను సహాయ విదేశాంగమంత్రియగు ఓహాషీ గారు రాజీనామా యిచ్చిరి. వారిస్థానేకుమాయిచిటి మొటోగారు నియమింపబడిరి.

లండను, జూలై 22:—

జపాను క్రొత్తమంత్రివర్గము మితవాద తత్వముకలదనియు, క్రొత్తయుద్ధము లోనికి దిగదనియు ఇంతవరకుండిన ఆశలిప్పుడు తగ్గిపోవుచున్నవి. జపాను ఏదో పెద్ద యెత్తు ఎత్తుచున్నదనియు,త్వరలోనే ఇండో-చైనాపై దండయాత్ర ప్రారంభించుననియు దూరప్రాచ్యమునుండి వార్తలువచ్చుచున్నవి.

టోకియో, జూలై 22:—

నేడు జరుగవలసిన పత్రికా విలేఖరుల సమావేశమును జపాను ప్రధాని కొనాయి గారు రద్దుచేసిరి.

జపానులో సైనికసమీకరణం

జపానులో సైన్యములో పనిచేయుటకు చాలమంది నిపిలిపించుచున్నారు. సైన్యము విపరీతముగా వృద్ధి చేయబడుచున్నది.

సుమితా-డీకాక్సు సంభాషణలు

హానోయి, జూలై 22:—

ఇండో-చైనాలో జపానుసైనిక ప్రతినిధి వర్గ నాయకులగు సుమితాగారు ఇండో-చైనా గవర్నరు జనరలగు డీకాక్సుగారితో నేడు మాట్లాడిరి. లేపు మరల సంభాషణలు జరుగును.

7 రోజులలో జపానువిజృంభణము తప్పదు

లండను, జూలై 23:—

న్యూస్ క్రానికల్ పత్రికలో సర్ నార్మన్ బార్లెటు గారిట్లు వ్రాయుచున్నారు:—

"ఇండో-చైనాలో క్రమక్ సముద్రశాఖలోను, ఇతరచోట్లను గల ముఖ్యమగు రేవుస్థలములను పట్టుకొనుటకుగాను జపాను ఒకవారముదినములలోనే యుద్ధము ప్రారంభించునని లండనుకు వార్తలు వచ్చుచున్నవి.

బ్రిటెను అమెరికాలతో కలసి తాయిలాండు వ్యవహరించుచున్నదని జపాను ఆరోపణ చేయుచున్నది.

దూరప్రాచ్యములో జపాను విజృంభణమును ఎదుర్కొనుటకు విధమునుగురించి బ్రిటెను అమెరికా సంయుక్త రాష్ట్రములకు సంపూర్ణమైన ఒడంబడిక కుదిరినది.

రూజ్వెల్టుగారి ప్రకటన

వాషింగ్టను, జులయి 23:—

రేడియో మూలకమును తంతిమూలకమును అగువార్తలను నిరోధించునధికారము వహించుటకు జపానుప్రభుత్వము నిశ్చయించినట్లు రూజ్వెల్టు గారు ప్రకటించిరి. జపాను త్వరలో యుద్ధమునకు దిగుటకిది సూచనయాయని పత్రికా విలేఖరులడుగగా వారేమియు చెప్పలేదు. జపాను ప్రభుత్వచర్యకు ప్రాముఖ్యమున్నదా అని అడుగగా ఉన్నదనిరి.

బ్రిటెను జాగ్రత్తగా ప్రవర్తించెను

సింగపూరు, జులయి 23:—

"ఇండో-చైనాపై బ్రిటిషుసైన్యముదాడి చేయలునని జపాను చెప్పుచున్నది. తాను ఇండో-చైనాపై దాడి చేయలుటకు సాకుగా ఈ మాట చెప్పుచున్నదేగాని ఈ మాటలో కొంచెముగూడ సత్యములేదు. ఇండో-చైనా తన స్వాతంత్ర్యమును నిలుపబెట్టుకొనుటలో సహాయపడుటయే బ్రిటెను ఉద్దేశ్యము

"పీ" వ్యాపకము

(88)

న్యూయార్కులో విమానములు "పీ" రూపమున ఎగురుట

టర్కీలో జర్మనులు "పీ" గుర్తును తుడిచివేయుట

న్యూయార్కు, జూలై 23:—

ఇవాళా ఆరు పెద్దఅమెరికను ఏర్లైను విమానములు న్యూయార్కుమీద "పీ"అక్షర రూపముగ ఏర్పడి ఎగిరినది. ఆకాశమున ఇదే మొదటి పీ ప్రదర్శనము. ఆవిమానములు మండ్ హాట్టన్, బ్రూక్లిన్, క్వీన్సు బర్గ్ పొడుగున ఎగిరినవి. కేవలం బ్రిటిషు విజయ ప్రచారాలకేగాక, దేశరక్షణకు అల్యూమినియం సమకూర్చు ఉద్యమమునకు ప్రోద్బలం కలిగించడానికి అవి ఎగిరినవి. వార్తలు తెలుపుటకుముందు, ముగిసినమీదట ఇండియానపాలిస్ రేడియో "పీ" అక్షరగుర్తును (...—) ప్రయోగించుచున్నది.

టర్కీలో వ్యాపకము

లండను, జూలై 23:—

పీ ప్రచారము టర్కీకికూడా వ్యాపించినదని అమెరికను రేడియో విలేఖరి మార్టిన్ అగ్రాడ్ స్కీ తెలుపుచున్నాడు. ఇస్తాంబూలులో ఎక్కువమంది శరణార్థులు ఉన్నారు. అందువల్ల యెక్కడబట్టినా "పీ" వ్రాయబడినవి. జర్మను రాయబారకార్యాలయము, జర్మను కాబలేటు, జర్మను పుస్తక దుకాణాలమీద గూడా మిత్రమండలి పక్షపాతులు "పీ" గుర్తును వ్రాసిరి.

ఇంగ్లీషు, ఫ్రెంచి భాషలలో విక్టరీ(విజయము) అనిన్నీ జర్మనుభాషలో వెర్లోరెన్ (వోడిపోయిరి) అని వ్రాసిరి. జర్మనులు ఆ గుర్తులను త్వరగా తుడిచివేసిరి, అందువల్ల బర్లిన్లలో నాజీప్రచారకులు అది తమ గుర్తు అని అన్నారుగాని నిజంగా అలాభావిస్తున్నారా అని సందేహం.

ఇస్తాంబూలులో తలదాచుకొన్నవారు, మిత్రమండలిపక్షం టర్కులు కుడిచేతి రెండు వేళ్ళను చూపి, పీ గుర్తుగాచేసి వందనములు చేసుకొనుచున్నారు.

జోహాన్సుబర్గు, జూలై 23.—

పీ సంజ్ఞ తమదిగా చేసుకొనవలసినదని దక్షిణాఫ్రికా వారికి ఫీల్డుమార్షలు స్మట్సు గారు విజ్ఞప్తిచేసిరి.

ఇండో-చైనాలో ఫ్రెంచి అధికారుల బలము తగ్గునట్లు చేయుపనులకు బ్రిటెను పూనుకొనలేదు. ఆదేశముతో సామాన్యమైన వర్తకసంబంధము మాత్రము కలిగియున్నది. జపాను చెప్పినట్లు వినవలెనని విచీ ప్రభుత్వము డీకాక్సుగారికి ఉత్తరువులు పంపుచున్నట్లున్నది. కాని డీకాక్సుగారు వాటిని పాటించక ధైర్యముతో ప్రవర్తింతురని బ్రిటిషువారు ఆశించుచున్నారు." అని సింగపూరులోని బ్రిటిషు రేడియోస్టేషను ప్రకటించెను.

పాకిస్థాను పనికిరాదు

(88)

ముస్లిం - బ్రిటిషుకుట్ర ఖండింపబడుట

డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీ ప్రసంగం

చెన్నపురి, జూలై 23:—

హిందూమహాసభాధ్యక్షులు డా॥ శ్యాంప్రసాద ముఖర్జీగారు నిన్నసాయంత్రం గోఖలేహాలులో హిందూమహాసభ ఉద్దేశ్యములగూర్చి ఉపన్యసించిరి.

శ్రీ శ్యాంప్రసాద్ ముఖర్జీగారు ప్రసంగవశమున నిట్లు చెప్పిరి:—మధుర సమావేశానంతరము ఏడుమాసములు గడచినవి. పశ్చిమ ఖండములందు మిత్రులు శత్రువులు, శత్రువులు మిత్రులు అగుచున్నారు. రష్యాపై జర్మనీ యుద్ధప్రకటన గావించినంతనే అంతవరకు వారిపాడ గిట్టని బ్రిటిషువారు తమ హితవునకు సరిపడినంతవరకు, హిట్లరును కూలద్రోయుటకు రష్యానొక ఆయుధముగ ఉపయోగించుకొన మిత్రత్వము ప్రకటించిరి. అటువంటిరష్యాయే మిత్రమైనపుడు భారతీయులు ఏమి తీసిపోయిరి? ఇంతకు మిత్రత్వముకాదు. శత్రుత్వముకాదు. తమకు అవసరమైనంతవరకు మిత్రులు తమ శ్రేయమునకు వ్యతిరేకమైనపుడు శత్రుత్వము ప్రజాస్వామ్యము అని ఏమేమో మాటలు చెప్పవారేగాని అధికారమును మనసార వీడుటకు వారి కిచ్ఛలేదు. భారతస్వాతంత్ర్యము ఇక ఇవ్వక తప్పదురా బాబు-అని వారికి నచ్చునటుల ప్రజాభిప్రాయమును మనము కూడగట్టుకు రావలెను.

ఇందుకు మనలోని మన విభేదములే కారణములు. కాంగ్రెసు అవలంబించిన రాజనీతి ఏమియు ప్రశంసనీయముగలేదు. తాము హిందువుల హక్కులను రక్షింపరు. శాసనసభలు పీడరు. తాము చెయ్యరు, ఇంకొకరిని చెయ్యనివ్వరు. అహింసాయుత పోరాటమునకు లొంగువారెవరు? అంతఃకలహములు రేగినపుడు,శత్రువుపైకి వచ్చుచున్నపుడు అహింస అని ఊరకొనగలమా? మహాత్మునిపై ఒక దుండగీడు వచ్చిపడిన అహింసకబుర్ర పని ఆయనకు తెలియగలదు. సీతాదేవిని రావణుడు ఎత్తుకుపోయినపుడు రాముడు "అహింస" అని ఊరకొని తనభార్యను వదలుకొని యుండలేకపోయినాడా? అతడు చేతకాని వాడా? తెలియని వాడా? ఈ అహింసా సిద్ధాంతము మన హిందూమతమునకు వ్యతిరేకము. వాస్తవిక జగత్తు నందుండు వారెవ్వరును దీనిని అవలంబించి శత్రువుల జయింపలేరు. ధైర్యముతో, తగిన బలముతో శత్రువు నెదిర్చినపుడే ఆత్మరక్షణ జరుగగలదు. ఇందుకు హిందువులు సైనిక శిక్షణము పొందుట అవసరము. ప్రభుత్వసేవలో తగినంతమంది హిందువులుచేరుటలేదనిన్నీ అంగుళము తగిన ఏర్పాటులు, అవకాశములు కలిగించిన, వేలకొలది లక్షలకొలది యువకులు సైన్యమున చేరగలరని ధీమాతో నేను చెప్పగలను.

దేశమునందు అంతఃకలహములు చెలరేగినవి. డక్కా, అహమదాబాదు, బొంబాయి నగరములందు ఒక పన్నాగముపై ఈ తదంగము నడుచుచున్నది. హిందువులు దీనికి కట్టుబాటులో ఎదుర్చవలెను. కొన్నిచోట్ల ఇందుకు ప్రభుత్వములే అండగ నున్నవి ఇప్పుడు ఆంగ్లో-ముస్లిం పరిపాలన సాగుచున్నది. 75% హిందువులపై వీరి పరిపాలన చలాయించుచున్నారు. కాంగ్రెసుఉన్న అధికారమును చేజిక్కించుకొని మరింత అధికారమునకై పని చేయవలసినది. కాని కీకారణ్యములబట్టిపోవుట కోవిదలకుణమా? రాజేంద్రప్రసాద్ వంటివాడు బీహారులో హిందువులే తప్పుచేసిరని బాధ్యతారహితముగ బాధ్యత గల నాయకుడు తెలిపియుండిన, జరిగిన, జరుగుగల ప్రమాదము నాయన ఊహించెనా? హిందూ సంఘీభావతకు కాంగ్రెసు పెరచుచున్నది. ఇంతదనుక దేశములో రాజకీయాభివృద్ధికి కాంగ్రెసు చేసిన సేవ ప్రశంసింపదగినదే. హిందూసంఘ పునర్నిర్మాణమునకు, స్వాతంత్ర సిద్ధికి ఆర్థిక తరుణోపాయమునకు వాస్తవిక విధానమునకు ప్రజలు హిందూ మహాసభలో చేరినవాడే హిందూ మహాసభ ఏమైనను చేయగలదు.

రాజప్రతినిధి కార్యవర్గమునందు అల్పసంఖ్యాకులయిన ముస్లిములకు సమానస్థానము లివ్వబడినవి. ఈ కార్యవర్గమునందు ఏదో కొంత మంది వ్యక్తులకు పదవు లివ్వబడినంతమాత్రమున అల్ప సంతోషులేమైన మురియవచ్చునుగాని ఇట్టి పదవులతో మనకు స్వాతంత్ర్యమురాదు. ప్రజలలో పలుకుబడి సంపాదించవలెను. బ్రిటిషువారు గౌరవనీయమైనట్టియు, సమానహోదానిచ్చునట్టియు రాజీకివచ్చినపుడే భారతీయులు పంథి కొడంబడుదురు గాని లేనిచో పోరాటము నాపువాగు, కాదు. భారతజాత్యైకతకు భంగముకలిగించునట్టియు, కేంద్రమున బలమగు ప్రభుత్వమునకు విరుద్ధమైనట్టియు జిన్నాగారి పాకిస్థానము గాని, సంకీకిందర్ గాని మరియొక స్కీముగాని అంగీకరింపజాలము. కేంద్రమునందు బ్రిటను చెప్పినటులగాక మనము మనవిధానమును స్వయముగ నిర్ణయించుకొని అధికారము కలిగియుండవలెను. అట్టి అధికారసాధనకు ప్రతిస్త్రీకి యు హిందూమహాభ్యున్నతికి యథోచితముగ తోడ్పడవలెను అనిరి.

శ్రీ యు. రామప్పగారి అభివందనములతో సభ ముగిసెను.

క్రీ॥ శే॥ భువనగిరి బుచ్చి వరదేశి సోమయాజులు గారు

గుంటూరు, జూలై 22:—

బ్రహ్మశ్రీ భువనగిరి బుచ్చివరదేశి సోమయాజులుగారు గుంటూరు సబుకోర్టుసమాస్తా ఈ 16 తేది తమ స్వగృహమున గుంటూరు కొత్తపేటలో "బద్దుప్రమరు"వలన గతించిరని తెలుపుటకు జాల విచారమగుచున్నది. సుప్రసిద్ధ కవిత్వమునను, అపూర్వనాట్యకళాకౌశలమునను గూడ ఆంధ్రలోకమునకు పేరు చిరపరిచితులు. వీరి "కోటప్పకొండ ప్రశస్తనము" "సౌగంధిక పుష్పాపహరణ నాటకము" "జానకీపతి శతకము" వీరి కవిత్వస్ఫూర్తిని ప్రకటించినవి. వీరికి "కవిరత్నహాస్యకళానిధి"యను బిరుదము, వివిధములగు బంగారు పతకములు లభించుటచేత వీరి యభినయసంగ ప్రాథేతయు నెల్లరకు విశదము. వీరి యకాలమృతిచే వీరి భార్యయు, 16 యేండ్ల దత్తకుమారుడు, మూవురు పినతండ్రులు, పెక్కురు స్నేహితులు, బంధువులుకేగాక కావ్య నాట్యకళాభినివేశముగల యెల్లరకును తీరని నష్టము కలిగినది. వీరి యాత్మకు పరమేశ్వరుడు శాంతి నవుగ్రహించుగాత.

(ఒ. వి.)

బాలునకు జాటీదెబ్బలు వాతలు

(88)

దొంగతనమునకు గ్రామస్థులు యొసగినశిక్ష

అమృతలూరులో విషాదకర సంఘటనము

(స్వకీయవిలేఖరి)

తెనాలి, జూలై 21:—

తెనాలి తాలూకా అమృతలూరు గ్రామంలో కొల్లిపర సత్యం అను 12 సంవత్సరముల వైశ్యయువకుడు 15 రూపాయలు దొంగలించినాడను కారణముపై ఆ గ్రామవాస్తవ్యులు వలుసరు చేరి అతనిని పట్టుకొనిరట. అటుపిమ్మట ఆ బాలుని వారి ఇంటిలోనికి తీసికొనిపోయి, చేతులకు తాళ్లుకట్టి దూలమునకు వేలగట్టిరట. పిమ్మట ఎద్దులను తోలుజాటీతో కొట్టి ఇనపగంటమును కాల్చి పొట్టమీదనూ కాళ్లమీదనూ వాతలుపెట్టిరట. పిల్లకాయతల్లికి ఈవిషయము తెలియుటచే ఆమెఏడ్చుచు ఆఇంటికి వెళ్ళి తలుపుతీయమని మొరపెట్టెనుగాని ఆఇంటిలోనివారు ఆమెమొరను పాటింపలేదు.

ఈ విషయమును గ్రామముపసలుగారు తెనాలిపోలీసు అధికారులకు రిపోర్టుచేయుగా తెనాలిపోలీసు సబ్ఇన్స్పెక్టరుగారు అమృతలూరుకువెళ్ళి పైనలుగురిని అరెస్టుచేసిరి. జామీనుపై వీరునలుగురు విడుదల చేయబడిరి.

సత్యమను బాలుని పోలీసువారు తెనాలికి తీసికొనివచ్చి జెనరల్ హాస్పిటలులో చేర్చిరి.

బొంబాయి విరాళము

మదరాసు, జులయి 23:—

దక్షిణఇండియా వరదల నివారణ కార్యములకు సహాయంగా సర్ రతన్ తాతా ఛారిటీసువారు రూ 3000 చందా మదరాసు ప్రభుత్వం వారికి పంపగ అందు రూ 2700 మలబారుజిల్లాకు రూ 300 దక్షిణ కనరాకు ఒసంగబడెను.

రాష్ట్రీయ లేబరుబోర్డు

మదరాసు, జూలై 23:—

మదరాసు ప్రభుత్వం వారు యేర్పాటు చేసిన రాష్ట్రీయ ప్రాపిషియలుబోర్డు సభ్యులుగ గూడూరు రామచంద్రుడుగారు నియమింపబడిరి.

గవర్నరు యుద్ధనిధి

మదరాసు, జూలై 22:—

పైయుద్ధనిధికి యీరోజువరకు అందిన చందాలు సరిమొత్తం రు. 13191008-11-7. నేటి వసూళ్లు రూ. 45662-15-6.

టర్కీ సరిహద్దువద్ద ఘర్షణ

ఆర్మీనియను టర్కీసైనికులు తుపాకులు పేల్చుకొనిరి

అంకారా, జూలై 23:—

టర్కీ, ఇరాకు, సిరియాసరిహద్దులు కలియుగ్రేదగ్గర ఆండివారునుండి సరిహద్దు ఘర్షణ జరిగిన వార్తవచ్చినది సిరియానుండి కొందరు ఆర్మీనియనుసైనికులు టర్కీ సరిహద్దునుదాట యత్నించి, శరణాగతులనతరుముతున్నామని టర్కీలతో చెప్పిరి. టర్కీలు వారిని దాటనివ్వలేదు. ఆర్మీనియనులు తుపాకులుపేల్చినారు. టర్కీలు బదులుపేల్చినారు. తర్వాత ఆర్మీనియనులు సిరియాలోనికి వెళ్లిపోయిరి. జనసష్టం కలిగిందేమో తెలియదు.

జపానునావ ప్రయాణము

పెనాంగ్, జూలై 23:—

పెనాంగ్ కాలవ ద్వారా వెళ్లడానికి సోమవారము నాడు బల్బోవా చేరిన బుయెనాస్ ఐరు మారు ఆకస్మికంగా మంగళవారము వుదయము పసిఫిక్, కేపు హారన్ మార్గాన రియోకు బయలుదేరినది. మంగళవారము వుదయము వచ్చిన గ్రేసులయినరు సాంటాక్లారా ఆలస్యం లేకుండా కాలవద్వారా వెళ్ళినదనుట గమనింప దగిన సంగతి.

బ్రిటనుపై శత్రు విమాన దాడులు

రెండు పట్టణములపై బాంబులు వేయబడినవి

లండను, జూలయి 23:—

విమాన మంత్రివర్గమువారిట్లు తెలిపిరి:—

నిన్నరాత్రి శత్రువిమాన సంచలనము స్వల్పంగా తూర్పు ఈశాన్య కోస్తాప్రాంతములపైనవే జరిగినది. తూర్పుకోస్తాలో రెండుపట్టణములలో బాంబులు వేయబడినవి. ఆ రెండుపట్టణములలో కొద్దిమంది గాయపడిరి. కొన్నియిండ్లు పాడయినవి. ఇతరత్రా జనహానికలుగలేదు. కొద్దినష్టమే జరిగింది.

మంగళవారంరాత్రి బ్రిటిషుబాంబర్లు పడమటి జర్మనీపై దాడిజరిపినవి.

డగ్లాస్ రైవ్ బాంబర్లు

హాలిఫాక్సుప్రభువు యెదుట ప్రదర్శనము

సాంటామోనికా, జూలై 23:—

మంగళవారంనాడు డెగ్లాస్ విమానకర్మాలయమునకు హాలిఫాక్సు ప్రభువు వచ్చినప్పుడు,ఇంగ్లాండుకు ఉద్దేశింపబడిన 10 డెగ్లాస్ డైవ్ బాంబర్లు "హవక్"లనేవి ఎట్లు పని చేసేది. ప్రదర్శింపబడినది. 8 వేలమంది కార్మికులకు ఆయన ఉపన్యసించుచూ, జర్మనీకి ఎన్నివిజయములు కలిగినావారికి భద్రభావము గాని తృప్తిలేదు. బ్రిటను రక్షణలు భగ్నం కానంతవరకు విమానదాడులు ఎక్కువగునని వారికి తెలుసును, అని చెప్పిరి.

అమెరికాకు ఎక్కువ ఉపద్రవము

పామర్ సేనాని సాక్ష్యము

వాషింగ్టను, జులయి 23:—

మునుపెప్పటికన్న మనకు ఉపద్రవము ఇప్పుడు ఎక్కువగా ఉన్నది. అని పామర్ సేనాని సెనేటు ఎదుట సాక్ష్యమిచ్చెను. నాజీబలమంతా మనపై ప్రయోగించబడుచున్నది హిట్లరు తన లక్ష్యంసాధించడానికి యుద్ధపైటెడు స్టేట్సును జయించవలెను లేదా చుట్టివేయవలెను అని ఆయన చెప్పెను.

అగ్నిప్రమాదం

మద్రాసు, జూలయి 22:—

నిన్న ఉదయం 9 గంటలకు కొరుకుపేట రైల్వేస్టేషనువద్ద 26 గుడిసెలు కాలిపోయెను. సుమారు 300 రూపాయలవరకు నష్టముండునని తెలియుచున్నది.

ఉద్యోగుల మార్పులు

వి. వి. రంగనాథను గారు ఉత్తర ఆర్కాటుజిల్లా రిజిస్ట్రారుగ నియమింపబడిరి

రై॥ బా॥ యస్. వి. ఘోషుగారు

కలకత్తా, జూలై 22:—

బెంగాలులో యుద్ధప్రమాద భీమా స్పెషలు ఆఫీసరు రైబహాదూరు యస్. వి. ఘోషుగారు నిన్నరాత్రి బొంబాయికి అక్కడ జరిగేసలహా కమిటీసభకు హాజరయ్యే నిమిత్తం వెళ్లారు. (అ. ప్రె.)

ఫార్వర్డుబ్లాకు ముకుందలాలు సర్కారుగారి రాజీనామా

ఢిల్లీ, జూలై 22:—

భారత ఫార్వర్డుబ్లాకు కార్యదర్శి ముకుందలాలు సర్కారుగారు కార్యదర్శి పదవికి రాజీనామా నిచ్చారు. (యు. ప్రె)

అత్యుత్తమమైన

వజ్రములకు

నవనాగరక ఆభరణములకు

నమ్మకమైన స్థలము.

'బావలాల్'

"రామకోటి" బిల్డింగ్

రత్తన్ బజారు

పార్కుటౌన్, మదరాసు.

మా షాపు ఆదివారములలో మధ్యాహ్నము 1 గంటవరకు తెరచియుండును.

మద్రాసు కార్పొరేషను

ఖాళీస్థలాలు విక్రయంగూర్చి చర్చ

మదరాసు, జూలై, 23:—

మదరాసు కార్పొరేషను కౌన్సిలుసభ నిన్న సాయంకాలం మేయరు జి. జానకిరామచెట్టిగారి అధ్యక్షతను సమావేశమయినపుడు, ప్రశ్నోత్తరముల యనంతరం నగరంలో వివిధప్రాంతములం దున్న ఖాళీజాగాలు యితరులకు విక్రయించుటగూర్చి చర్చ జరిగినది. త్యాగరాయనగరం ప్రకాశమెదల్యారు వీధి కలసేచోట నున్న సన్నని ఖాళీజాగా గూర్చి తీవ్రమగు చర్చ జరిగెను. అక్కడ నున్న యిరువురికే ఆజాగా చాల ఉపయోగపడును. కావున వారికే విక్రయించవలెనని ఆర్థికసంఘంవారు సిఫార్సుచేసిరి. పబ్లికు వేలంలో విక్రయించవలెనని టి. చెంగల్వరాయనుగారు సూచించిరి. అది కొనడానికి ఎవడు రాడని డా॥ నియంతుల్లాగారనిరి. రోడు వెడల్పుచేయుటకే ఉపయోగపడతాయి. అమ్మనే అవసరంలేదని డా॥ వనంగరాచారిగారు తెలిపిరి. ఆ జాగా నిజంగా అయిద్దరికే ఉపయోగపడును. కనుక న్యాయమగుధర నిర్ణయించి వారికి విక్రయింపదలచితిమని కమిషనరుగారు తెలిపిరి. ఆర్థికసంఘంవారి శిఫార్సు సభలో ఆమోదించబడెను. చంగల్వరాయనుగారి సూచన నిరాకరించబడెను.

చాకలిపేటలో నున్న త్యాగరాయచెట్టి సెకండరీస్కూలును ప్రభుత్వంవారి వద్దనుండి కార్పొరేషనువారు తీసుకొని హైస్కూలుగ నిర్వహింపదలచి, ప్రభుత్వంవారిని కోరియుండిరి. కాని ప్రభుత్వంవారు నిరాకరించిరి,

కుక్కలచంపుటకు మోసుకపోవు మోటారువాను కార్పొరేషను వర్కుషాపులో నిర్మింపజాలరు కావున మోటారుపైభాగం ఆరోగ్యశాఖవారి సూచనలప్రకారం బయటకంపెనీలచే నిర్మింపజేయవలెనని తియబాల్డుగారు ప్రతిపాదించిరి. కార్పొరేషను వర్కుషాపు ఉండియు యీమాత్రం పనిచేయలేదంటే నవ్వుతాలుగా ఉంటుంది. సెకండుహాండు మోటారు కాని పైభాగం కార్పొరేషను వారే తయారుచేయించాలనిచెప్పి, ఎ. ఆర్. వి. ఆచారి, శల్వపతిచెట్టి, చక్రయ్యచెట్టిగారు నుడివిరి. తియబాల్డుగారి ప్రతిపాదన నిరాకరించబడెను.

పెరంబూరులో శల్వవినాయగరు కోవిలవీధియందు మార్కెటు కట్టుటకు ఒక స్త్రీ దరఖాస్తుమంజూరు చేయుటకు అభ్యంతరంలేదు. అచటమార్కెటు ఉండడం చాల అవసరమని కమిషనరుగారు తెలిపినందున, ఆవిషయం వివిధ ఉపసంఘములు ఆలోచించవలెనను తీర్మానం పక్కిరుస్వామిపిళ్లెగారు ప్రతిపాదించగ ఆమోదించబడెను.

త్యాగరాయనగరంలో స్త్రీల క్లబునకు స్థలం తక్కువవలేటులకు విక్రయించవలెనని చాలమంది సభ్యులు కోరిరి. రూ 20000 విలువగల స్థలం 7000 లకు విక్రయింపబడెనని కమిషనరుగారు చెప్పగా, యీ విషయం యింకోసభకు వాయిదా వేయబడెను.

సామాన్యవిషయాలు చాల చర్చింపబడిన పిదప సభ ముగిసెను. తిరిగి 29 వ తేదీన జరుగును.

మదరాసులో రిక్షాలు

కార్పొరేషను సభయందు ప్రశ్నలకు జవాబుగ కమిషనరుగారు యిట్లు తెలిపిరి: 4374 రిక్షాలకు లైసెన్సు ఒసంగబడెను. 3750 రిక్షాలు అద్దె బండ్లుగ పోలీసు కమిషనరువద్ద రిజిస్టరయినవి. ఇంకను యెన్నో లైసెన్సు లేకుండానూ, రిజిస్టర్ కాకుండానూ కూడ ఊరిలో తిరుగుచున్నవి. ఈ విషయమై తగు చర్య గైకొనబడును.

తిరువల్లిక్కేణి దివ్యజ్ఞానసమాజం:—పైసభ యాజమాన్యమున రేపు 24 వ తేదీ సాయంత్రం 6-30 గం॥ తిరువల్లిక్కేణి మణి అయ్యరు హాలులో శ్రీ ఏ. సూర్యనారాయణమూర్తిగారు "కర్మ"నుగురించి తెలుగులో ఉపన్యసింతురు. రా॥ బా॥ యం. నరసింహం పంతులుగారు అధ్యక్షులై వహిస్తారు.



అలంకరింపవలసి వచ్చినప్పుడు
పెయింటు చేయవలసి వచ్చినప్పుడు

'సర్టిఫైడ్ కంట్రాక్టరు స్కీము' 25 సం॥లు పైగానుండి ఇండియాలో, శ్రేష్టమైన పెయింటుల వ్యాపారము చేయుచున్నందున జెక్సన్ అండ్ నికాల్సన్ వారు, పెయింటరుల తారతమ్యమును బాగుగా గుర్తింప గలిగియున్నారు. సి. సి. యస్. ఒక కో ఆపరేటివ్ స్కీము అందుమూలమున శ్రేష్టమైన పెయింటింగు, అలంకరణముల వ్యాపార సంస్థలు పైన మీరు చూచిన గుర్తును చూపుదురు.

అది మీకు ఎట్లు లాభించును

మీరు ఈ గుర్తును ఒక పెయింటింగు పాపుక్షిబయట చూచినప్పుడు, అది ప్రసిద్ధి జెందినపాపనియు, వారి పనులు పోడిమిగాను, నిర్దుష్టముగాను నుండునని యు, తెలియును. ఏ విధమైన పెయింటు పనియైన పెద్దదైనను చిన్నదైనను, సాధ్యమునంత బాగుగా చేయుదురు.

అనుభవము సామర్థ్యము తెల్పు
ఈ చిహ్నమును చూచుకొనుడు

మీరు ఒక పెద్ద భవనమునకు తిరిగి రంగు వేయించ దలచుకొన్నను, అలంకరింప దలచుకొన్నను, లేక, మీ బంగళాను "శుభ్రముచేయవలెనని" ఆలోచించుచున్నను, సర్టిఫైడ్ చేయబడిన పెయింటింగు కంట్రాక్టరు గుర్తు చూచుకొనుడు. దేశమంతటను ఈ గుర్తులు మంచిరకపు పెయింటింగు పాపు ఆవరణలలో కాన్పించుచున్నవి. వాటిని చూపించు పాపులనుండి మీరు కోరు పని తనమునకు అవి హామీగా నున్నవి.

ఘురానా వారిని అడుగుడు.....

జబీన్‌దారు...అతడు మీకు తెలుపగలడు

"నేను యెన్నియో పెద్ద భవనములను, ఆఫీసులను తనిఖీచేసి వాటి స్థితిగతులను గమనించుచుండవలెను. జె. అండ్ యస్. వారు సర్టిఫై చేసిన కంట్రాక్టరుచే పని చేయించుటవల్ల మామూలు పెయింటరు కన్న అతడు మిక్కిలి చాక చక్యముగాను, పోడిమిగాను పని నిర్వహింప గలడని తెలిసికొంటిని"

వివరములకు:—యం. అరుణాచలం, 172, లాయడ్సురోడ్డు, రాయపేట - మద్రాసు. యస్. టి. పటేల్, 124, పూనమల్లి హైరోడ్డు, టేల్‌పాక్-మద్రాసు. కె. కమలాకన్నన్, 14, తిరుమలైపిళ్లయి వీధి, శ్రీనివాసపురం, రాయపేట-మద్రాసు. ఎ. సుబ్రహ్మణ్యం, బళ్లారి, మహమ్మద్ రహ్మతుల్లా-కడప.

జెక్సన్ అండ్ నికాల్సన్ (ఇండియా) లిమిటెడ్.

లండను మార్కెట్టు

(రూ. స్పె. కేబిల్)

లండను, జూలై 22 —

స్టాక్ ఎక్స్ఛేంజిలో ధరలు తిరిగి తక్కువలో నిలుకడతో నుండెను. సారాబట్టలు పిప్పింగు కోర్టాల్డ్సు వాటాలు కొంతస్థిరంగా నుండెను. కాఫర్సుకు గిరాకి యుండెను. చైనా, భారతదేశాల ఋణపత్రాల నెల కొంత పెరిగెను. గిల్టు ఎడ్జీలు మార్పులేకుండెను. జపానుబాండ్లు మందగించెను. వాల్‌స్ట్రీటు ధరలు బాగా నుండెను.

విదేశ ధరలు

(రూటరు ప్రత్యేకసర్వీసు)

లండను స్టాక్‌మారకము

లండను, జూలై 22 —

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3½% పా	69½	69½
కాన్‌సోల్సు 2½% పా	82 1/16	82 1/16
కన్వర్షనులోను 3½% 1961	106½	106½
యుద్ధపత్రములు 3½ 1952 పా	105/-	105/-
ఫండింగులోన్ 4% 1960/90	114/-	114/-
విక్టరీబాండ్లు 4% పా	112 5/8	112¾
చార్టర్డుబ్యాంకి ఐ. ఎ. ఆర్. సి. 9/-		9 1/16
ఈస్టరను బ్యాంకు పా	4-3/4	4-3/4
హాంగ్ కాంగ్ షాంగేబ్యాంకు	80½	80½
నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా	31½	31½

లండను మారకము

లండను, జూలై 22 —

	కడపటిధర	నేటిధర
తంతెమీద		
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
టు	4.03¼	4 [illegible]
లండను - ప్యారిసుకు	—	—
,, బ్రెస్లౌకు	—	—
,, మాడ్రిడ్	41.50	41 [illegible]
,, మాంట్రీల్	4 43	4 47 4 43 4 47
,, ఆమ్స్టర్‌డామ్		
,, బ్రుస్సెల్సు	—	—
,, మిలాన్	—	—
,, జరకాకు	17.80/17.40	17.80/17 41
,, బొంబాయి(కా)	1/5-15/16	1/5 15/16
,, బొంబాయి (వి)	1/6	1/6

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూలై 22

	కడపటిధర	నేటిధర
అక్టోబరు	16.61	16 76
డిసెంబరు	16 76	16 91
జనవరి 1942	16 80	16 96
మార్చి	16.87	17 01
వర్ధమానము హాజరు	17.26	17 41

October(Highest)16.83at 2.58 P M
,, (Lowest) 16.68 at 10.14 A M

న్యూయార్కు మారకం

న్యూయార్కు, జూలై 22:

	వెనుకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు		
లండను మీద	4.03¾	4.03¾

వేరుసెనగ

లండను, జూలై 22 —

కోరమాండల్ తీరపు కడపటిధర నేటిధర

వేరుసెనగ టన్ను 1-కి			
పా.	18 0-0	జూలై	18-0-0
	Quoted		Quoted
	18-0-0	ఆగస్టు	18 0-0
	Quotde		Quoted

లండన్ ధాన్యాదులు

లండను, జూలై 22 —

		కడపటిధర	నేటిధర
టన్ను, గోధుమ			
రెడ్ సీడ్		17-15-0	జూలై-ఆగస్టు 17-15-0
		Quoted	Quoted
ఆముదపుగింజలు బొంబాయి టన్ను			
పా॥		17-15-0	.....
		Quoted	
ప్రత్తిగింజలు			
ఈజిప్టునల్లనివి		8 2 6	.....
		Quoted	

అవిసెనూనె

లండను, జూలై 22:—

	కడపటిధర	నేటిధర
పొట్టుతీసినది లండన్-మాంచెస్టరు		
అవిసెనూనె	41½	41½

బొంబాయి మార్కెట్టు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జూలై 22:—

బొంబాయి షేర్‌మార్కెట్టులో ధరలు స్థిరంగానుండి తరువాత పేరంజరిగే కొద్దిపెరిగెను. ధరలెక్కువగా నున్నప్పుడు లాభనిర్ణయం జరుగుటచేత నెలలు తిరిగి మందగించెను. తాతాస్టీల్ రు 2121-4-0 వరకు పెరిగి మందంగా ముగిసెను. మిల్లువాటాలు నెలకూడా మొదట పెరిగి తరువాత తగ్గిపోయెను. 3½% జి. పి. నిలకడతో నుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

2¾% ,,	1948/52	97-12 0
3% ,, ఋణము	1941	100-5-0
3% ,,	1951/54	99-14-0
3% ,,	1968/65	95-1-0
3½% వడ్డీ ప్రభుత్వపత్రములు		96-0-0
3½% ఋణము	1947/50	103-0-0
4% ,,	1943	104-0-0
4% ఋణపత్రము	1960-70	110-0-0
4½% ,,	1955-60	113-8-0
5% ,,	1945-55	111-9-0
3% ,,	1946	101-14 0

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు	310-0-0
బొంబాయి కలంశారి	1168-12-0
సెంట్రల్ ఇండియా	369-8-0
సెంచరీ	456-0-0
కాలాబా	196-8-0
గోకాక్	283-0-0
ఇండియన్ బ్లీచింగ్	135-0-0
జాకోనూర్	459-0-0
కోనక్సు	310-0-0
లక్ష్మీ	5250-0-0
పోలాపూరు	145-0-0
సింప్లెక్సు	342-0-0
స్వదేశీ	1340 8-0
టెక్సుమిల్లు దూది	

మిశ్రమవాటాలు

ఆల్‌కాక్	565-0 0
బిలాపూర్ షుగర్	223 8-0
బొంబాయి, బర్మా	508-12 0
బొంబాయి, బర్మా (కొత్త)	178-12 0
బొంబాయి స్టీం	329-0-0
బొంబాయి టెలిఫోన్	85-8-0
బొంబాయి టాకీస్	134-8-0
బ్రిటిష్ బర్మా పెట్రోలు	8-9-0
సింధియా స్టీం	21-13-0
శివరాజ్ వారు	32 0-0
ఆంధ్రపల్లి	1682-8 0
తాతా పవర్	1657-8-0
తాతా హైడ్రో	182-0-0
తాతా స్టీల్ (డిఫర్డు)	2095 0-0
తాతా ,, (ఆర్డినరి)	395-8-0
ప్రెమియర్ కన్‌స్ట్రక్షన్	97 8-0
ఇండియన్ నరక్ అండ్ స్టీల్	2-1 -0
బర్మా కార్పొరేషన్	4-9-6
ఇండియన్ కాపర్	2-2 6
ఎలెక్ట్రిక్ అజ్మీరు	12-4-0
బొంబాయి సుబర్బన్	

సిమెంటులు

అసోసియేటెడ్ సిమెంటు కంపెనీ	148-0-0
న్యూ ఇండియా ఇన్సురెన్సు	45-4-0
తాతా స్టీల్ 6% 1-వ ఋణము	221-14-0
7½% 2-వ ఋణము	116-4-0

బ్యాంకులు

సెంట్రల్ బ్యాంకి	45-6-0
ఇంపీరియల్ పూర్తిగా చెల్లించినది	558-12-0
,, సగము చెల్లించినది	582 8 0
బ్యాంకు ఆఫ్ ఇండియా	346-0 0
మిత్రుడు బ్యాంకు	106 2 0

[illegible]

కరాచీ, జూలై 22:

బొంబాయి [illegible] మార్కెట్టులో [illegible] పు వేళకు ధరలు [illegible]

[illegible]	(జూలై-ఆగస్టు)	277-8-0
,,	(జూలై-ఏప్రిల్-మే 1942)	303 0-0
ఉప్పు	(జూలై)	242 0-0
	(డిసెంబరు-జనవరి)	247 0-0
[illegible]	(జూలై)	170 0 0
,,	(డిసెంబరు-జనవరి)	178 0-0
[illegible]	(జూలై - ఆగస్టు 1942)	
,,	,, [illegible]	303-12-0
,,	(జూలై - ఆగస్టు 1942)	
,,	,, అత్యల్పధర	298-8-0

మూడురోజులు స్థిరంగా ప్రారంభమై పేరంపల్ల మరింత పెరిగెను. తరువాత లాభార్జనంవల్ల ధర మందగించి ముగింపువేళకు కొంత స్థిరపడెను.

చెన్నపురి ధరలు

మదరాసు, జూలై 23:—

మారకము

బి. పి. కేటు తంతి పై	17-7/6
బి. సి.—కేటు దర్శనము	17-7/6
బ్యాంకు అమ్మకము తంతి	17-15/16
బ్యాంకు అమ్మకము దర్శనము	17-15/18
బ్యాంకులు కొనుగోలు	
డిటా డిటా	18-3/32
బ్యాంకులు కొనుగోలు రేటు 3 మాసముల వాయిదా	18¼ పెన్నీలు

స్టెర్లింగ్ డాలర్సు బ్యాంకులు-అమ్మకము దర్శనం రు 158 లు 100 డాలరులకు

హాంకాంగ్ బ్యాంకు - అమ్మకం దర్శనము లేక టి. టి. రు 85¼ లు 10 డాలరులకు

షాంఘైబ్యాంకులు-అమ్మకం దర్శనము లేక టి. టి. రు 20 లు 100 డాలరులకు

జపాను బ్యాంకులు అమ్మకం దర్శనం లేక టి. టి. రు 81½ లు ఎన్నులు (నామకము) 100

జావా బ్యాంకులు అమ్మకము దర్శనం లేక టి. టి. 55½ గిల్డర్సు 100 రూపాయలకు

లండన్ న్యూయార్కు 4.02½ నుండి 4.03½ డాలర్సు స్టర్లింగుకు

ఇండియా రిజర్వుబ్యాంకి వడ్డీరేటు 3%

బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు 2%

ఇండియా ప్రభుత్వ ఋణపత్రములు

		రు. అ. పై
2¾% ఋణము	1948-52	97-12-0
3% ,,	1941	100-4-0
3% ,,	1951-54	99-14-0
3% డిఫన్సుఋణ	1946	101-15-0
3% ,,	1963-65	95-0-6
3½% జి. జి.		96-0-0 96-3-0
3½% ఋణము	1947-50	103-0-0
4% ,,	1943	104-1-0 104-1 6
4% ,,	1960-70	109- 5-0 110-0-0
4½% ,,	1955-60	113-8-0
5% ,,	1945-55	111-10-0

మదరాసు ప్రభుత్వ ఋణములు

3% ఋణము	1952	99-6-0
3% ,,	1958	99-4-0
3% ,,	1959	96-14-0

మైసూరు ప్రభుత్వము

3% ఋణము	1956-61	104-4-0 104-5-0
3½% ,,	1951-58	107-12-0
4% ,,	1953 63	115-5-0
5% ,,	1955	125-9-0
6½% ,,	1941-51	101-0-0

కొచ్చిను ప్రభుత్వము

3½% ఋణము	1956-61	104-8-0
5% ,,	1943-53	105-3-0 105-8 0
3½% ,,	1956	104-8-0

వేరుసెనగలు

చెన్నపురి, జూలై 23:—

(బి॥ పా॥ 1-కి ఎన్ను కోస్తాగిడ్డంగులు)		
మెషిన్‌పప్పు ఆఫీసురకం	31-8-0	31-12-0
స్థానిక రకం ,,	29-0-0	31-0-0

గ్రామకొనుగోలు

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి)		
చెక్కురకం	62-0-0	
ఎక్స్‌పెల్లర్	65 0-0	
టెంకాయనూనె కాండి పెనాంగ్ 500 పౌనులు గలది చెల		
కొలంబో	68-0-0	

ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం 80-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, జూలై 23:—

ఫ్యాక్టరీ	29-10 9
మాండియా బస్తా 1-కి స్టాకులేదు	
బన్నీ	30-0-9
ఉయ్యూరు చక్కెర 9 మణుగులది	29-0-9
కానూరు	28-12 9 29-0-9
పామర్లకోట	

కొలంబో రబ్బరు

కొలంబో, జూలై 23 —

నేడు రబ్బరు చెల చాప 55½ క్రేప్ 56 సెంట్లు.

నిన్నటి ముగింపు చెలలు అవే

సింహళపు పంటలు

కొబ్బెర (బాగుగ 1-కి)	రూ	31/50
కొబ్బెరనూనె చెలది ఆఫ్. ఓ. బి టన్ను 1-కి)	రూ.	255 00 (నామకం)

(అ. ప్రె.)

మదరాసు మార్కెటు

వేరుసెనగ వ్యాపారం

మదరాసు, జూలై 21:—

వేరుసెనగ వ్యాపారం యీ వారంలో చురుకుగానాగెను. దాదాపు 15000టన్నుల సరకు కొనబడెను. లండనుధర యిప్పుడు జూలై ఆగస్టు సరకుకు 18 లతో నున్నది. బొంబాయిలోను, యిక్కడను ధరలు ఎక్కువగా పెరిగెను. షిప్పర్లకొనుగోలుపరిమాణం సోమవారంనాడు బారువ 1కి రూ 28-8-0 తో ప్రారంభమై రూ 29 మరి రూ 29 4-0 వరకు బుధవారంనాడును రూ 30 లకు శుక్రవారంనాడును హెచ్చి ముగింపువేళకు రూ 30-4-0 ధరగ నుండెను స్థానికవ్యాపారస్థుల కొనుగోలు పరిమాణం రూ 26-4-0 నుండి రూ 29-4-0 మరి రూ 29-8-0 వరకు గురువారంనాడు పెరిగి, తరువాత వర్తకులు వ్యాపారంచేయడం మానిరి. దక్షిణఆర్కాడునుండి సరకు వస్తున్నది. తిరుత్తనినుండి వచ్చిన సరకుకూడా కొంత మదరాసులో యిప్పటికి నున్నది. వేరుసెనగనూనెకు మంచి గిరాకి యుండెను. చెక్కురకం ధర రూ 55 తో ప్రారంభమై రూ 61 వరకు పెరిగెను. ఎక్స్‌పెల్లరురకం రూ 58 తో ప్రారంభమై రూ 63 వరకు పెరిగెను.

తోళ్ల వ్యాపారం

పదునుచేసిన తోళ్ల ధరలు యీవారంలో కొంతవరకు మందంగా నుండెను 1937-39 లో ఎనుముతి అయిన రవానా సరకులో సగము సరకు మాత్రమే జూలై, సెప్టెంబరు మధ్య రవానాచేయ వీలుండగలదని వదంతి రావడంవలన ధరలు మందగించెను. కాని 70% సరకు రవానా కావలసునని నికరవార్త విన్నందున ధరలు తిరిగి స్థిరపడెను. యూరోపియను వర్తకులు తమ యిచ్చు ప్రకారమగు రేటుతో సరకు కొంటున్నారు. దాదాపు 2000 టన్నుల సరకు పశ్చిమరులలో రవానా స్థలం దొరకునని తెలియుట చేత వ్యాపారము స్థిరపడెను ధరలు నిలుకడ జెంది కొనుగోలు బాగా జరిగినది,

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, జూలై 22:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో ధరలు స్థిరంగా నుండెను. నారమరలు, దూది, లేయాకులు, బొగ్గులు, పారిశ్రామిక వాటాలవెలలు చాలా వరకు అతినిలుకడగా నుండెను. స్పెక్యులేటివు యింజనీరింగు వాటాలవెలలు బాగాపెరిగి మంచిపేరం జరిగెను.

ఆస్పత్రులలో రుసుము

సాధారణపు వార్డులకుగూడ ఛార్జీలు

మదరాసు, జూలై 21:—

ప్రభుత్వ ఆస్పత్రులందు స్పెషలు వార్డులలో డబ్బు యిచ్చి చికిత్స పొందలేక పోయిన, కొద్దిగ రుసుము చెల్లించగల వారికి సౌకర్యంగా నుండుటకై మదరాసు జనరలు ఆస్పత్రిలో "సి" తరగతి ఛార్జీగలవార్డులను ప్రత్యేకించ వలెనని 1938 జూలైలో ప్రభుత్వంవారు మొదట ఉత్తరువు చేసియుండిరి. ఆ యే రాష్ట్రాలు రాయపురము స్టాన్లీ ఆస్పత్రియందు కూడ ఉండవలెనని 939 లోను, కర్నూల్ఆస్పత్రి, గోషా ఆస్పత్రులందు, జిల్లా కేంద్ర వైద్యశాలలు 13 లోను కూడ ఉండవలెననియు నిశ్చయించి, ఆ ప్రకారం ఉత్తరువులు చేసిరి. ఈ ఛార్జీలు మదరాసు ఆస్పత్రులలో దినమునకు రూ 3 లుగను, యితరచోట్ల రూ 50 రాబడి గల వారికి 1-0-4-0, రూ 100 లోపువారికి 12 అణాలు, రూ 150 లోపువారికి 1-4-0, 200 లోపువారికి 1-12-0, 200 పైన రాబడి గలవారికి రూ 2-12-0 చొప్పున వసూలు చేయబడును.

పెద్ద ఆపరేషనులకు అందరికి రూ 12-8-0 నుండి 25 వరకు వసూలు చేయబడును. 12 సం॥లలోపు బిడ్డలకు సగంరేట్లు గైకొనబడును, అని ప్రభుత్వంవారు ప్రకటించిరి.

వేలూరు శిక్షలు

వేలూరు, జూలై 21:—

సి. వి. రాజగోపాలాచారిగారు (సేలం) రెండవసారి సత్యాగ్రహంచేసినందున నేడు సబుడివిజనలు మేజస్ట్రేటుగారు, 9 నెలలు కఠినశిక్ష, రూ 100 జరిమానా యివ్వనిచో మరి 2 నెలలు శిక్ష విధించబడిరి.

వీరు కొద్దిరోజులక్రిందటనే అల్లిపురం జెయిలునుండి విడుదలచేయబడిరి.

సమ్మెకట్టు

నుడిగూత్తమునందు తిరుమగలమిల్లులందు పనివారు సమ్మెకట్టిరి. ఒక ఆదాయాలిని తీసివేయుటవలన సమ్మెకట్టుజరిగినదని తెలియుచున్నది. (స్వ. వి.)

మదరాసు రేడియో

(25 7 1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం : 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ టి. నటరాజపిళ్లై (మురళి) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. గ్రామఫోను రికార్డులు. 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. స్త్రీలకై ప్రసారం (తమిళం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు 2-10 గం. హైస్కూళ్లకై ప్రసారం. 2-30 గం. ఫ్రాన్సు జాతీయగీతం. 2-40 గం. గ్రామఫోను రికార్డులు. 3-0 గం. ముగింపు

(211 మీటర్లు.) సాయంకాలం: 4-0 గం పిల్లల విద్యావిషయక ప్రసారం. (తెలుగు 4-30 గం యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం. శ్రీ సి. శంకరలింగపిళ్లై (గాత్రం) 5-45 గం. జంత్రసమ్మేళనం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ టి. నటరాజపిళ్లై (మురళి) 6-30 గం. శ్రీమతి స్వర్ణసరస్వతి (గాత్రం) 7-0 గం. తమిళమున ప్రపంచ వార్తల విమర్శ. 7-15 గం. వాణిజ్యవార్తలు. 7-20 గం తెలుగులో వార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీమతి స్వర్ణసరస్వతి (గాత్రం) 8-30 గం. ప్రపంచ విషయాలు (బి. బి. సి. ప్రసారం) 8-45 గం. శ్రీ సి. శంకరలింగంపిళ్లై (గాత్రం) 9-15 గం. స్థానిక వార్తలు. ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు 9-45 గం. వర్తమాన విశేషాలు (బి. బి. సి. ప్రసారం) 10-0 గం. ఢిల్లీలోవలె (హిందూస్థానీ సంగీతం.) 10-30 గం. ముగింపు.

(41-27 మీటర్లు.) సాయంకాలం: 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్ల లోవలె. 5-45 గం. విరామం.

(60.98 మీటర్లు.) 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్ల లో వలె 6-5 గం. గ్రామీయులకైప్రసారం(తెలుగు) 6-30 గం. కన్నడమున వార్తలు. 6-40 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం. యూరోపియను సంగీతం. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (896 మీటర్లు.) ఉదయం : 7-30 గం. (గ్రామఫోను రికార్డులు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం కొరానునుండి పఠనం. 8-0 గం. ఇస్లాంభక్తి గీతాల రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. శ్రీ వి. రాజారామ అయ్యరు (ఫిడేలు) 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యాహ్నం: 1-0 గం. గ్రామఫోను రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ వి. రాజరామ అయ్యరు (ఫిడేలు) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. విద్యావిషయిక ప్రసారం. 2-30 గం. ముగింపు.

3 వ ప్రసారం : సాయం. 5-0 గం వాద్యసంగీతం. 5-15 గం. శ్రీ కుంభకోణం యస్. యస్. రాజన్నపిళ్లై (నాగస్వరం) 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీమతి లలితా వెంకట్రామన్ (వీణ, గాత్రం) 6-30 గం. గ్రామీయులకై ప్రసారం 7-0 గం. సైనిక శకటాలస్వాధ్యాయ శ్రీ జి. డి నాయుడు ప్రసంగం. 7-15 గం. మూడి సుబ్రహ్మణ్యయ్యరు రికార్డులు. 7-30 గం. ప్రకటనలు. 7-35 గం. తమిళమున వార్తలు 7-50 గం. శ్రీ కుంభకోణం యస్. యస్. రాజన్నపిళ్లై (నాగస్వరం) 8-30 గం ప్రపంచవిషయాలు (బి. బి. సి. ప్రసారం.) 8-40 గం. శ్రీమతి లలితా వెంకట్రామన్ (వీణ, గాత్రం) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 10-0 గం. ముగింపు.

మెట్రోపాలిటన్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

మిక్కిలి అభివృద్ధియు జనాదరణీయమైన యీ లైఫ్ ఆఫీసుతరపున నెల్లూరు, గుంటూరు, కృష్ణా, తూర్పు, పడమట గోదావరి, విశాఖపట్నం జిల్లాలలో పలుకుబడి సమర్థతగల అర్హులైజర్లు కావలెను. క్రిందివిలాసమునకు దరఖాస్తులను పంపుడు:—

మద్రాస్ బ్రాంచ్ :

3, ఎల్లుబాలుశెట్టి వీధి, జి. టి., మద్రాసు.

ఉచితము! ఉచితము!! ఉచితము!!!

దాని ఆకారము పైనున్న బొమ్మలోలాగునానే యుండును. అది చూచుటకు నిజమైన రివాల్వరులాగునే భయంకరధ్వని జేయును. 15 ఔన్సులు బరువు 7 అంగుళములు పొడవు. దాని మేగజైను వెంటవెంటనే 6 తూర్లు ప్రయోగించును. దాని భయంకరధ్వని అడవిమృగములకు సైతము భీతికల్గించును. ఇది శత్రువులు, దొంగల బారినుంచి కాపాడుటకు మంచి రక్షకభటుడు. లైసెన్సు అక్కరలేదు. వెల నెం. 7777 రూ. 4/8. 35 గుండ్లు ఉచితము. నెం 8888 రు, 45 గుండ్లతో రూ. 5/13. నెం 9999 రు, 55 గుండ్లతో రూ 6/12. విడిగా 700 గుండ్లు రు. 5/-లు. కేసు, బెల్టు రూ. 1/12. ఆయిల్ అణాలు 12/- పోస్టేజి అధికము.

ఉచితము. ప్రతి ఒక్కరివాల్వరుతోను "పారిస్ న్యూగోల్డు" ఒకతులము ఉచితముగా యివ్వబడును. ఈ బంగారము స్వచ్ఛమైన బంగారమువలెనే యుండును. దీనిని తీగగా చేయవచ్చును. పళ్లెముగాను జేయవచ్చును. అన్నివిధములైన ఆభరణములును దీనితో తయారుచేయవచ్చును.

మరా:—వస్తువులు మీకు నచ్చనిచో ఖరీదు వాపసు చేయబడును. ఒకే పర్యాయము రెండు రివాల్వర్లు కొనువారు ఉచితముగా రెండుతులములు పారిస్ న్యూగోల్డును పొందుదురు. పోస్టేజి ఉచితము. ఇప్పుడే ఆర్డరు యివ్వండి. ఈ తరుణము మించిపోవచ్చును. (2-106)

M/s. LONDON COMMERCIAL CO.,
P. O. Box No. 27 (A. P. M.) AMRITSAR, (INDIA).

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.

ది బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871)

భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు

గత 70 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు:

బాంబేమ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబయి.

వరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.

ఈ క్రింద అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:

యస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,

మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:

378, చైనాబజారురోడ్, మదరాసు.

ఆంధ్ర దినపత్రిక చందా

6 నెలలకు	...	రు. 12-0-0
12 నెలలకు	...	రు. 24-0-0

ఆంధ్ర వారపత్రిక

సం॥ చందా	రూ. 4-0-0

సంవత్సరమునకు తక్కువచందాకు పంపబడదు.

ఆంధ్రపత్రికా కార్యాలయము, నెం. 7, తంబుశెట్టివీధి, మద్రాసు.



ఎండ వానలలో ఎల్లప్పుడు
సూర్యుడు మార్కు గొడుగులు
వాడుడు.
సేట్ నాగ్‌జీ పురుషోత్తం & కో. మద్రాస్.

ఆంధ్రపత్రిక

1941 సం. జూలై 23 తేది బుధవారము

జేమ్సు ఆమ్లా పోమేడ్
వనమూలికలతో తయారయినది
ఒకసారి పరీక్షించుడు

చెవుడు

అద్భుతనూతన వైజ్ఞానిక శోధన

నూ బధిరతాహరణ తైలము చెవికి సంబంధించిన అన్ని రకముల బాధలకు గుణమిచ్చును. చెవిపుండు, భయంకరమయిన పోటు, చీము, గుడుగుడు, నొప్పి, చెవుడు. సగముగాని పూర్ణముగా గాని—శీతమువలన గాని, జ్వరమువలన గాని ఏర్పడినది – ఈ మొదలైనవి ఈ అద్భుతఔషధమువలన నివారణ అయి వందలకొలదిజనులు మొదటిమాదిరిగానే వినగలుగుచున్నారు. తృప్తిగాకపోతే డబ్బు వాపసు ఈయబడును వెల రూ. 2

మూలవ్యాధి

ఒక యోగిపుంగవుని ఔషధరాజము

రక్తము కారుచున్నను, లేకపోయినను, కొత్తదైనను దీర్ఘకాలముదైనను, లేక లోపలి భాగమునన్నను ఎట్టిస్థితిలోనైన ఆర్శ-మార ఒకసారి పూసినచో మూలవ్యాధికి పనిచేయును. బాధ, దురద, మంట, చీము, నెత్తురుకారుట ఆగిపోవును. మూడుదినములలో మూలశంఖగాని, భగందరముగాని శస్త్రచికిత్త లేకయే కుదురును. లేనిచో, సొమ్ము వాపసు. ఖరీదు రూ. 2

శిగరోగము
(GONORRHEA)

మూత్రద్వారములో మంట, పోటు, భరింపరానిబాధ, బొట్టుబొట్టుగా మూత్రముపడుట, మూత్రముతో రక్తముపడుట, వాపు చీము కారుట, ఒట్టపైన ఎరుపు, పచ్చమరకలు, కొత్తగాగాని దీర్ఘకాలముగా గాని ఉన్నరోగము—వీటి అన్నిటికి 'గోనోకోహినూరు' దివ్యౌషధము ఒక్క వారములో సంపూర్ణ గుణమిచ్చును మొదటి సారికే అద్భుతమైన గుణము కనబడును. అట్లా లేకపోతే ఖరీదు వాపసు ఈయబడును. వెల రూ. 2

AROGYA SADAN,
Durga Devi Road (Kumbarwada) Bombay 4

లివరు జెబ్బా?

అయితే, లివర్ క్యూరే జవాబు. ఈ ప్రత్యేకౌషధము అనేక వేలమంది పిల్లలను మృత్యు ముఖమునుండి రక్షించినది.
బిడ్డల లివరు రోగములకు జమ్మి వెంకటరమణయ్య గారి ప్రత్యేకౌషధములు.

Jammi Venkataramanayya & Sons

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
8, కాశై వీధి, మైలాపూరు, మద్రాసు
టెలిఫోను నెం. 8139
పో. బా. నెం. 608
టెలిగ్రాం: 'లివర్‌క్యూర్', మద్రాసు To I. 7

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా

ఉచితము రూ. 10,000 ఉచితము

ప్రఖ్యాతికెక్కిన మా ఔషధము అక్సీర్-యి-హుస్నాన్, శరీరములోని అతిసున్నితమైన ప్రదేశములయందలి రోమములను సైతము శాశ్వతముగా మళ్లీ పెరగకుండా తీసివేయును. చర్మమును ముఖమును వలెనుపుగాను, మెత్తగాను నుండును. సీసా వెల రు 2/- పోస్టేజి వేరు. ఈ ఔషధమును వ్యాపింపజేయుటకుగాను మొదటివెలలో మా ప్రతి అక్సీర్-యి-హుస్నాన్ సీసాతోను ఒకతులం ఇమిటేషన్ బంగారము ఉచితముగా యివ్వబడును. ఈ బంగారము చూచుటకు అసలు బంగారమువలెనే యుండును. ఆశాభంగము నొందక వెంటనే ఆర్డరివ్వండి

మరా:—ఒ సీసాలు అక్సీర్-యి హుస్నాన్ కొనువారికి ఉచితముగా 3 తులముల యిమిటేషన్ బంగారము పోస్టేజి లేకుండ పంపబడును. (2-125)

Prof. B. R. NAGI (A. P.) Post Box 31, Amritsar.

దేశాభివృద్ధికి లలితకళా వికాస మవసరము

ప్రతిభావంతుడగు గాయకుడు దేశములో నూతనశక్తిని తేజస్సును వ్యాపింపజేయును

ఏలూరు సంగీతపరిషత్సభలో శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారి అధ్యక్షోపన్యాసము

తేలికసంగీతమును వదలి కర్ణాటకసంగీతమును ప్రోత్సహింపవలెనని శ్రీ మోతే నారాయణరావుగారి ఉద్బోధ

ఏలూరులో ఆంధ్ర సంగీతపరిషత్తు వార్షికసభ సమావేశ వివరాలు

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, జూలై 22:— పండ్రెండవ ఆంధ్ర సంగీత పరిషద్వార్షిక మహాసభ నిన్న సాయంకాలము కాస్మాపాలిటన్ క్లబ్బు ఆవరణయందు, ఆంధ్ర సారస్వత పరిషత్తువారి యాజమాన్యమున, శ్రీ గానకళావిశారద ద్వారం వేంకటస్వామి నాయుడుగారి యధ్యక్షతను జరిగియుండెను.

స్వాగతోపన్యాసము

సంగీతపరిషత్తు ఆహ్వాన సంఘాధ్యక్షులు దుగ్గిరాల రాజశేఖరరావు అధ్యక్షునకు ప్రతినిధులకు స్వాగత మొసగుచు ఇట్లు చెప్పిరి:—

సంగీతసాహిత్యములు రెండును "సర్వతీస్తనద్వయమ్ము"అందొకటి యాపాత మధురము మఱియొకటి తఱచినంగాని రుచింపనిది. భారతవర్ష చారిత్రమున మనోజ్ఞ కళల (Fine Arts) విషయమున నాంధ్రులదేయి దెవైనిన చేయి. ఆంధ్రుల యుపజ్ఞ (Originality)ను జాటనికళయే కానిపింపదనుటయం చతిశయోక్తి లేదు శిల్పమువలె గాంధర్వముకూడను ఆంధ్రుల యభిమానకళ అమరావతీ శిల్పమునుండగల పలురకముల గాన వాద్య సాధనములు, ఆనాడీకళ యనుభవించిన యున్నతిని సూచించుచున్న మనటలో సందియములేదు. ఒక్క అమరావతీ శిల్పములే మనయాంధ్రుల శిల్పవైపుణ్యమును లోకవిశ్రుతత మొనర్చుచున్నవి.

ఆంధ్రులపూర్వప్రభ

సంగీత శాస్త్రమునకు సంబంధించిన గ్రంథములను వ్రాసి ప్రసిద్ధికెందిన రఘునాథ నాయకుడు, వేమారెడ్డి, అళియరామరాజు నేనాని యసురామయ, గోవిందదీక్షితుడు, క్షేత్రయ్య అగ్రగణ్యులు భక్తాగ్రగణ్యుండగు శ్రీ త్యాగరాజు గానకళాపూర్ణుడు. ఆతడుపెట్టిన భిక్షయే కర్ణాటక సంగీతము. ఇవ్విధముగ దేశదేశాంతరముల కెగబ్రాకిన యాంధ్రుల ప్రతిభ నేడు మఱుపవడుట కాలవైపరీత్య మనకతప్పదు. ఆంధ్రులీ యాత్మ పరిశీలనమునకు గడంగెదరా? ఎనుబదియైదు వేల చదరపుమైళ్ళ విస్తీర్ణములిరి, దాదాపు ఎనిమిదికోట్ల ఆదాయముతో, బ్రాహ్మణులు మంత్రులు దేశఖండమై, రమారమి రెండు కోట్ల ప్రజలతో విలసిల్లు, ఆంధ్రజాతి, స్థిరముగ సంకల్పించినేని దేనిని సాధింపలేదు? ఆంధ్రాభ్యుదయమునకు స్వయం పరోయామే యాధారము. నన్నయనాటి సారస్వతము, త్యాగయ్యనాటి సంగీతము, ఖడ్గతిక్కన నాటి పౌరుషము, అమరావతినాటి శిల్పము, మరల నవతరించి మాటవడిన యాంధ్రతేజము దశదిశల బ్రకాశపరచును.

ఆంధ్రులకు ప్రత్యేక రేడియో స్టేషను

ఆంధ్రులకు బ్రత్యేకముగ "రేడియో" స్టేషను లేకుండుట శోచనీయము. రాష్ట్రమంత్రవరమునగాని విజయవాడ యందుగాని "రేడియో" స్టేషను కలచో నాంధ్రుల కత్యంతోపయోగముగ నుండెడిది. ఇవ్విషయమై యీనడుమ ఢిల్లీ పట్టణమునుండి చెన్నపురమున కరుదెంచిన "రేడియో" అధికారి జొకరికి గొందఱాంధ్రులు విన్నవింపగా నాతడీ విన్నపము నవలోకించి యాంధ్రులలో దగినంత యాందోళనలేదే! ఉన్నచో ఈపాటికి వచ్చెడిదే! యని చెప్పిరట.! నిజమే! సత్రమయిన యాందోళనము మనలో లేకుండుటచేతనే యిట్టిలోటు వాటిల్లినది. ఈ లోటును బోగొట్టుకొనుట మన విధికాదా!

పాత - కొత్త

సర్వవిషయముల. క్రొత్తప్రాతలసంధియుగము నందను నిక్కాలమున గానకళ యందుగూడ బ్రాచీనార్వాచీన సంప్రదాయములకు సంఘర్షణము కలదు. దేశభేదమున భిన్న భిన్నములగు గానకళాసంప్రదాయముల సాంకర్యముచే రూపొందిన దీ క్రొత్త పోకడ. దీని యందు బ్రాచీనమునం గల విద్వత్తు లేకున్నను సామాన్యజనమునకు హాయి జేకూర్చుటయం దిదియె ముందంజవైనుచున్నది. అట్లని యర్వాచీనమునకే ప్రాముఖ్యత యొసంగి ప్రాచీనమపట్ల దూష్యభావము వహించుట మూలన్నేచ్ఛ మొనరించి కొనుటయే యగును. ఏలయన, సర్వలక్షణ పరిపక్వమైనై, సంపూర్ణ వికాసవంతమై, జాతీయతా విలసితమై, సంశుద్ధమై, యసంకీర్ణ స్వరవిభాసితమై, యనవద్యమై, విశేషించి విపశ్చిత్ప్రపంచ భూషితమై, వెలుగొందు వుద్ధకర్ణాటకము ఆంధ్రజాతి పూర్వపు లౌన్నత్యమును జాటించు ఢంకా. కావున దద్రక్షణ, వృద్ధి, వ్యాపనముల యెడ భక్తిశ్రద్ధల నెఱపుచు నవీనమును బ్రోత్సహించుట ఆంధ్రజాతికి లజ్జనేలవిడిచి సాగుకూడను గదా!

శ్రీ మోతే నారాయణరావుగారి ప్రారంభోపన్యాసము

తరువాత పరిషత్తు ప్రారంభోత్సవము సలుపుమ శ్రీ మోతే నారాయణరావుగారిట్లు పలికిరి.

ఆంధ్రదేశ మన్ని విధములకూ ఎట్లువెనుకబడియున్నదో అట్లే సంగీతమునగూడ వెనుకబడియున్నది సంగీత విషయమున కర్ణాటకసంగీతము అసలే వెనుకబడియున్నది. దాక్షిణాత్యులమైన ఆంధ్రులము కర్ణాటక సంగీతమువిషయమై మన భాగ్యత పూర్తిగా నిస్మరించుచున్నాము. కర్ణాట సంగీతము మన మాతృభావంతిది. మాతృభాషోద్ధరణ ఎంత ఆవశ్యకమో మాతృ సంగీతమైన కర్ణాటకసంగీతము నభివృద్ధి చేయుటయూ అంత ముఖ్యమే. ఈ విషయమున తమిళ సోదరులు మనకన్న ఉత్తమస్థితి యందున్నారు. దక్షిణదేశమున సాధారణముగా అందరూ కర్ణాటకసంగీతమునకు ప్రోత్సహించి, అందఱి రుచి గల్గియుండుటయేగాక, నాటకములందు, సినీమాలందు, సభలయందు, కర్ణాటకసంగీతమునకే ప్రాధాన్యము నిచ్చుచున్నారు. గాని మన దేశమునకో, సుప్రసిద్ధకర్ణాటకసంగీత విద్వాంసు డెవనిచేనైన సభ చేయించిన, ముమ్మందుగానే "సునో సునో" పాడమని నిర్బంధించే రసికాగ్రగణ్యులు ప్రబలినారు.

అనుకరణం మనదౌర్భాగ్యం

దీనికంతకు కారణం అనుకరణంలో ఆంధ్రులు ముందంజవేయుటలో సమర్థులగుటయే. ఇది మన దౌర్భాగ్యమే యనదగును. చివరకు నాటకములో యెవడైన నటుడు బాగుగాజేసిన 'ఆంధ్రబాలగంధర్వ' అనే బిరుదు లిచ్చుటలోగూడ ఆంధ్రుల అనుకరణప్రవృత్తత గన్పర్చుచున్నది. మన కర్ణాటక సంగీతమహోత్కృష్టతను మనము గుర్తింపజాలకపోవుట విచారకరము. శాస్త్రగ్రంథములందును, మనోరంజకత్వమందును, భారతదేశమునందు కర్ణాటక సంగీతమును మించిన సంగీతము లేదు.

కనుక, మన కర్ణాటక సంగీతాన్ని ప్రోత్సహించుటలో నటలు ముఖ్యముగా యొకటి గమనింపవలసియున్నది. నాటకములందుపాడు పాటలు సాధారణముగా జనసామాన్యమునందు వ్యాప్తి చెందుచుండును. కనుక నాటకసంగీతమునందు పాండిత్యమైనంత వరకూ కర్ణాటక సంగీతమే యుపయోగింపవలెనని, ప్రతినటుడు ప్రతిజ్ఞ పూనవలయును. ఇట్లే, సినీమా డైరెక్టర్లు, యితరులు కూడ సినీమాయందుకూడ కర్ణాటక సంగీతమునకే ప్రాధాన్య మీయవలయును."

అధ్యక్షుని ప్రసంగము

పిమ్మట శ్రీ గానకళావిశారద ద్వారము వెంకటస్వామినాయుడుగారు మహాసభకు అధ్యక్షత వహించి ఈ క్రింది విధమున ప్రసంగించిరి:—

నేను కేవలము సంగీతకళారాధకుడను. అనేక సంవత్సరములనుండి ఈ ప్రాచీన కళాభివృద్ధిని గుఱించి నాలో జెలరేగు భావములను వ్యక్తపరచుటయె నాపరమావధి.

దేశాభివృద్ధికి కళావికాసము ముఖ్యము

ఏ దేశాభివృద్ధికైనను లలితకళా వికాసమే ముఖ్యసూత్రముగా బరిణమింపగలదని నా విశ్వాసము. దేశసౌభాగ్యము నాకాంక్షించు ప్రతి వ్యక్తియు గళారాధనమేముఖ్యముగ భావించి తదభివృద్ధికి బాటుపడవలయును. లలిత కళలలో సంగీతమే ఉత్కృష్టమును బూర్ణానందదాయకమును నని విజ్ఞులకు దెలిసియే యున్నది. ప్రాచీన కాలములో మహారాజుల యధ్వర్యమున ఈకళ పరిపుష్టి నిబొంది సమ్మాన మందినది. గాయక నాధులు ప్రజా నాధుల యాదరాభిమానములకు బాత్రులయిరి. అవిధముగ గాయకులకు దేశమున నున్నతస్థానము, లబ్ధప్రతిష్ఠ, లభించినవి. కాని కాల వళమున దురదృష్ట ఫలితముగా దత్కళ దుస్థితికి లోనైనది. పోషించు మహారాజులు కాలగర్భమున బిలీనమయి పోయిరి. ప్రజలలో రసాస్వాదన శక్తి కాలక్రమేణ క్షీణించుటను మనము చూచుచున్నారము ఇందులకు కారణము మనకు దెలిసియే యున్నది. యెంజింపనక్కఱలేదు. ఈనాడు మనల నావరించి యున్న దుర్భర దారిద్ర్యము, చిఱంతన దాస్యము,—మన కళా జీవితమును, నాశము సేయుచున్నవి.

నూతన చైతన్యము

అయినను మనము నిరుత్సాహపడ నక్కఱలేదు ఈనాడు మన దేశములో వివిధములగు మార్పులు గోచరించుచున్నవి. ఆ మార్పులలో నేనొక యపూర్వమైన భవిష్యత్తు నవలోకించుచున్నాడను. క్రమానుగతముగ రానురాను ప్రజలలో గళాచైతన్యము పొడసూపుచున్నది. ప్రజా సామాన్యము కూడ సంగీతమం దభిరుచి కనంబఱచుట బరగుచున్నది. వివిధ ప్రదేశములలో సంగీత పరిషత్తులను నెలకొలుపుచున్నారు. ప్రతి సంవత్సరాంతమును సంగీత సమ్మేళనములు జరుగుచున్నవి. అందులకు నా హృదయము నానందముతో నర్తించి మగుచున్నది.

ప్రతిబంధకములు

కర్ణాటక సంగీతము సర్వలక్షణ శోభితము కావలసిన్న తదభ్యుదయమును నిరోధించు వాని నన్నింటిని మనము తొలగింపవలయును. కళాతపస్వులయిన శ్రీ త్యాగరాజాది సంగీత స్రష్టల కృషిఫల మపారమైనను అంతతోదని వోకస్వీయ ప్రతిభచే లాక్షణికము నవ్యమునయిన కృతులను, పద్ధతులను గ్రహించి కళాభివృద్ధికయి మనముతోడుపడవలయును. మన మితరగా నారాధించు కళ నవనవోన్మేషమును బొందవలయును. ప్రాత దుస్తులతోడను, ప్రాచీనాలంకారములతోడను, మాత్రమే మన కళా భరస్వతిని నిలుపగోరము.

సంగీతమునకు ఆత్మరాగము

కళకు సౌందర్యానందములే మూలములు. మన నవీన సృష్టియానందదాయకమై, రసోత్పాదకమై తేజోల్లసనలయును. కర్ణాటక సంగీతమునకు ఆత్మ రాగము. రాగమనగా గాయకుని హృదయ కుహరమునుండి వెల్లివిరియు రసానందవాహిని అట్టి రసోత్పత్తిగలిగించుటయె గాయకుని పరమావధి. తానపంపూర్ణ రసానుభూతిని బొంది శ్రోతల రసాంబుధి నోలలాడించుటయె గాయకుని కర్తవ్యము. అనగా, తాదాత్మ్యతను బొందుటయు, శ్రోతల బొందుచుటయు, నని యర్థము. అట్టి రసానుభూతికి నిరంతర యత్నమును, భావనాశక్తియు, నవసరములు. గాయకుడు శ్రోతల యభిరుచుల దెలిసికొని తదనుగుణముగా బాడి వారిని సంతృప్తులజేయుటయే గాకుండ వారికి నిర్దుష్టమును, నవ్యమును, నగు నభిరుచుల గల్పించుటకు బ్రయత్నింపవలయును. లేనిచో సంగీత లక్ష్యము అడుగంటునని చెప్పనక్కఱలేదు. సంగీత కళాభివృద్ధి గాయకులయందె కాక శ్రోతలయందును విశేషముగ నాధారపడియుండును. ఎల్లప్పుడు శ్రోత లుత్కృష్టసంగీతమునే వినవలెనని యభిలషించినచో గాయకులు సైతము వారియభిమతము ననుసరించి యుత్తమసంగీతమును వినుపింపజేయగలరు.

తేలికసంగీతము

కాని, ప్రజలలో నధికముగ వ్యాపించినసినిమా పాటలు, చౌకరకపు గ్రామఫోను రికార్డులు, వినవట్టి కోరికయే యుత్తమసంగీతమునకు నిరోధము గలిగించుచున్నది. దీనింబట్టి చైతన్యవిరహితమును సులభతరమునను, సంగీతమును వినుటయె యాశయమని స్పష్టమగుచున్నది. వారికి మహాత్మ్రాగీతములు, ఔత్తరాహుల పోకడలు, నచ్చినట్లు మన కర్ణాటక సంగీతము రుచింపదు. కారణ మేమన; స్వీయవ్యక్తిత్వము విడనాడి గానకళలో ననుకరణము సేయుటయే! బహుశాస్త్రపరిచయ ముండినంగాని సంగీతము అభివృద్ధి పొందుట దుష్కరము శాస్త్రపరిచయమునకు నిరంతరకృషి, అవిచ్ఛిన్నమైన యధ్యాసము, దోహద మీయవలయును.

గాన ప్రపూర్ణత

పూర్వకృతికర్తలయిన శ్రీ త్యాగరాజు, శ్రీ ముత్తుస్వామి దీక్షితులు, శ్రీ శ్యామశాస్త్రి, మొదలగు మహనీయులు గావించిన మహత్తరకార్యములను బూర్ణముగా గ్రహించి సంగీత కళాసరస్వతిని సర్వాంగశోభితముగా జేయవలయును. పైని వివరించినట్లు గానప్రపూర్ణతకు అనగా బారమ్యతను మట్టుటకు శాస్త్రపరిచయమును నిరంతరాభ్యాసమును, భావనాశక్తియు, నాధారములు; అనగా బుద్ధి, కృషి, హృదయము, లను మూడుశక్తులను గలపి ఏకలక్ష్యముగ బనిచేయవలయును. అట్టి లక్ష్యసిద్ధి కలిగినపుడే గాయకునకు సంఘములో పరిణతస్థాన మేర్పడును.

పాశ్చాత్య దేశములలోగల ఆదరణప్రోత్సాహములు

పాశ్చాత్యదేశమునం దుండు సంఘగౌరవము, స్థానము గాయకునకు మనదేశములో నింక లేకూలేదు. ఆంధ్రదేశమున నీస్థితి యింకను దక్కువగానేయున్నది. పాశ్చాత్యదేశములలో నెంతటి నిఱుపేదయైనను, అనామకుడైనను-ఆవ్యక్తియందు నూలిపోగంతయేని కళాప్రతిభకనిపించినచో పలువురుశ్రీమంతులు ఆవ్యక్తికిదోడ్పడి సంపూర్ణముగ సాహాయ్యమొనర్చి యతనిని నాతనివిద్యను, జగద్విఖ్యాతి మొనర్తురు. లోకవిశ్రుతము సేయుదురు. నూనూగు మీసాల నూత్న యౌవనునందుగాని, చెక్కిళులూత్తిన బాలుగారు పసివానియందుగాని యేమాత్రము కళాప్రతిభ యుగపడిననువారు తత్ప్రతిభను వెంటనే గ్రహించి యాతని గళాప్రపూర్ణ నొనర్చుటకే యత్నించెదరు. ఇందులకు నిదర్శన మేమన, "యుగేరికిక్" అను పండ్రెండేండ్లబాలుడు లండన్ నగరమున బ్రపంచ విఖ్యాతమైన పేరును, ప్రోత్సాహమును, సంపాదింపగలిగెను.

గాయకునికి సత్ప్రవర్తన అవసరము

ఇంకొకమాట; గాయకుని వర్తనమునను, నాతని కళాప్రతిభను, జాలనన్యోన్య సంబంధమున్నదని నా విశ్వాసము. ఆనందానుభూతి రసోత్పత్తి, గాయకుని లక్ష్యముగ నుండవలెనన్న స్థిరచిత్తము, ఏకాగ్రత, సౌశీల్యము లుండవలెను. తనయందు దయాదాక్షిణ్యములు దైర్యాది సద్గుణములు, సైత ముండినంగాని కళాభిజ్ఞుడును, భావసంపన్నుడును,—గాలేడు. ప్రేమభక్తితో నిండిన హృదయమే యూహాప్రపంచవిధులలో స్వేచ్ఛావిహారము చేసి క్రొత్త చక్కందనముల నవలోకించి రసపుష్టినీయగలదు. ప్రతిభావంతుడైన గాయకుడు దేశములో నూతనశక్తిని, నూతనతేజస్సును గలిగించుటకు కారణభూతుడు కాగలడు. కవివలెనే విశాలదృక్పథము, దూరదృష్టి, కలిగి తన కళాప్రచారముచే ఈ క్రొత్త జీవితమును గాయకుడు ప్రసాదింపగలడు. ఆంధ్ర కవితాపితామహుడు చెప్పినట్లు ఈ విమల గాంధర్వవిద్య సాపాణిదర్శమైన కాంతిన్యమును కూడ మార్దవ మొనర్చును. యథార్థమైన సంగీతము అనగా నుత్తమ సంగీతము అమృతవాక్కు అనుటచే నయ్యది చేయలేనిపని లేదని నా విశ్వాసము. మానవుని కష్టపరంపరలనుండి తాత్కాలికముగానైనను మఱలించి సౌఖ్యము నొసంగునది యీ సంగీతమే!

శ్రీ వెంకటస్వామి నాయుడుగారు తన ఉపన్యాసము ముంచినపిమ్మట కొంతకాలము నిధులపై సంగీతకచ్చేరిచేసి సభికులను ఆనందపరచిరి శ్రీ పొట్లూరి వీరరాఘవ చౌదరిగారు మృదంగము వాయించిరి.

సర్ అక్బరు హైదరిగారికి కొత్త పదవి

నైజాం సంస్థానప్రజల సంతోషం

హైదరాబాదుదక్కన్, జూలయి 22:— నైజాం సంస్థానం ప్రభుత్వసంఘానికి అధ్యక్షుడుగా వున్న సర్ అక్బరు హైదరీగారిని రాజప్రతినిధి భారతప్రభుత్వ సంఘంలో సభ్యునిగా నియమించడంవల్ల నైజాం సంస్థానం ప్రజలకు అధికమైన సంతోషం కలిగింది. ప్రభుత్వోద్యోగులకు కూడా దీనివల్ల చాలా సంతృప్తి కలిగింది.

నైజాం సంస్థానానికి గొప్పలోటు కలిగింది. సర్ అక్బరుగారు లేని లోటును తీర్చగల వారు లభించడం చాలా కష్టం. సర్ అక్బరుగారి కీర్తి స్థిరంగా వుంటుంది. వారి పరిపాలనలో ప్రజలకు చాలా సదుపాయాలు జరిగాయి.

సర్ అక్బరుగారి స్థానంలో ఛాత్రీనవాబుగారిని నియమిస్తారని తెలిసింది.

(ఆ. ప్రే.)



మీ నోటిలో ప్రవేశించు క్రిములనుండి మీ ఆరోగ్యముకొరకై కాపాడుకొనుడు. పామాలివ్ టూత్ పేస్టును వాడుడు. దీనిలో క్రిమి సంహారిణియగు "టి-ట్రీ నూనె"యు, అధికముగా నురుగు కలుగజేయు యితర రహస్య దినుసులు గలవు.
టి-ట్రీ ఆయిల్, కార్బాలిక్‌కన్న నూరురెట్లు అధికమైన క్రిమిసంహారిణి ఐనమంటపుట్టదు. పామాలివ్ నురుగు అధిక గుణమిచ్చును. ఏలనన, దానంతటది 350 రెట్లు అధికమగును
అందువలననే పామాలివ్ టూత్ పేస్ట, పండ్లు అన్నిభాగములను శుభ్రపర్చి, తెలుపుజేసి, పాలివ్ చేయుటే కాక నోటియందలి క్రిములను కూడ చంపును. నేడే ఒక ట్యూబ్ కొనుడు
శుభ్రమైన, తెలుపైన, ఆరోగ్యమైన పండ్లకు, చిగుళ్లకు
యీ క్రొత్తది
వాడుడు.



పొడిమికి ¼ ఆౌ ము మాత్రం బ్రష్‌మీదవేసి వాడుడు.

GIVES YOUR MOUTH AN ANTISEPTIC TREATMENT

ప్రసిద్ధమైన యీ కాండో
ఆల్‌రెసిస్టు
అన్నియం కల్గియున్నది!



3212 రోల్డ్‌గోల్డు ఫ్రంటు ప్లేట్రైట్ బ్యాక్ రు. 70
3213 ప్లేట్రైట్ స్టీల్ బ్యాక్ రు. 58
3216 9 క్యా॥ గోల్డు ఫ్రంటు ప్లేట్రైట్ బ్యాక్ రు. 102

అన్నియు కలిగియున్న గడియారమును ప్రవీణులైన స్విస్ పనివారలు చేయుటచే దీనికి ఆల్‌రెస్టని పేరిడిరి. శ్రేష్ఠమయిన యీ టైమ్‌కీపరు నొకదానిని నేడే మీదాపునున్న ఫేవర్‌లూబా షాపునందు పొందగలరు. అందరికిని నమ్మకముగా పని చేయును. మీరు సైన్యములోగాని బయటగాని పనిచేయుచున్నప్పుడు యిది అమూల్యమైనదిగా నుండును.

ఇతర గడియారములు గల బొమ్మల క్యాటలాగునకు వ్రాయుడు.

నీరు చొరదు
అదురుకు చెడదు
దుమ్ము దూరదు
యానటి మాగ్నెటిక్
ఈ ఆల్‌రెసిస్టు
వర్షకాలమునందు
సైతము బాగుగా
పనిచేయును.

FAVRE-LEUBA
AND COMPANY LIMITED
BOMBAY • CALCUTTA • RANGOON

దేశరక్షణ సలహా సంఘం మొదటి సభ

బొంబాయి, జూలయి 21:— దేశరక్షణ సలహాసంఘం మొదటి సభ ఈ నెల 31 తేది ఢిల్లీలో జరుగుతుంది. ఈ సంఘంలో సభ్యుడుగా నియమించబడిన సర్ కాజీ జహంగీరుగారు యీదళకు హాజరయ్యేనిమిత్తం యీనెల 27 తే బొంబాయినుంచి ఢిల్లీ జేరతారు. (యు. ప్రే.)

పశ్చిమోత్తరసరిహద్దు రాష్ట్రములో భారత సర్వసేనాని పర్యటన

పెషావరు, జూలై 22:— భారత సర్వసేనాని ఘనత వహించిన సర్ ఆర్చిబాల్డు వావెల్‌గారు పశ్చిమోత్తర పరిహద్దు రాష్ట్రమున రక్షణల తనిఖీకై నాలుగు రోజులనుండి చేసిన పర్యటనము యిపుడు ముగిసెను. (ఆ. ప్రే.)

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.